ఆదివారం
నవ సాహితీ విహారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విజయవాడ

కపిల్ చిట్స్‌తో బంధం ఆనందాల అనుబంధం
KAPIL GROUP కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

27-11-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 296 పేజీలు: 12 వెల: 6.50

# సర్వోన్నతం రాజ్యాంగం


బుధవారం నిర్వహించిన మాక్ అసెంబ్లీలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులున - '2'లో


బుధవారం సంవిధాన్ దివస్ కార్యక్రమంలో రాజ్యాంగంపై ప్రచురించిన పుస్తకాన్ని ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు. చిత్రంలో స్పీకర్ అయ్యన్న, మంత్రి లోకేష్, సిఎస్ విజయానంద్

## ●106 సార్లు మార్చినా చెక్కు చెదరని రూపం ● మాక్ అసెంబ్లీని అద్భుతంగా నిర్వహించిన విద్యార్థులు ● అసెంబ్లీ ఆదర్శంగా ఉండాలని కోరుకుంటా ● ఎమ్మెల్యేలకు వ్యక్తిగత అజెండా సరికాదు: సిఎం చంద్రబాబు ● రాజ్యాంగ దినోత్సవంలో పాల్గొన్న సిఎం, స్పీకర్, మంత్రులు, అధికారులు


**విజయవాడ, నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** సోషల్ మీడియాలో అడ్డుఅదుపూలేకుండా విచ్చలవిడితనం ఎక్కువైందని సిఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాజహితం కోసం ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వాళ్లకు వ్యక్తిగత అజెండాలు సరికాదని తెలిపారు. అమరావతిలో విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ వ్యక్తిగత కక్షలకోసం పోరాడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మాక్ అసెంబ్లీలో ప్రతిపక్షం ప్రతిభ ఎంతో బాగుందని అభినందించారు. ప్రతిపక్షంగా గట్టిగా పోరాడి, తమ పాత్రను సమర్థంగా నిర్వర్తించిందని అన్నారు. మారుతున్న కాలానికనుగుణంగా 106 సార్లు రాజ్యంగాన్ని మార్చుకున్నా, దాని స్వరూపం మాత్రం మారలేదని వెల్లడించారు. ఓటు హక్కు మనకు వజ్రాయుధం అని సిఎంఅన్నారు. మన భవిష్యత్‌కు మనం రూపకల్పన చేసుకోవచ్చని సిఎం చంద్రబాబు తెలిపారు. నీటిని ఆయుధంగా ఉపయోగించుకుంటే సంపద సృష్టి సుసాధ్యమని స్పష్టం చేశారు. మారుతున్న ప్రజల ఆహార అలవాట్లకు తగ్గట్టుగా వ్యవసాయంలో మార్పులు రావాలని అన్నారు. నాలెడ్జ్ ఎకనామీలో తెచ్చిన ఒకేఒక్క ఐటీ పాలసీ వల్ల తలసరి ఆదాయం పెరిగిందని గుర్తు చేసారు. వందల దేశాల్లో మన వాళ్లు ఉద్యోగాలు పొందుతున్నారని, విదేశీయుల కంటే తలసరి ఆదాయం అధికంగా పొందుతున్నారని వ్యాఖ్యానించారు. మగవారికంటే ఆడపిల్లలు ఇప్పుడు ఎక్కువ జీతం సంపాదిస్తున్నారన్నారు. ఆడపిల్లల్లో కూడా ధైర్యం ఉండాలని, ఎవరైనా అవహేళన మాట్లాడితే ఎదుర్కోవాలని చెప్పారు. ఆర్టీసీ కండర్లగానూ మహిళలకు అవకాశం కల్పించామని గుర్తు చేశారు. ఆకాశమే హద్దుగా ఆడపిల్లలు ఎదగాలని సిఎం సూచించారు.ప్రజల గుండెల్లో అంబేద్కర్ శాశ్వతంగా ఉండిపోతారని సిఎం చంద్రబాబు అన్నారు. అమరావతిలో విద్యార్థులతో మాక్ అసెంబ్లీ >>2


రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అనువాద ప్రతులను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము. చిత్రంలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని మోడీ

# ప్రజాస్వామ్య మనుగడకు రాజ్యాంగమే మూలం

### 75వ రాజ్యాంగ దినోత్సవంలో రాష్ట్రపతి ముర్ము
### వికసిత్ భారత్ లక్ష్యం దిశగా ప్రజలు కదలాలి: ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్
### తెలుగు సహా 9 భాషల్లో రాజ్యాంగం విడుదల
### పాల్గొన్న ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు, ఖర్గే, రాహుల్ ప్రభృతులు

**న్యూఢిల్లీ, నవంబరు 24:** "రాజ్యాంగంలో సామాజిక న్యాయానికి పెద్దపీట. ప్రజల స్వాభిమానాన్ని కాపాడే ఎన్నో హక్కులను దేశ ప్రజలకు రాజ్యాంగం ఇచ్చింది. రాజ్యాంగం మనకు గొప్ప కర్తవ్య బోధ చేస్తోంది. దేశాన్ని ముందుకు తీసుకెళ్లడంలో రాజ్యాంగమే మార్గదర్శి. శాసనాల్లో ఎన్ని మార్పులు చేసినా రాజ్యాంగానికి లోబడి ఉన్నా భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం రాజ్యాంగం"అని భారత రాష్ట్ర >>2



# నైరుతి బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

### దక్షిణ కోస్తాకు వర్షసూచన

**విజయవాడ, నవంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** నైరుతి బంగాళాఖాతంలో మరో అల్పపడీనం ఏర్పడింది. శ్రీలంక, హిందూ మహా సముద్రం పరిసర ప్రాంతాలలో ఈ అల్పపీడనం కేంద్రీకృతమైంది. ఇది ఉత్తర వాయవ్య దిశగా కదులుతూ గురువారం వాయుగుండంగా బలపడే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఆ తర్వాత 48 గంటలల్లో ఇది ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి తీరాల వైపు >>2




# నకిలీ మద్యం కేసు

## జోగి రమేష్, సోదరుని పోలీసు విచారణ

**విజయవాడ, నవంబరు 26,ప్రభాతవార్త ప్రతినిధి:** నకిలీ మద్యం కేసులో మాజీమంత్రి జోగిరమేశ్, అతని సోదరుడు రాముల తొలి రోజు విచారణ ముగిసింది. నకిలీ మద్యం కేసులో జోగి సోదరులను కస్టడీకి ఇచ్చేందుకు విజయవాడ ఎక్సైజ్‌కోర్టు అనుమతినిచ్చింది. నెల్లూరు జైలునుంచి విజయవాడ సిట్ కార్యాలయానికి తీసుకురావడం వల్ల తొలిరోజు విచారణ జాప్యమైందని సంబంధిత అధికారులు తెలిపారు. తొలిరోజు కేవలం ఒక గంట సేపు విచారణ సాగింది. ఈ నెల 29 >>2

# తమిళనాట ఘోర ప్రమాదం ఇద్దరు పలాస వాసులు దుర్మరణం

### శబరిమలనుంచి వస్తుండగా ఘటన

**శ్రీకాకుళం, నవంబరు 26 ప్రభాతవార్త:** తమిళనాడు రాష్ట్రం రామేశ్వరం సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో శ్రీకాకుళం జిల్లా పలాస మండలం పెదంచల, వీర రామచంద్రపురం గ్రామాలకు చెందిన ఇద్దరు యువకులు మృతి చెందగా నలుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగాఉంది. అయ్యప్ప మాల ధరించి ఆరుగురు యువకులు శబరిమలై వెళ్లి అక్కడ నుంచి రామేశ్వరం దర్శించుకుని తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. మృతులు ఇల్లాకుల నవీన్ (24), పైడి సాయి >>2

# 'పల్లెపండుగ'తో గ్రామాలకు కొత్త రూపు



### రూ. 6787 కోట్ల వ్యయంతో సమగ్ర అభివృద్ధి
### 8571 కి.మీ కొత్త రహదార్ల నిర్మాణం
### మరో పదిహేనేళ్లు 'కూటమి' ప్రభుత్వానిదే
### శివకోడు 'పల్లెపండుగ-2'లో డిసిఎం పవన్

**రాజోలు, నవంబరు 26 ప్రభాతవార్త:** "రాష్ట్రంలోని గ్రామాల ముఖచిత్రాన్ని సంపూర్ణంగా మార్చివేసే లక్ష్యంతో 'పల్లెపండుగ 2.0'కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం" అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. "ప్రతి పల్లెకు సదుపాయం... ప్రతి కుటుంబానికి సౌభాగ్యం" లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా 4 వేల కిలోమీటర్ల రోడ్లు నిర్మించినట్లే, పల్లెపండుగ 2.0లో రెండింతల అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా 13,326 గ్రామ పంచాయతీల పరిధిలో రూ.6,787 కోట్ల వ్యయంతో 53,382 అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. ప్రతి గ్రామాన్ని ఒక అభివృద్ధి చిహ్నంగా తీర్చిదిద్దే సంకల్పంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సహకారంతో, సిఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో ముందుకు వెళ్తున్నామనిఅన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం శివకోడులో పల్లెపండుగ 2.0కార్యక్రమాన్ని ప్రారంభించారు. పల్లె పండుగ తొలి దశకు సంబంధించి చేపట్టిన పనులు ఫొటో ఎగ్జిబిషన్ ద్వారా తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ >>2

# 'కృష్ణా' హక్కులు వదులుకోం

### వాటాల కేటాయింపుపై పునఃసమీక్షకు అంగీకరించం
### రాష్ట్రం తరఫున వాదనలు బలంగా వినిపించండి
### జలవనరుల శాఖ అధికారులకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం



**విజయవాడ, నవంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా నదీ జలాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉన్న హక్కులను ఎట్టిపరిస్థితుల్లో వదులుకునేది లేదని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. దీనిపై బలమైన వాదనలు వినిపించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రానికి చేసిన నీటి కేటాయింపుల్లో ఎలాంటి మార్పులు చేసేందుకవీలులేదని, చట్టపరంగా ఎపికి దక్కిన వాటాను యధాతథంగా కొనసాగించాల్సిందేనని సిఎం తేల్చి చెప్పారు. బుధవారం సచివాలయంలో జలవనరుల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కృష్ణా జలాల్లో మొత్తం 811 టిఎంసిల వాటా కలిగి ఉండగా... రాష్ట్ర విభజన అనంతరం కృష్ణా నదీ జల వివాదాల ట్రిబ్యునల్1 ఆంధ్రప్రదేశ్‌కు 512 టిఎంసిలు, తెలంగాణకు 299 టిఎంసిలు చొప్పన జలాలు కేటాయించిందన్నారు. అయితే రాష్ట్ర విభజన నేపథ్యంలో కృష్ణాజలాల కేటాయింపులను పునః సమీక్షించాలనడం సరికాదని సిఎంచెప్పారు. ప్రతీ ఏటా వేలాది టిఎంసిలజలాలు సముద్రంలో కలుస్తున్నందున వరదజలాల వినియోగంలో పొరుగు రాష్ట్రాలతో సామరస్య పూర్వకంగా వ్యవహరించాలని అధికారులకు సిఎం సూచించారు.

**అన్ని జిల్లాలకు నీటి భద్రతే లక్ష్యం**

రాష్ట్రాన్ని కరువు రహితంచేసేలా.. అన్ని జిల్లాలకు నీటి భద్రత కలిగించేలా.. సమర్ధ నీటి నిర్వహణ చర్యలు చేపట్టాలని సిఎం అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం రిజర్వాయర్లలో నెలకొన్న నీటి నిల్వల వివరాల గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ యేడాది నవంబరు 25 నాటికి రాష్ట్రంలోని మేజర్, మీడియం, మైనర్ రిజర్వాయర్లలో ప్రస్తుతం 1,095 టీఎంసీల వరకు నీటి నిల్వలు ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రంలోని రిజర్వాయర్లు అన్నీ కలిపి సామర్థ్యంలో 83.43 శాతం మేర నిండాయనితెలిపారు. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసినా పలు రిజర్వాయర్లు పూర్తి స్థాయిలో నిండక పోవడానికి గల కారణాలపై శాస్త్రీయ అధ్యయనం జరపాలని అధికారులకు సూచించారు. గతఏడాది సగటున 7.45 మీటర్లలోతున భూగర్భ జలాలు ఉండగా...ఈ ఏడాది 6.8 మీట ర్లకు పెరిగాయి. కోస్తాంధ్రలో 6.77 మీటర్ల నుంచి 6.56 మీటర్లకు, రాయలసీమలో 9 మీటర్ల నుంచి 7.34 మీటర్లకు భూగర్భజలమట్టాలు పెరిగినట్టు అధికారులు సిఎంకి తెలిపారు. 8 మీటర్లకన్నా దిగువనఉన్న 5,697 గ్రామాల్లో భూగర్భ >>2

# గత ఐదేళ్ల పాలన మరిచారా?



### అరటి రైతుల పేరుతో మళ్లీ మోసగిస్తున్న జగన్
### ఇన్‌పుట్ సబ్సిడీ కూడా ఇవ్వని వైసిపి: మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ, నవంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** కడప జిల్లాలో అరటి రైతుల పేరుతో మళ్లీ అబద్ధాల ప్రచారం ప్రారంభించిన జగన్ తీరు ప్రజలను మోసం చేసే మరో ప్రయత్నమే తప్ప వాస్తవాలతో ఎలాంటి సంబంధంలేదని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఐదేళ్ల పాటు వ్యవసాయ రంగాన్ని అధ్వాన్న స్థితికి నెట్టిన జగన్ ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం కామెడీగా ఉందన్నారు. జగన్ పాలనలోనే రైతులు వీధులపైకి వచ్చారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ అంటే ఏమిటో ఆయన ప్రభుత్వానికి తెలియదు. రైతులను ఆదుకోవాల్సిన ఆర్బీకేలను లంచాల గూళ్లుగా మార్చి అరటి, టమోటా, ఉల్లి వంటి పంటలను నేలమట్టం చేసిన ప్రభుత్వం జగన్‌దే అని మండిపడ్డారు. గత ఐదేళ్ల పాలనలో రైతులు కన్నీళ్లు పెట్టుకుని, ఎంత క్షోభకు గురయ్యారన్న విషయాన్ని గుర్తుచేసుకోవాలని అన్నారు. ఎగుమతుల పేరుతో జగన్ చెబుతున్న సంఖ్యలన్నీ వంద శాతం అబద్ధం. తన హయాంలో 3 లక్షల టన్నులు ఎగుమతి చేశామని చెప్పడం పూర్తిగా కల్పితం. కేంద్రం నుంచి అవార్డులు తీసుకువచ్చామన్న మాటకే ఎలాంటి రికార్డు లేదు. ఇదంతా జగన్ ప్రచార బృందం తయారు చేసిన అబద్ధాల మేళా మాత్రమే అని అన్నారు.

గత ప్రభుత్వ హయాంలో 2020-25 ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ పరిధికి సంబంధించి మొదటి దశలో 10 యూనిట్ల కోసం ప్రభుత్వం రూ.1250.29 కోట్ల పరిపాలనా ఆమోదం కూడా జారీ చేసినట్లు మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. రూ.2,500 కోట్లతో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేశామనేది కూడా పూర్తిగాఅవాస్తవమే. పత్రాల్లో మాత్రమే ప్రాజెక్టులు, నేలపై ఒక్క అడుగు కూడా ముందుకు వేయని ప్రభుత్వం తమ పాలనను గొప్పగా చెప్పుకోవడం హాస్యాస్పదం అని అన్నారు.

కూటమి ప్రభుత్వంపై నిందలు మోపే ముందు, ఆయన తన ఐదు సంవత్సరాల పాలనలో రైతులు అనుభవించిన నష్టాలను ఒకసారి వెనక్కి చూసుకోవాలి. ఈ ఏడాది రాయలసీమలో కడప, నంద్యాల, అనంతపురం జిల్లాలలో మొత్తం 40,000 హెక్టార్లలో అరటి సాగు జరిగింది. ఇది గత ఏడాదితో పోలిస్తే 20 శాతం ఎక్కువ. రైతులు ప్రభుత్వంపై నమ్మకం పెట్టుకొని సాగు విస్తరించారు. ధరలు తగ్గడానికి కారణాలు అధిక వర్షాల వల్ల నాణ్యత తగ్గడం, ఉత్తరాది రాష్ట్రాలలో సాగు విస్తరణ, రెండో కోతపంట ఎగుమతులకు అనువుగాకపోవడం వంటి సహజ మార్కెట్ పరిస్థితులు. కానీ జగన్ ఇవన్నింటిని దాటికి పూర్తిగా రాజకీయ దాడులు చేయడం రైతులను ఉద్దేశపూర్వకంగా తప్పుదోవ పట్టించడమే. ప్రస్తుతం ఉత్తమ నాణ్యత గల అరటికాయకు కిలో రూ.7.50 నుండి రూ.8.00వరకు ధర రావడం, నాణ్యతలేని పంట టన్నుకు రూ.3,000 నుండి రూ.8,000 మధ్య పడటం సహజమే. రెండో కోతలో ఉన్న 17,000 హెక్టార్లలో పంటనాణ్యత సమస్యల వల్ల ఎగుమతులకు అనుకూలంగాలేదు. అయినా కూడా ప్రభుత్వం రైతులకు మంచి ధర కల్పించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తోంది. >>2


### గ్రూప్-1 మెయిన్స్ అవకతవకలపై విచారణకు 2లో
## స్వతంత్ర కమిటీ: హైకోర్టు ఉత్తర్వులు

# నేలకొరిగిన అరటి రైతుల బతుకులు

### చంద్రబాబు తీరు మారకుంటే రైతులతో కలిసి ఉద్యమం: జగన్

**పులివెందుల నవంబరు 26, ప్రభాత వార్త :** వైఎస్సార్సీ ప్రభుత్వ హయాంలో రైతన్నల జీవనం బంగారు బాటలాగా సాగితే కూటమి ప్రభుత్వ పాలనలో రైతన్నల దుస్థితి అట్టడుగు స్థాయికి చేరుకుంది అని అరటిపంట చెట్టు మీదనే మాగి కుళ్లిపోతూ నెలపాలు అవడంతో రైతన్నల జీవితాలు నేలకొరుగుతు న్నాయనీ ,రైతన్నల ధరీకి కూడా గిట్టుబాటుధర చేరడంలేదు, రెండు సంవత్సరాలు పాలన పూర్తిఅయిన ఇన్పుట్ సబ్సిడీ, ఉచిత బీమాల ఊసే లేదని తీరు మారకపోతే రైతులతో కలిసి ఉద్యమం చేస్తామని మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం రెండవ రోజు పట్టణ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డితో కలిసి అరటిపంటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను అడిగి పంట నష్టాలను తెలుసుకున్నారు.

అరటి పంటను కొనుగోలు చేసే వ్యాపారులు ముందుకు రావడం లేదు అని అరటి కాయలు కోయడానికి అయ్యే ఖర్చు కూడా రావడం లేదు అని రైతులు మాజీ సీఎంకు వారి ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2024లో ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజ్ యూనిట్ ఏర్పాటు చేయడం జరిగిందని కరెంట్ బిల్లు ఎక్కువ వస్తుందని వాటిని ఆచరణలోనికి తీసుకురాక పోవడం దారుణమని అన్నారు. 600 మెట్రిక్ టన్ను స్టోరేజ్ చేసుకునే సామర్థం ఉందన్నారు. కేవలం విద్యుత్ ఛార్జీలు



కట్టాల్సి వస్తుందని కోల్డ్‌స్టోరేజ్‌ను వినియోగంలోకి తీసుకురాలేద న్నారు. ఎరువులు కూడా బ్లాక్ లో కొనే పరిస్థితి రైతుకు వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వము వచ్చిన 18 నెలల్లో 16 సార్లు విపత్తులు రావడంవలన ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాల్సి ఉన్న ప్రభుత్వం రైతులకు బోడి సున్నా చుట్టింది అన్నారు. ఈ క్రాప్ చేసి వైసీపీ ప్రభుత్వంలో 84 లక్షల మందికి ఉచిత పంట బీమా కట్టడం జరిగిందని, ప్రస్తుతం 18 లక్షల మంది మాత్రమే బీమా కట్టుకోవడం జరిగిందన్నారు. రైతులు వేసిన పంటలకు ఈక్రాప్ చేసే పరిస్థితి కూడా లేదన్నారు. వైసిపి ప్రభుత్వంలో అరటిపంటను అనంతపురం , తాడపత్రి నుంచి ఢిల్లీ, బొంబాయి తదితర రాష్ట్రాలకు నేరుగా రైలు సర్వీసులు ఏర్పాటుచేసి 3 లక్షల టన్నులు ఎగుమతులు చేశామన్నారు. వైఎస్సార్సీలో ప్రభుత్వంలో అరటి పంటకు టన్ను రూ. 30000 ఉండేదని ప్రస్తుతం రూ .2000 కూడా అడిగేవారు లేదన్నారు.



బుధవారం అసెంబ్లీ వద్ద మాక్ అసెంబ్లీలో పాల్గొన్న విద్యార్థులు



మాక్ అసెంబ్లీలో పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తున్న సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్

# వీళ్లు విద్యార్థులా! ప్రజా ప్రతినిధులా?

## మాక్ అసెంబ్లీలో అద్భుత ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులు

### సిఎంగా మన్యంజిల్లా విద్యార్థి ఎం. లీలాగౌతం, ప్రతిపక్ష నేతగా సౌమ్య

**విజయవాడ,నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాప్రతినిధుల తలపించే విధంగా ఆదర్శనీయరీతిలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శాసనసభా ప్రాంగణంలో విద్యార్థులు మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వహణతో రాష్ట్ర అసెంబ్లీ సరికొత్త అధ్యాయనికి తెరలేపింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి చంద్రబాబు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు లోకేష్, కేశవ్, అనిత, రామానాయుడు, డోలా వీరాంజనేయ స్వామి, సంధ్యారాణి, సవిత తదితరులు హాజరయ్యారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమరావతిలోని అసెంబ్లీ ప్రాంగణంలో ప్రత్యేకంగా వేసిన సెట్‌లో విద్యార్థుల మాక్ అసెంబ్లీ అసలు శాసనసభ తీరుకు ఏమాత్రం తీసిపోనట్లుగా సాగింది. మాక్ అసెంబ్లీలో సిఎంగా మన్యం జిల్లాకు చెందిన ఎం.లీలా గౌతం ప్రతిపక్ష నేతగా మన్యం జిల్లాకు చెందిన సౌమ్య,డిప్యూటీ సిఎంగా విశాఖ జిల్లాకు చెందిన కోడి యోగి,విద్యాశాఖ మంత్రిగా తిరుపతి జిల్లాకు చెందిన చిన్మయి,స్పీకర్‌గా కాకినాడ జిల్లాకు చెందిన స్వాతి వ్యవహరించారు. మాక్ అసెంబ్లీలో సామాజిక మాధ్యమాల నియంత్రణ,పర్యావరణ పరిరక్షణ బిల్లులపై స్వల్పకాలిక చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికార,విపక్షాలకు చెందిన ప్రజాప్రతినిధులు వ్యవహరించిన విద్యార్థులు మనం నిజమైన అసెంబ్లీలో ఉన్నామా ! అనే తలంపును కలిగించే రీతిలో సాగింది.. మాక్ అసెంబ్లీలో సామాజిక మాధ్యమాల నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ బిల్లులపై స్వల్పకాలిక చర్చ నిర్వహించారు.

**మాక్ అసెంబ్లీ ద్వారా విద్యార్థుల వాదోపవాదాలు**

ప్రశ్నోత్తరాల్లో 10 ప్రశ్నలను సభ్యులు లేవనెత్తారు. వీటికి మంత్రులు సమాధానం ఇచ్చారు. శూన్య గంటలో 10 ప్రశ్నలు లేవనెత్తారు. విద్యార్థుల ఆన్‌లైన్ భద్రత, సామాజిక మాధ్యమాల నియంత్రణ, విద్యార్థి పర్యావరణ పరిరక్షణ బిల్లులను ప్రవేశపెట్టి, వాటిపై స్వల్పకాలిక చర్చ నిర్వహించారు. ప్రతిపక్షం సభకు హాజరైతే అసెంబ్లీలో ఎంత అర్థవంతమైన చర్చ జరపవచ్చో విద్యార్థులు వివరించిన తీరు ఆకట్టుకుంది. సభా గౌరవాన్ని కాపాడుతూ ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తే ప్రజలకు ఎలాంటి మేలు జరుగుతుందో మాక్ అసెంబ్లీ ద్వారా విద్యార్థుల వాదోపవాదాలు ఆలోచింపచేశాయి. ప్రజా ప్రతినిధులుగా తాము ఏమాత్రం తీసుపోమంటూ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన మాక్ అసెంబ్లీ మన్ననలు పొందుతుంది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడితే తొలి శాసనసభ ఎలా జరుగుతుంది? ప్రొటెం స్పీకర్ నుంచి స్పీకర్ ఏ విధంగా బాధ్యతలు తీసుకుంటారు? ప్రశ్నోత్తరాల్లో అసలు ప్రశ్నలకు అనుబంధంగా సప్లిమెంటరీ ప్రశ్నలు సంధించే అవకాశాన్ని సభ్యులు ఏ విధంగా వినియోగించుకుంటారు? ఆ సమయంలో తమకు అవకాశం దక్కకపోతే జీరో అవర్ ఎలా వాడుకోవచ్చు? ఇలా అసెంబ్లీ వ్యవహారాలపై విద్యార్థులు నిర్వహించిన మాక్ అసెంబ్లీ అసలు ప్రజాప్రతినిధుల్నే ఔరా అనిపించిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**విద్యార్థులు ప్రవేశపెట్టిన బిల్లులు**

రాజకీయ విమర్శలు ఉండాలి కానీ అవి నిర్మాణాత్మకంగా సాగాలని విద్యార్థులు తమ ప్రదర్శన ద్వారా చాటారు. ప్రభుత్వ లోటుపాట్లు ఎత్తి చూపే సరైన వేదిక అసెంబ్లీ మాత్రమే అనే రీతిలో విద్యార్థులు ఒకరికొక్కరు పోటీపడినట్లుగా తమ తమ పాత్రలు నిర్వర్తించారు. ప్రతిపక్ష సభ్యులు స్పీకర్ పోడియం వరకూ వెళ్లి గొడవ చేయటం, మార్షల్స్ గొడవ చేసే సభ్యులను బలవంతంగా బయటకు తీసుకెళ్లటం వంటి దృశ్యాలు నవ్వులు పూయించాయి. విద్యార్థుల ఆన్‌లైన్ భద్రత, సామాజిక మాధ్యమాల నియంత్రణ, విద్యార్థి పర్యావరణ పరిరక్షణ బిల్లులను ప్రవేశపెట్టి, వాటిపై స్వల్పకాలిక చర్చ నిర్వహించారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న తీరుపై విద్యార్థులకు అవగాహన కల్పించేలా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా 45 వేల పాఠశాలల్లో ప్రత్యక్ష ప్రసారం జరిగేలా విద్యాశాఖ ఏర్పాట్లు చేసింది. అసెంబ్లీలో బిల్లులు ప్రవేశపెట్టేటప్పుడు ఓటింగ్ జరిగిన శైలి, బిల్లుల ఆమోదం వంటి అన్ని ప్రక్రియలను విద్యార్థులు ఏమాత్రం తడబాటు లేకుండా సమర్థంగా నిర్వర్తించారు. సమావేశాల అనంతరం మాక్ అసెంబ్లీలో పాల్గొన్న విద్యార్థి,విద్యారినీలు సీఎం చంద్రబాబు,స్పీకరు అయ్యన్న పాత్రుడు,మంత్రి నారా లోకేష్ తదితరులతో గ్రూప్ ఫోటో దిగారు.

**శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు, లోకేష్**

రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన భాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని సిఎం చంద్రబాబు అన్నారు. భారత ప్రజాస్వామ్యానికి ఇది శక్తిమంతమైన పునాది అన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణం,వికసిత భారత్ లక్ష్య సాధనలో రాజ్యాంగమే మార్గదర్శకమని పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. మన హక్కులకు పెద్ద దిక్కుగా నిలిచిన రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిద్దామని చెప్పారు. రాజ్యాంగ దినోత్సవాన్ని విద్యాశాఖ వినూత్నంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో స్టూడెంట్ అసెంబ్లీ నిర్వహిస్తున్నట్లు వివరించారు.

# ఆంధ్రప్రదేశ్ లిక్కర్ కేసు నిందితులకు సుప్రీంకోర్టులో ఊరట

**విజయవాడ,నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి లిక్కర్‌కేసు నిందితులకు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. ఈ కేసులో సుప్రీం కోర్టును నిందితులు కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, బాలాజీ గోవిందప్ప ఆశ్ర యించారు. న్యాయస్థానంలో నిందితులు వేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా సుప్రీం కోర్టులో వాదనలు జరిగాయి. ఈ క్రమంలో సరెండర్ నుంచి నిందితులకు మినహాయింపు ఇచ్చింది న్యాయస్థానం. 10 రోజుల్లో కౌంటర్ దాఖలు చేయాలని సిట్ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో రిజైండర్ దాఖలు చేసేందుకు ఐదు రోజుల సమయం కోరారు నిందితుల తరపు న్యాయవాదులు. డిసెంబరు 15వ తేదీకి కేసు విచారణ వాయిదా వేసింది. ఇటీవల లిక్కర్ కేసులో ఏపీ హైకోర్టు బెయిల్ రద్దు చేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును లిక్కర్ కేసు నిందితులు ఆశ్రయించారు.

# ఆర్ఎస్ఎస్ ప్రచారక్ రామ్ లాల్ జీతో మంత్రి నారా లోకేష్ భేటీ



**విజయవాడ, నవంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) అఖిల భారతీయ సంపర్క్ ప్రముఖ్ రామ్ లాల్ జీతో విద్య, ఐటీ శాఖలమంత్రి నారా లోకేష్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. 2006-19 వరకు రామ్ లాల్ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా(సంస్థ), ఆర్ఎస్ఎస్‌లో వివిధ ఉన్నత హోదాల్లో పనిచేశారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా దేశవ్యాప్తంగా వివిధ రంగాల ప్రముఖులతో ఆయన సమావేశం అవుతున్నారు. ఈ నేపథ్యంలో ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్‌తో పాటు పలువురు రాష్ట్ర మంత్రులతో ఆయన భేటీ అయ్యారు. మంత్రి నారా లోకేష్ స్వయంగా వెళ్లి రామ్ లాల్‌కు స్వాగతం పలికారు. దేశవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ చేపట్టిన కార్యక్రమాలు, సంస్థ విశిష్టతను ఈ సందర్భంగా రామ్ లాల్ వివరించారు. అనంతరం రామ్ లాల్‌ను మంగళగిరి శాలువాతో మంత్రి లోకేష్ ఘనంగా సత్కరించారు. బాలల రాజ్యాంగ పుస్తకాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కె.అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ఎన్ఎండీ ఫరూఖ్, వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, ఎస్.సవిత, కొండపల్లి శ్రీనివాస్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, డోలా బాల వీరాంజనేయస్వామి, సత్యకుమార్ యాదవ్, ఆనం రాంనారాయణరెడ్డి, కొలుసు పార్థసారథి, వాసంశెట్టి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# 'పల్లెపండుగ'తో గ్రామాలకు కొత్త రూపు

>> "పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ బాధ్యతలు స్వీకరించిన తర్వాత పల్లెల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా రూపొందించిన అద్భుత కార్యక్రమం పల్లె పండగ. గ్రామీణాంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ఈ కార్యక్రమం గొప్ప మైలురాయిగా నిలిచిపోతుంది. ప్రజల సహకారంతో ప్రణాళికబద్ధంగా ముందడుగు వేసి గొప్ప విజయం సాధించాం" అని వివరించారు.

**పల్లె పండగ 2.0 ద్వారా రెండింతల అభివృద్ధి**

"పల్లె పండగ విజయం ఇచ్చిన స్ఫూర్తిని కొనసాగిస్తూ పల్లె పండుగ 2.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. పల్లె పండగ 1.0 కార్యక్రమం ద్వారా రూ.2,525 కోట్ల విలువైన పనులు టైం బౌండ్ విధానంలో పూర్తి చేశాం. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల కిలోమీటర్ల సిసి రోడ్లు నిర్మించాం. పాడి రైతుల కోసం 22,500 మినీ గోకులాలు ఏర్పాటు చేశాం. మూగజీవాల దప్పిక తీర్చడానికి 15 వేల నీటి తొట్టెలు నిర్మించాం. లక్షకు పైగా నీటి కుంటలు ఏర్పాటు చేశాం. ఇప్పుడు పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా రూ.5,838 కోట్ల అంచనా వ్యయంతో 8,571 కిలోమీటర్ల కొత్త రహదారులు నిర్మిస్తున్నాం. పాత రహదారులకు పునర్నిర్మాణం చేయబోతున్నాం. రూ.375 కోట్ల వ్యయంతో 25 వేల మినీ గోకులాలు, రూ.16 కోట్ల అంచనాతో 157 కమ్యూనిటీ గోకులాలు ఏర్పాటు చేస్తాం. రూ.4 కోట్ల వ్యయంతో 58 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశాం. పంచాయతీల పరిధిలో రూ.406 కోట్లతో 15 వేల కొత్త అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం. రూ.148 కోట్లతో డిపిఆర్సీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం చేయనున్నాం. వీటితోపాటు కోనసీమకు అదనంగా మరో రూ.100 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నాం. వీటన్నింటికి నాబార్డు, ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ బ్యాంకుల నుంచి రుణ సహకారం తీసుకోవడంతో పాటు మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులు, ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన, సాస్కీ వంటి పథకాల నుంచి నిధులు సేకరిస్తున్నాం" అని డిప్యూటీ సిఎం వివరించారు.

# గత ఐదేళ్ల పాలన మరిచారా?

>> మరోవైపు జగన్ చెబుతున్న మా హయాంలో 3 లక్షల టన్నులు ఎగుమతి చేశాం వంటి గణాంకాలు పూర్తిగా అబద్ధం. ప్రస్తుతం గడచిన రెండు నెలల్లో రోజుకు 700-800 టన్నులే ఎగుమతి అవుతున్నాయి. కేంద్రం నుంచి అవార్డులు తీసుకొచ్చామన్న మాటలకు ఎటువంటి రికార్డులు లేవు. బహిరంగ మార్కెట్ లో అంతర్జాతీయ అంశాలతో ముడిపడి ఉన్న పంటలకు ధర పెరిగితే మా వలనే పెరిగిందని మాట్లాడుతున్న అవగాహన లేని మాజీ సీఎం జగన్ అని ఎద్దేవా చేశారు.

గత ప్రభుత్వ పాలనలో ఖరీఫ్ 2019 తర్వాత స్వంత బీమా సంస్థతో పంట బీమా అమలు చేయాలనుకున్న ప్రయత్నం విఫలమై, రబీ 2018-19 తర్వాత ఏ రబీ సీజన్‌కూ బీమా పరిహారం చెల్లించకపోవడం వల్ల రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొన్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం బాధ్యత తీసుకున్న తర్వాత పథకాల సమర్థవంతమైన అమలు, పర్యవేక్షణ కోసం వ్యవసాయ, ఆర్థిక, పౌర సరఫరాల మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి, ఖరీఫ్ 2024లో ఈపంట ఆధారంగా ఉచిత పంట బీమాను అమలు చేయడంతో పాటు రబీ 2024-25 నుంచి స్వచ్ఛంద నమోదు విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతులకు సహాయపడేందుకు బలమైన చర్యలు చేపట్టింది. రాష్ట్ర ఉద్యాన శాఖ 'ఫ్రూట్ కేర్' యాక్టివిటీ చేపడుతున్న ప్రతి రైతుకు ఎకరాకు రూ.10,000/ చొప్పున రాయితీ ప్రోత్సాహకాలు అందిస్తోంది. నాణ్యమైన పంట పెంచేందుకు శిక్షణ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తోంది. ఉద్యానశాఖ జాయింట్ డైరెక్టర్ స్వయంగా అనంతపురం, నంద్యాల, కడప జిల్లాలలో పర్యటించి పంట పరిస్థితిని సమీక్షించారు. ప్రభుత్వ ప్రతినిధులు ఢిల్లీలో బయ్యర్ అండ్ సెల్లర్స్ మీట్‌నిర్వహించి దేశంలోని ప్రధాన మార్కెట్లతో ప్రత్యక్ష చర్చలు జరిపారు. ఆజాద్పూర్ మండి, హర్యానా సోనిపట్ అగ్రిగేటర్లతో జరిగిన సమావేశాల్లో వచ్చే 10-15 రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో కొనుగోలు ప్రారంభమవుతుందని కొనుగోలుదారులు హామీ ఇచ్చారు.

# జోగి రమేష్, సోదరుని పోలీసు విచారణ

>> వరకు మరో మూడు రోజులపాటు జోగి సోదరులను ఎక్సైజ్ అధికారులు విచారించనున్నారు. తొలిరోజు విచారణ ముగిసిన అనంతరం ఇద్దరికీ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు.

ఆపై జోగి సోదరులను విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. నకిలీ మద్యం కేసుకు సంబంధించి పలు అంశాలపై జోగి సోదరులను ఎక్సైజ్ అధికారులు ప్రశ్నించినట్లు సమాచారం. ఈ కేసులో ప్రధాన నిందితుడు జనార్దనరావును ఇటీవల రెండు విడతలుగా కస్టడీలోకి తీసుకుని విచారించిన ఎక్సైజ్ అధికారులు కీలక విషయాలు రాబట్టారు. ఇందులో వెల్లడించిన అంశాల ఆధారంగా జోగి రమేశ్‌ను అధికారులు మిగతా మూడు రోజులపాటు మరోసారి ప్రశ్నించనున్నట్లు సమాచారం. నకిలీ మద్యం కేసులో నిందితులు జోగి రమేశ్ సోదరులను కస్టడీకి ఇస్తూ విజయవాడ ఎక్సైజ్ కోర్టు ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. వైఎస్సార్సీ జోగి రమేశ్, జోగి రాములను 4 రోజుల పాటు ఎక్సైజ్ అధికారుల కస్టడీకి న్యాయస్థానం అనుమతించింది. ఈ క్రమంలోనే నేటి నుంచి (ఈ నెల 26వ తేదీ) 29 వరకు జోగి సోదరులను అబ్కారి అధికారులు విచారించనున్నారు. అంతేకాకుండా 26వ తేదీ ఉదయం 10 నుంచి 29 సాయంత్రం 3 గంటల వరకు విచారించవచ్చని కోర్టు తెలుపగా, వారిని నెల్లూరు జైలు నుంచి విజయవాడకు తరలించగా విచారణ సమయం తగ్గినట్లు అధికారులు తెలిపారు. జోగి సోదరులు ఇద్దరు మకిలీ మద్యం కేసులో ఏ18, ఏ19 నిందితులుగా ఉన్నారు. విచారణకు ముందు వరకు జోగి సోదరులు నెల్లూరు కేంద్రకారాగారంలో జ్యుడీషియల్ రిమాండ్ లో ఉన్నారు. ఈ కేసులో ఏ1 జనార్దన రావు, జోగి సోదరులకు మధ్య జరిగిన ఆర్థిక లావాదేవీలపై అధికారులు ప్రధానంగా దృష్టి పెట్టారు.

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

>> కదులుతూ మరింత బలపడే అవకాశముందని పేర్కొన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని విపత్తుల నిర్వహణ శాఖ హెచ్చరికలు జారీచేసింది. వాయుగుండం ప్రభావంతో గురు, శుక్రవారాల్లో దక్షిణ కోస్తాతోపాటు రాయలసీమ జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. అటు సెన్యార్ తుపాను ఇండోనేసియా వద్ద తీరందాటిందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీంతో ఉత్తరాంధ్రకు తుపాను పెనుముప్పు తప్పింది. మలక్కా జలసంధి ప్రాంతంలో తీవ్ర వాయుగుండం తుపాన్‌గా బలపడిందని విప త్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈ తుపా నుకు సెన్యార్‌గా నామకరణం చేశారు. ఇది పశ్చిమవాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతూ ఈరోజు తుపానుగా బలపడిందని వెల్లడించింది. నైరుతి బంగాళాఖాతం, దక్షిణ శ్రీలంక మరియు హిందూ మహాసముద్రం మీదుగా అల్పపీడనం కొనసాగుతుందని విపత్తుల నిర్వ హణ సంస్థ పేర్కొంది. ఇది రాబోయే 12 గంటల్లో ఉత్తరవాయువ్య దిశగా కదులుతూ తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉందంది. ఆ తదుపరి 24 గంటల్లో వాయు గుండంగా బలపడే అవకాశం ఉందని వివరించింది.

# రాజ్యాంగమే మూలం

>> పతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. బుధవారం ఢిల్లీ సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్ వేదికగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేతృత్వంలో 75వ భారత రాజ్యాంగ దినోత్సవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి సిపి రాధాక్రిష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోడీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివన్ష నారాయణ్ సింగ్, రాజ్యసభ విపక్ష నేత మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, కేంద్ర మంత్రులు జెపి నడ్డా, కిరణ్ రిజిజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారితో భారత రాజ్యాంగ ప్రవేశికను రాష్ట్రపతి చదివించారు. అనంతరం తెలుగు, ఒడియా, అస్సామీ, కశ్మీరీ, బోడో, పంజాబీ, నేపాలీ, మరాఠీ, మళయాలం భాషల్లో ప్రచురించిన భారత రాజ్యాంగ గ్రంథం డిజిటల్ వర్షన్‌లను ఈ సందర్భంగా రాష్ట్రపతి విడుదల చేశారు. "భారత్ కే సంవిధాన్ మే కళా ఔర్ కాలిగ్రఫీ" శీర్షికతో ఒక స్మారక బుక్‌లెట్‌ను రిలీజ్ చేశారు.

రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ... జాతీయతావాదం దిశగా పౌరులను నడిపే గొప్ప గ్రంథం. వలసవాద మనస్తత్వాన్ని త్యజించి, జాతీయతావాద ఆలోచనా వైఖరి దిశగా పౌరులను నడిపే గొప్ప గ్రంథం రాజ్యాంగం అని పేర్కొన్నారు. మహిళలు, యువత, ఎస్సీలు, ఎస్టీలు, రైతులు, మధ్యతరగతి, కొత్తగా మధ్యతరగతిలో చేరుతున్న వారు భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తున్నారని రాష్ట్రపతి తెలిపారు.

"1949 సంవత్సరంలో సరిగ్గా ఇదే రోజున (నవంబరు 26), ఇదే భవనం (రాజ్యాంగ సభ సెంట్రల్ హాల్) వేదికగా భారత ప్రజలు రాజ్యాంగాన్ని ఆమోదించారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక, కొంతకాలం పాటు తాత్కాలిక పార్లమెంటుగానూ రాజ్యాంగ సభ సేవలు అందించింది. భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా బాబా సాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ వ్యవహరించారు. ఆయనే మన రాజ్యాంగ ప్రధాన రూపకర్త. ఈ గొప్ప చారిత్రక సందర్భం వేళ మీఅందరి నడుమ ఉన్నందుకు సంతోషిస్తున్నాను. దేశ ప్రజల వ్యక్తిగత, ప్రజాస్వామిక హక్కులకు సదా రక్షణ లభించాలని భారత రాజ్యాంగ రూపకర్తలు కోరుకున్నారు" అని రాష్ట్రపతి ముర్ము చెప్పారు.

ఉప రాష్ట్రపతి సీపీ రాధాక్రిష్ణన్ మాట్లాడుతూ... ప్రవేశిక భారత రాజ్యాంగానికి ఆత్మ లాంటిది. భారత్ ఒక్కటే, సదా అది ఒక్కటిగానే ఉంటుందని రాజ్యాంగ ప్రవేశిక నిరూపించిందన్నారు. వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించే దిశగా భారత పౌరులంతా కలిసి పనిచేయాలి. ప్రజా ప్రతినిధులంతా ప్రజల సముచిత కోరికలు, డిమాండ్లను సాధించేందుకు కృషి చేయాలి. ఆ దిశగానే వారు అసెంబ్లీలు, పార్లమెంటులలో చర్చలు జరపాలి. ప్రజల భాగస్వామ్యం లేనిదే ఏ దేశమూ గొప్పదిగా ఎదగలేదు. మనమంతా మన పాత్రలను, బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా మాట్లాడుతూ... రాజ్యాంగాన్ని, దాని సందేశాన్ని దేశ ప్రజలంతా అనుసరిస్తే 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారుతుందన్నారు. ఇందుకోసం వికసిత భారత్ అనేది మనందరి ఏకైక లక్ష్యంగా మారాలని అభిప్రాయపడ్డారు.. రాజ్యాంగ లక్ష్యాలు, విలువలను మనం పాటిస్తేనే, వాటికి అనుగుణంగా నడుచుకుంటేనే వికసిత భారత్‌ను సాధించగలమన్నారు. అభివృద్ధి, న్యాయం, ఐక్యత, స్నేహభావం, మానవత్వం అనే అంశాల సమాహారంగా ఉండే వికసిత భారత్‌ను సాకారం చేద్దామని పిలుపునిచ్చారు.

# 'కృష్ణా' హక్కులు వదులుకోం

>> జలాలు పెంచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ముఖ్యమంతి అధికారులకు చెప్పారు. మరోవైపు, పోలవరం ప్రాజెక్టు పురోగతిని ముఖ్యమంత్రి సమీక్షించారు. డయాఫ్రమ్ వాల్ పనులు 73 శాతం మేర పూర్తికాగా, వచ్చే ఏడాది ఫిబ్రవరి కల్లా నిర్మాణం పూర్తి చేస్తామని అధికారులు చెప్పారు. అలాగే బట్రస్ డ్యామ్ పనులు పూర్తిచేసినట్టు వివరించారు. డయాఫ్రమ్ వాల్ పనులు కొలిక్కి వస్తుండటంతో ప్రాజెక్టులో ప్రధాన భాగమైన ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ పనులు ఇప్పటికే ప్రారంభించినట్టు వివరించారు. పోలవరం ప్రాజెక్టు ఎడమ కాలువ త్వరితగతిన పూర్తి చేయడానికి అవసరమైన భూసేకరణ తక్షణం చేపట్టాలని, ఆర్ ఆర్ ప్యాకేజ్‌ని నిర్వాసితులకు వేగంగా అందించాలని సిఎం సూచించారు.

# సర్వోన్నతం రాజ్యాంగం

>> నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. 'విజన్ ఉంటే సరిపోదు.దాన్ని అమలు చేయడం ముఖ్యం .నిరంతర శ్రమతోనే అనుకున్నది సాధించగలం.సరైన నిర్ణయాలు తీసుకుంటేనే ఏదైనా సాధ్యమవుతుంది. సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకొని ముందుకు వెళ్లాలి. చిన్న వయసులోనే నేను ఎంఎల్ఎ అయ్యాను. నాలుగో సారి సిఎంగా పనిచేస్తున్నాను. మాక్ అసెంబ్లీలో విద్యార్థులు చాలా బాగా మాట్లాడారు. విద్యార్థులు ఎక్కడా తడబడలేదు. బాధ్యత గుర్తు పెట్టుకునేలా...స్ఫూర్తినిచ్చేలా మాక్ అసెంబ్లీ నిర్వహించారు' అని సిఎం కొనియాడారు.

**రాజ్యాంగానికంటే ఎవరూ గొప్పకాదు**

భారతదేశ మనుగడ ఉన్నంతవరకూ అంబేడ్కర్ అందరి గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాజ్యాంగం గొప్పతనాన్ని ప్రతీ పౌరిడికీ అర్థమయ్యేలా చెప్పాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. రాజ్యాంగం అమలు చేసేవారు మంచివారు కాకుంటే దుష్పలితాలనిస్తుందని అంబేడ్కర్ ఆనాడే చెప్పారని గుర్తుచేసారు. రాజ్యాంగానికంటే ఎవరూ గొప్పకాదని ప్రతీ ఒక్కరూ గ్రహించాలన్నారు. సాధారణ వ్యక్తి అయిన అబ్దుల్ కలాం రాష్ట్రపతి అయ్యారు.భారత రత్న పొందారు. పవర్ ఫుల్ రాష్ట్రపతిగా వ్యవహరించారు. ద్రౌపది ముర్ము గిరిజన మహిళ ప్రస్తుతం రాష్ట్రపతి అయ్యారు.నేనుకూడా సాధారణ కుంటుంబలోపుట్టి 4వసారి సీఎం అయ్యానంటే అది రాజ్యాంగం కల్పించిన అవకాశం రాజ్యాంగం హక్కులే కాదు,విధులు కూడా ఇచ్చింది. చాలా మంది హక్కుల కోసం పోరాడతారు,.కానీ విధులను గురించి పట్టించుకోరు. రాజ్యాంగ స్వరూపం చాలా గొప్పది. పార్లమెంట్, శాసన సభలు చట్టాలు చేస్తాయి. వ్యక్తిగత ప్రయోజనాల కోసం సభకు రాకూడదు. సమాజ హితం కోసం ప్రజాప్రతినిధులుగా రావాలి. వ్యక్తిగత కక్షల కోసం పోరాడాల్సిన అవసరం లేదు.ఏ దేశానికైనా పబ్లిక్ పాలసీలు అవసరం అన్నారు.

మాక్ అసెంబ్లీని ఎంతో చక్కగా విద్యార్థులు నిర్వహించారు. విద్యార్థులు మాక్ అసెంబ్లీలో అదరకొట్టారని సిఎం చంద్రబాబు అభినందించారు. సంక్షోభాలు ఎవరికైనా సహజమన్న చంద్రబాబు వాటిని ధైర్యంగా ఎదుర్కొని ముందుకు పోతేనే విజయాలు సాధిస్తామని చెప్పారు. మాక్ అసెంబ్లీలో తనకంటే సమర్థంగా విద్యార్థులు పాత్ర పోషించారని ప్రశంసించారు. ఒక్క విద్యార్థి కూడా తడబడకుండా కొత్త ఎమ్మెల్యేలకంటే బాగా ప్రదర్శన ఇచ్చారన్నారు. విద్యార్థుల ఆత్మస్థైర్యానికి అభినందనలు తెలిపారు. పాఠశాల విద్యాశాఖ రూపొందించిన బాలల రాజ్యాంగం పుస్తకాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు. విద్యార్థులు మాక్ అసెంబ్లీ నిర్వహించిన తీరు చాలా అభినందనీయమన్నారు. విద్యార్థులు తక్కువ సమయంలోనే ఏవిధంగా ప్రవర్తించాలో అనుసరించి వండర్ ఫుల్‌గా వ్యవహరించారు. ప్రతి ఒక్కరిలో బాధ్యత, చైతన్యం రావడానికి సంవిధాన్ దివస్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామన్నారు.మన కోసం మనం భారత రాజ్యాంగాన్ని రాసుకున్నామని అన్నారు.

నిరంతరం శ్రమ చేయాలి. ప్రతి ఒక్కరికీ సంక్షోభాలు వస్తాయి...వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలి. సరైన నిర్ణయం తీసుకుని ముందుకెళ్లాలి. అందువల్లే నేను 9 సార్లు ఎమ్మెల్యే అయ్యాను. 30 ఏళ్లకే నేను మంత్రి అయ్యాను..40 ఏళ్లకు సీఎం అయ్యాను అన్నారు. నా కంటే చిన్న వయసులోనే మీరు మాక్ అసెంబ్లీకి వచ్చి సమర్థవంతంగా నిర్వహించారుఅన్నారు. మా ఎమ్మెల్యేలు తడబడ్డా...మీరు మాత్రం తడబడలేదు. మీ కాన్ఫిడెన్స్‌కు అభినందనలు. అసెంబ్లీని మరిపించేలా సెటప్ వేసి మీ అందిరినీ ఎమ్మెల్యేలుగా చూస్తున్నాం. బాధ్యతను గుర్తుపెట్టుకోవడానికి ఈ మాక్ అసెంబ్లీ నిర్వహించుకున్నాం. దేశానికి ఆత్మగా భారత రాజ్యాంగం నిలిచిందిఅన్నారు. 1949 నవంబరు 26న ఆమోదం పొందింది అన్నారు.

# పలాస వాసులు దుర్మరణం

>> (26)గా పోలీసులు గుర్తించారు. శబరి మల వెళ్లి తిరిగి వస్తుండగా కారు లారీఢీకొనడంతో జరిగినరోడ్డు ప్రమాదంలో ఇద్దరు పలాస మండలానికి చెందిన అయ్యప్ప స్వాములు దుర్మరణం పాలవ్వడంతో వీర రామచంద్రాపురం, పెదంచల గ్రామాలలో తీవ్ర విషాదం నెలకొంది. మరొకరి పరిస్థితి విషమంగా ఉండటంతో ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నారు.

## వారం - వర్జ్యం

27-11-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
సప్తమి రా.12.26
ధనిష్ఠ రా.2.29,అనూరాధ కార్తె
వర్జ్యం : ఉ.9.46-11.23
దు.ఉ.10.04-10.49, 2) మ.2.34-3.19
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** కుటుంబంలోని అనైక్యతను సర్దుబాటు చేసుకోలేరు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఆరోగ్యంపట్ల చాలా జాగ్రత్త అవసరం.

**వృషభం:** బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. వస్తు లాభం.ముఖ్యమైన పనులు శ్రమానంతరం పూర్తిచేస్తారు.

**మిథునం:** సంఘంలో గౌరవం పెంపొందుతుంది. విద్య, ఉద్యోగ యత్నాలు కలిసి వస్తాయి. ప్రయాణాలు లాభిస్తాయి.

**కర్కాటకం:** నూతన సంస్థలు, పరిశ్రమలు ప్రారంభిస్తాయి. ముఖ్య విషయాలలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**సింహం:** పిసినారులను, మొండివారని ఒప్పించడానికి మీరు చేసే యత్నాలు నల్లేరు మీద నడకలా సాగుతాయి.

**కన్య :** స్వయం ఉపాధి పథకాలు లభిస్తాయి. సాంకేతిక పరమైన కారణాల వలన అభిప్రాయ బేధాలు చోటుచేసుకుంటాయి.

**తుల :** వివాహాది శుభకార్యాలకు నిర్విఘ్నంగా పూర్తి చేయగలుగుతారు. క్రమశిక్షణకు ప్రాముఖ్యత నిస్తారు. ప్రయాణాలు అనుకూలం.

**వృశ్చికం:** వివాదాస్పద వ్యవహారముల పరిష్కారమునకు మీరు చేసి కృషి ఫలిస్తుంది. సోదరుల కలయిక వలన ఆనందం కల్గుతుంది.

**ధనుస్సు:** ఉపయుక్తమైన పరిచయాలు చోటు చేసుకుంటాయి. పోటీ పరీక్షలలో మంచి ఫలితాలను సాధిస్తారు. వస్త్రాలు కొనుగోలు.

**మకరం:** మీలో లొక్యం లోపించనంత వరకూ ఈ రోజు చెప్పుకోదగిన ఇబ్బందులేవీ చోటు చేసుకోవు.సోదరుల నుండి శుభవార్తలు వింటారు.

**కుంభం:** కాంట్రాక్టు పనులలో ప్రత్యక్ష పర్యావేక్షణ అవసరమవుతుంది. ఇంటా బయటా ప్రోత్సాహం లభిస్తుంది.

**మీనం:** ముఖ్యులతో చర్చలు, సంభాషణలు భవిష్య కార్యక్రమాలు సంబంధించిన అంశాలు సున్నితమైన అంశాలతో ఉంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


# గ్రూప్-1 మెయిన్స్ అవకతవకలపై విచారణకు స్వతంత్ర కమిటీ: హైకోర్టు ఉత్తర్వులు

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిపిఎస్సీ గ్రూప్1 మెయిన్స్ పరీక్షల్లో అక్రమాలనుతేల్చే విషయంలో హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. అందుకోసం హైకోర్టు విశ్రాంతన్యాయమూర్తి జస్టిస్ కెజి శంకర్ నేతృత్వం లోని స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ఏపీ హైకోర్టు బుధవారం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీలో జస్టిస్ కెజి శంకర్ చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. బార్‌కౌన్సిల్ మాజీ చైర్మన్ గంటా రామారావు, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పూర్వవైస్‌చాన్స్‌లర్ ప్రొ. రాజేంద్ర ప్రసాద్ సభ్యులుగా నియామించింది.హాయ్ ల్యాండ్‌లో జవాబు పత్రాలు మూల్యాంకనం జరిగిందా? ఓఎంఆర్ షీట్లపై మార్కులు నమోదు చేశారా? లేదా అనే విషయంపై అసలు వాస్తవాలు నిర్ధారించాలని ఈ కమిటీకి ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ కమిటీ సమక్షంలో జవాబు పత్రాలు, ఓఎంఆర్ షీట్లు పరిశీలించేందుకు ఇరువైపులా న్యాయవాదులకు అనుమతి ఇచ్చింది.

## హక్కులతో పాటు విధులూ ఉంటాయి

### రాజ్యాంగ దినోత్సవంలో గవర్నర్ అబ్దుల్ నజీర్

**విజయవాడ, నవంబరు 26 ప్రభాతవార్త:** రాజ్ భవన్‌లోని దర్బార్ హాల్‌లో బుధవారం నిర్వహించిన 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భంగా మాత్రమే కాకుండా, దేశ పౌరులలో రాజ్యాంగ విలువలను ప్రోత్సహించడానికి కూడా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని గవర్నర్ అబ్దుల్ నజీర్ తన ప్రసంగలో అన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన ప్రాథమిక హక్కులు మరియు స్వేచ్ఛలను పరిరక్షించడం లోనూ, సమ సమాజానికి నిర్మాణానికి, వ్యక్తిగత హక్కుల పరిరక్షించడంలోనూ రాజ్యాంగం కీలక పాత్ర పోషిస్తుందని గవర్నర్ అన్నారు. భారత రాజ్యాంగం ప్రాథమిక హక్కులకు ప్రత్యేక పాత్రను ఇచ్చినప్పటికీ, హక్కులు మరియు విధులు నాణేనికి రెండు వైపులా ఉంటాయని, ప్రజలకు సంక్రమించిన హక్కులతో పాటు సంబంధిత విధులు కూడా ఉంటాయని గమనించాలని గవర్నర్ అన్నారు. ముందుగా, గవర్నర్ అబ్దుల్ నజీర్ భారత రాజ్యాంగ ప్రధాన శిల్పి భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, రాజ్యాంగ ముసాయిదా కమిటీ సభ్యులకు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళి అర్పించారు. తర్వాత రాజ్యాంగం ప్రియంబల్‌ను సమావేశానికి హాజరయిన అతిథులతో గవర్నర్ చదివించారు. ప్రథమ మహిళ సమీరా నజీర్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు, న్యాయ అధికారులు, వివిధ చట్టబద్ధ సంస్థల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్య దర్శి జి. అనంత రాము, ఇతర ప్రముఖులు హాజరయ్యారు.



# ఏపి లింక్‌ను ఆర్థికంగా బలోపేతం చేయండి

**సమర్థవంతంగా రోడ్ల నిర్వహణ.. పాత్ హోల్ ఫ్రీ రహదారులే ప్రాధాన్యత: సిఎం చంద్రబాబు**

**విజయవాడ, నవంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లాజిస్టిక్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ - ఏపీ లింక్ సంస్థను ఆర్థికంగా బలో పేతం చేయడమే లక్ష్యంగా పని చేయాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రాష్ట్రంలోని రహదారులను గుంతలు లేకుండా తీర్చి దిద్దడమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతా అంశమని సీఎం స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఆర్ అండ్ బి శాఖపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... "ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయబోతున్న ఏపీలింక్ సంస్థ ద్వారా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేయాలి. ఇప్పటి నుంచే దీనిపై ప్రణాళికలు రూపొందించాలి. లాజిస్టిక్స్ కార్పోరేషన్ ను బలోపేతం చేసే క్రమంలో రహదారులు భవనాల శాఖకు వివిధ మార్గాల్లో వచ్చే ఆదాయాలను ఎంత వరకు వినియోగించుకోవచ్చో చూడాలి. లాజిస్టిక్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తే సంస్థ ఆర్థికంగా బలోపేతం చేయడానికి మార్గం సుగమం అవుతుంది. అప్పుడు రాష్ట్రంలోని రహదారుల నెట్ వర్క్ తో పాటు ఇతర మౌలిక సదుపాయాలను అద్భుతంగా తీర్చిదిద్దవచ్చు."అని సీఎం చెప్పారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యత... ఇంజనీర్లకు జవాబు దారీతనం"రోడ్ల నిర్మాణం, నిర్వహణ, పాత్స్ హోల్స్ ఫ్రీ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. రాష్ట్రంలో గుంతల రోడ్లు కన్పించకూడదు. రోడ్ల నిర్మాణంలో, నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు తప్పకుండా చూసుకోవాలి. అలాగే కాంట్రాక్టర్లు ఏదైనా తప్పు చేసినా... నాణ్యతలో రాజీ పడినా అలాంటి కాంట్రాక్టర్లను గుర్తించాలి. ఇక ఇంజనీర్లు కూడా జవాబు దారీతనంతో పని చేయాలి. ఈ ఏడాది మార్చిలో ఆమోదించిన రోడ్ల నిర్వహణ, పాత్ హోల్స్ పనులు 10 నుంచి 15 శాతం మేర పనులు పూర్తయ్యాయి. అలాగే ఇటీవలే ఆమోదించిన పనులు వచ్చే నెల నుంచి ప్రారంభించేలా చర్యలు తీసుకోండి. ఇప్పటి వరకు ఆమోదాలు పొందిన పనులు వచ్చే ఏడాది నాటికి పూర్తయ్యేలా చూడాలి. అలాగే రోడ్ల పరిస్థితి ఎలా ఉందో ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసుకోవాలి. దీని కోసం డ్రోన్లు, లైడార్ సర్వే అవసరమైతే శాటిలైట్ సర్వేల ద్వారా రోడ్ల పరిస్థితి ఎలా ఉందన్న అంశాలను పరిశీలించటంతో పాటు పనులు ఏ విధంగా జరుగుతున్నాయోననే విషయాన్ని గుర్తించాలి. దీని కోసం టెక్నాలజీని వినియోగించుకోవాలి. మొంథా తుఫానులో నష్టపోయిన రోడ్లు, బ్రిడ్జిల పునర్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి. ఇప్పటికే కొన్నింటిని చక్కదిద్దాం... పెండింగులో ఉన్న పనులను కూడా వెంటనే చేపట్టాలి. పీపీపీ విధానంలో చేపట్టనున్న రోడ్ల జాబితా వెంటనే సిద్ధం చేయాలి. నిబంధనల ప్రకారం వయబులిటీ గ్యాప్ ఫండింగ్ ఏయే రోడ్లకు ఇవ్వగలమనేది పరిశీలించాలి. వైట్ టాపింగ్ రోడ్ల నిర్మాణంపై పైలెట్ ప్రాజెక్టులు చేపట్టాలి." అని ముఖ్యమంత్రి ఆదేశించారు. నేషనల్ హైవేల పనుల్లో జాప్యం జరగకూడదు "రాష్ట్ర రోడ్లతో పాటు... నేషనల్ హైవేల విషయంలోనూ అధికారులు దృష్టి పెట్టాలి. నిరంతరం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలి. భూసేకరణ మొదలుకుని ఇతర అంశాల్లో కేంద్రానికి పూర్తిగా సహకరించాలి. ఏ మాత్రం జాప్యం జరగడానికి వీల్లేదు. అలాగే స్టేట్ ఫస్ట్... డెవలప్మెంట్ ఫస్ట్ అనే విషయాన్ని ప్రజాప్రతినిధులు అంతా గుర్తించాలి." అని సీఎం వివరించారు.

# తిరుమల సమాచారం

## వసతి సముదాయాల ఆధునీకరణకు

### దాత మంతెన రూ.9కోట్లు భూరి విరాళం



**తిరుమల,నవంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిపై అత్యంత భక్తివిశ్వాసాలు కలిగిన ఓ దాత తనవంతుగా భూరీ విరాళాన్ని టిటిడికి అందించాడు. అమెరికాకు చెందిన ప్రవాసభారతీయుడు మంతెన రామలింగరాజు తన కుమార్తె మంతెన నేత్ర, అల్లుడు వంశీ గాదిరాజుల పేరుపై తిరుమలలోని యాత్రికుల వసతి సముదాయాల ఆధునీకరణకు ఈ భారీ 9కోట్ల రూపాయలు విరాళాలను అందించారు. బుధవారం ఉదయం తిరుమల పద్మావతి అతిధి గృహంలో దాత మంతెన రామలింగరాజు టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరిని కుటుంబసభ్యులతో కలసి అందజేశారు. ఈ సందర్భంగా దాతను టిటిడి అభినందించింది. 2012లో కూడా దాత రామలింగరాజు టిటిడికి 16.06కోట్లు విరాళంగా ఇచ్చారని తెలిపారు. తిరుమలలో భక్తులకు మౌళిక సదుపాయాల కల్పనలో తనవంతు సహకారం అందించేందుకు ముందుకు వచ్చిన ఆయనను టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అభినందించారు. భవిష్యత్తులో టిటిడికి మరిన్ని విరాళాలందించాలని ఆయన ఆశించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు,టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి ఉన్నారు.

## అంతా మంచి జరగాలని ప్రార్థించాం - హైకోర్టు న్యాయమూర్తులు





**తిరుమల,నవంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం శుభమని, అందరికీ అంతా మంచిజరగాలని ఆకాంక్షించినట్లు హైకోర్టు న్యాయమూర్తులు తెలిపారు. బుధవారం ఉదయం హైకోర్టు న్యాయ మూర్తులు జస్టిస్ వి.గోపాలకృష్ణారావు, జస్టిస్ ఏవి శేషసాయి కుటుంబంతో కలసి బుధవారం ఉదయం తిరుమలకు వచ్చారు. ఉదయం స్వామివారి నైవేద్య విరామసమయంలో వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలోపల వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అదికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## భగవంతుని ఆశీస్సులందరిపై ఉండాలి:సినీదర్శకుడు శైలేష్‌కోలా



**తిరుమల,నవంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు సినీదర్శకుడు శైలేష్‌కోలాను తెలిపారు. బుధవారం ఉదయం ఆయన విఐపి బ్రేక్ దర్శన సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఇక యేటా మాక్ అసెంబ్లీ

**- మహిళలను కించపరిచే చర్యలు లేకుండా విద్యార్థి దశ నుంచే అలవాటు చేసుకోవాలి :విద్యాశాఖ మంత్రి లోకేశ్**

**విజయవాడ,నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలను కించపరిచే చర్యలు లేకుండా విద్యార్థి దశ నుంచే అలవాటు చేసుకోవాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రాథమిక హక్కులే కాదు, ప్రాథమిక బాధ్యతలనూ తెలుసుకోవాలన్నారు.ఏపీ అసెంబ్లీ ప్రాంగణంలో పాఠశాల విద్య నిర్వహించిన నమునా శాసనసభ కార్యక్రమాన్ని ఉద్దేశించి నారా లోకేష్ మాట్లాడుతూ మాక్ అసెంబ్లీలో విద్యార్థులు చాలా బాగా మాట్లాడారు. ఏటా విద్యార్థులతో ఇలాంటి మాక్ అసెంబ్లీలు నిర్వహిస్తాం. చాగంటికి కేబినెట్ ర్యాంకు ఇచ్చి సలహాదారుగా నియమించాం. నైతిక విలువలపై ఇటీవల చాగంటితో సమావేశం నిర్వహించాం. ఒక నిర్ణయం తీసుకునేటప్పుడు బాగా ఆలోచించి తీసుకోవాలి. పెట్రోల్, ఫోన్, రవాణా ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందంటే చాగంటి వద్దన్నారు. మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహించాం. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అనుసంధానం కావాలి. మహిళలను కించపరిచేలా మాట్లాడితే వెంటనే అడ్డుకోవాలి. మహిళలను గౌరవించడం పిల్లలకు చిన్నప్పటి నుంచే నేర్పాలి. పాఠ్యపుస్తకాల్లోనే కాదు అమలు చేయడం ముఖ్యం. తల్లికి చెప్పుకోగలిగే నిర్ణయమే ప్రజాప్రతినిధులు తీసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. మాక్ అసెంబ్లీ కార్య క్రమంలో పాల్గొన్న మంత్రి లోకేశ్ శాసనసభలో చర్చలు వాస్తవాలతో సాగాలి గానీ ఫ్రస్టేషన్‌తో కాదని తేల్చిచెప్పారు. ఆవేశాలు, ఎమోషన్లు నియంత్రించుకుంటేనే ప్రజాస్వామ్యాన్ని కాపాడగలమన్నారు. మాక్ అసెంబ్లీని ఈ ఒక్కసారికే పరిమితం చేయకుండా ఏటా కొనసాగిస్తా మన్నారు. మాక్ అసెంబ్లీకి 7 లక్షల మంది విద్యార్థులు పోటీ పడి ఇక్కడి వరకూ రావటం ఆనందంగా ఉందని మంత్రి లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. వివిధ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 175 నియోజకవర్గాల విద్యార్థులు ఇక్కడ పాల్గొన్నారని వెల్లడించారు. కార్యక్రమం నిర్వహణకు తెరవెనుక ఎంతో కష్టపడ్డామని తెలిపారు. తాను స్కూల్ కి వెళ్లేటప్పుడు మాక్ అసెంబ్లీ ఉండి ఉంటే అప్పుడే అసెంబ్లీ విధానాలు తెలుసుకునే అవకాశం కలిగేదన్నారు. తనకు దక్కని అవకాశం నేటి విద్యార్థులకు దక్కటం శుభపరిణామమని చెప్పారు. విద్యాశాఖ రూపొందించిన "బాలల రాజ్యాంగం" పుస్తకాన్ని ప్రతీ విద్యార్థి చదవాలని కోరారు. విద్యార్థుల ప్రతీ విజయంలో తల్లిదండ్రుల కష్టంకృషి ఎంతో ఉందన్నారు. అందరం కలసికట్టుగా వికసిత్ భారత్ నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఎంతమంది రాజకీయ నాయుకులవుతారు అని లోకేశ్ అడిగిన ప్రశ్నకు కేవలం ఆరుగురు విద్యార్థులు మాత్రమే చేతులెత్తారు. రాజకీయం ద్వారానే సమాజంలో మార్పు తీసుకురాగలమని లోకేశ్ విద్యార్థులకు సూచించారు. మాక్ అసెంబ్లీలో పాల్గొన్న విద్యార్థులు భవిష్యత్తులో చట్టసభల్లోకి రావాలని ఆకాంక్షించారు.



మాక్ అసెంబ్లీ సందర్భంగా మాట్లాడుతున్న విద్యాశాఖ మంత్రి లోకేశ్

## భారత రాజ్యాంగాన్ని, కార్మిక హక్కులను కాపాడండి : కెవిపిఎస్

**విజయవాడ,నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాజ్యాంగం కాపాడాలని, పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను రద్దు చేస్తూ కార్పోరేట్స్ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెచ్చిన నాలుగు లేబర్ కొడ్స్ వ్యతిరేకిస్తూ విజయవాడలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం స్మృతి వనం వద్ద కెవిపియస్.దళిత గిరిజన ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో " రాజ్యాంగ పీఠిక పఠనం" కెవిపియస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి అధ్యక్షతన జరిగింది. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరావు పీఠిక చదివి ప్రతిజ్ఞ చేయించగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెమెడ క్రాంతి కుమార్, అలిండియా దళిత, గిరిజన, బలహీన మైనారిటీ సంఘాల అధ్యక్షులు బందెల కిరణ్ రాజ్, జైభీమ్ భారత్ పార్టీ మహిళా నాయకులు గ్రేష మేరి, కెవిపియస్ విజయవాడ నాయకులు చింతల శ్రీనివాస్, కొసనం వర్ధన్, వరప్రసాద్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

## రాజధాని రైతుల సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం

### నిర్మాణాల నాణ్యత, వేగం విషయంలో రాజీ వద్దు

### అమరావతిలో పనుల పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

**విజయవాడ, నవంబరు 26 ప్రభాతవార్త:** రాజధాని అమరావతి కోసం భూములు ఇచ్చిన రైతుల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. గత పాలనలో ఇబ్బందులు ఎదుర్కొన్న రాజధాని రైతులకు న్యాయం జరగాలని సీఎం సూచించారు. బుధవారం సచివాలయంలో సీఆర్డీఏ పై సీఎం సమీక్ష నిర్వహించారు. గత పాలనలో రాజధాని కోసమే రైతులు సుదీర్ఘ పోరాటం చేశారని.. వారికి ఏమైనా సాంకేతిక పరమైన ఇబ్బందులు ఉంటే వాటిని తక్షణం పరిష్కరించాలని సీఆర్డీఏ, పురపాలక శాఖను ముఖ్యమంత్రి ఆదేశించారు. త్వరలో వారితో సమావేశమై ఇబ్బందులు తెలుసుకోవాలని పురపాలక శాఖ మంత్రికి, అధికారులకు స్పష్టం చేశారు. రైతులు త్యాగం చేసిన ప్రభుత్వానికి సహకరించిన రైతులకు ప్రభుత్వం తరపున అదే స్థాయి సహకారం అందాలని అన్నారు. అపరిష్కృతంగా ఏమైనా అంశాలు ఉంటే వాటిని కేబినెట్ ముందు ఉంచాలని ఆదేశించారు. రాజధానిలో నిర్మాణాలు వేగంగా పూర్తి చేసేందుకు కార్యాచరణ చేయాలని సూచించారు. నిర్మాణాల నాణ్యత, వేగం విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని పేర్కొన్నారు. అంతిమంగా అమరావతి ప్రపంచ శ్రేణి నగరంగా తయారు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. ఈ సమీక్షకు పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, సీఆర్డీఏ, పురపాలక శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## వైకుంఠ దర్శనాల్లో సామాన్యభక్తులకే అధిక ప్రాధాన్యత

**- జనవరి 2నుండి 8వరకు టిక్కెట్ లేకున్నా సర్వదర్శనం**

**- డిసెంబర్ 30నుండి జనవరి 1వరకు ఆన్‌లైన్‌లోనే ఇ డిప్ టోకెన్లు**

**- టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు**



**తిరుమల,నవంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా పూజలందుకుంటున్న తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలను సామాన్యభక్తులకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు వెల్లడించారు. పదిరోజుల దర్శనాల్లో మొదటి మూడురోజులు (డిసెంబర్ 30 వైకుంఠ ఏకాదశి, 31 ద్వాదశి, జనవరి 1)మినహా మిగిలిన ఏడురోజులు టోకన్లు ,టిక్కెట్లు లేకున్నా దర్శనాలకు రావచ్చని సామాన్యభక్తులకు పిలుపునిచ్చారు. ఏడురోజులు ఆ వైకుంఠ ద్వార దర్శనాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. బుధవారం ఉదయం తిరుమలలోని ఛైర్మన్ క్యాంప్ కార్యాలయంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్‌ఒ నీలిమతో కలసి ఛైర్మన్ నాయుడు మీడియాప్రతినిధులతో మాట్లాడారు. డిసెంబర్ 30వతేదీనుండి 2026 జనవరి 8వరకు ఎంతో గొప్ప కార్యక్రమం జరుగనుందన్నారు. మొదటి మూడురోజులూ ఆన్‌లైన్‌ద్వారా టోక్లను బుక్‌చేసుకున్న వారికి మాత్రమే వైకుంఠద్వార దర్శనం కల్పిస్తామన్నారు. 182 గంటల్లో 164గంటలు సామాన్యభక్తులకు దర్శనం కల్పిస్తామన్నారు. జనవరి 2నుండి 8వరకు ఎస్ఇడి రోజుకు 15వేల టిక్కెట్లు, శ్రీవాణి రోజుకు వెయ్యిటిక్కెట్లు ఆన్‌లైన్‌లో జారీచేస్తామన్నారు. డిసెంబర్ 5వతేదీ ఉదయం 10గంటలకు శ్రీవాణి టిక్కెట్ కోటా, మధ్యాహ్నం 3గంటలకు ఎస్ఇడి 300 రూపాయలు దర్శన కోటా విడుదలచేస్తామన్నారు. తిరుమల,తిరుపతి,చంద్రగిరి, రేణిగుంట స్థానికులకు జనవరి 6,7,8తేదీలకు రోజుకు ఐదువేల టోకన్లు ఆన్‌లైన్‌లో జారీచేయడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 10వతేదీ స్థానికుల దర్శన కోటా విడుదలవుతుందన్నారు. భక్తులు టిటిడి సూచనలు పాటించి ప్రశాంతంగా దర్శనం చేసుకోవాలని బిఆర్‌నాయుడు విజ్ఞప్తి చేశారు. వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి మొదటిమూడురోజులు డిసెంబర్ 30,31, 2026 జనవరి 1వతేదీ దర్శన టోకెన్ల కోసం ఎలక్ట్రానిక్ డిప్ ద్వారానే టిటిడి టోకెన్లు జారీచేస్తుంది. నేటి నుండి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేందుకు డిసెంబర్ 1వతేదీ వరకు అవకాశం కల్పించింది. జనవరి 2వతేదీ నుండి 8వరకు పూర్తిగా ఎలాంటి టోకెన్లు.

# సాగుతున్న కల్తీ నెయ్యి కేసు!

**తిరుపతి,నవంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూప్రసాదాల తయారీకి 2020 నుండి 2024వరకు కల్తీనెయ్యి వినియోగించారనే ఆరోపణల పై సిబిఐ సిట్ అధికారుల లోతైన దర్యాప్తు కొనసాగుతూనే ఉందనేది భక్తుల్లో చర్చ మొదలైంది. కల్తీనెయ్యి బాగోతంలో కర్త,కర్మ,క్రియ ఎవరనేది దాదాపు సిట్ ఇప్పటికే ఆధారాలతో తేల్చేసినా సూత్రధారులు ఎవరనేది వెల్లడించకపోవడం వెనుక పెద్ద ట్విస్ట్ ఉందనే అనుమానాలు వినిపిస్తున్నాయి. ఈ కల్తీనెయ్యి కేసు దాదాపు పదకొండునెలలుగా లాగుతూనే ఉన్నారు. సుమారుగా 25మంది వరకు నిందితుల్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపిన సిట్ అధికారులు అసలు కీలక సూత్రధారులను తేల్చడంలో తాత్సారం ఎందుకనే విమర్శలు గుప్పుమంటున్నాయి. ఈ కేసులో తొలినుండి తీవ్రంగానే విచారణ సాగించిన సిట్ బృందం ఏఆర్ డెయిరీ ఎండి రాజశేఖరన్ ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబా డెయిరీకి చెందిన విపిన్‌జైన్, పోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక)సిఇఒఅపూర్వ వినయ్‌కాంత్‌చావ్డాలను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించింది. ఆపై వారిని సిబిఐ జాయింట్ డైరెక్టర్ వీరేశ్‌ప్రభు, డిఐజి మురళీరాంభా బృందం కస్టడీకి తీసుకుని పలు అంశాలపై విచారణ చేసింది. విచారణలో చాలావరకు పొంతనలేని సమాధానాలు ఇవ్వడం,టెండర్లు దక్కించుకున్న వెనుక కథనడిపిన పెద్దల గుట్టువిప్పినట్లు అప్పట్లోనే గుప్పుమంది. ఇప్పుడు ఇటీవల వరుసగా మాజీ టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన ఇంట్లో విచారణ చేశారు. దానికంటే ముందే మాజీ టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డిని రెండురోజులపాటు సమగ్రంగా విచారణ చేశారు. ఇందులో అధికారులు,తన ప్రమేయం ఏమీ లేదని అంతా బోర్డు ,కొనుగోళ్ళ కమిటీ చెప్పినట్లే చేశామని వెల్లడించినట్లు తెలిసింది. మరోవైపు సుబ్బారెడ్డి కూడా అధికారులు నిర్ణయించిన అంశాలను బోర్డు ఆమోదించడమే తరువాయి అని తనదైన శైలిలో వివరణ ఇచ్చారనేది సమాచారం.

## విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలి

**విజయవాడ, నవంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యార్థులు భవిష్యత్ రాజకీయాల్లో కీలకపాత్ర వహించి, సమాజంలో మార్పు తీసుకురావాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు. భారత రాజ్యాంగ దినోత్సవం (సంవిధాన్ దివస్) సందర్భంగా రాష్ట్ర శాసనసభ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ పాల్గొన్నారు. అంతకుముందు విద్యార్థులచే నిర్వహించిన నమూనా అసెంబ్లీ కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... యువగళం పాదయాత్ర సమయంలో రాజ్యాంగ పుస్తకం పట్టుకుని తిరిగాను. పాదయాత్ర సమయంలో నన్ను అడ్డుకున్న పోలీసులకు ఆర్టికల్ 19లో పొందుపర్చిన రైట్ టు ఫ్రీడమ్ గురించి చెప్పాను.


pnb Housing Finance Limited Ghar Ki Baat

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22 K.G. మార్గ్, న్యూఢిల్లీ-110001, ఫోన్స్: 011-23357171, 23357172, 23705414, వెబ్: www.pnbhousing.com

విజయవాడ బ్రాంచ్ : PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, #39-3-1, 2వ అంతస్తు, అంజనేయులు జ్యువెలర్స్ పైన, ఎం.జి రోడ్, విజయవాడ-520010.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇది ఇలా ఉండగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002 యొక్క ఎన్‌ఫోర్స్‌మెంట్ యొక్క నిబంధన 8(1) యొక్క అనుగుణంగా సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి అయిన క్రింది సంతకందారుడు ప్రతీ ఖాతాకు ఎదురుగా పేర్కొన్న తేదీ(లు)న సంబంధిత రుణగ్రహీత/లు ప్రతీ ఖాతా ఎదురుగా పేర్కొన్న రుణ బాకీ సొమ్మును సదరు నోటీస్/లు అందిన తేదీ నోటీస్(లు) నుండి 60 రోజులలో తిరిగి చెల్లించవలసినదిగా పిలుపునిస్తూ డిమాండ్ నోటీసు(లు) జారీ చేసారు. రుణగ్రహీత/లు రుణ బాకీ సొమ్ము తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు ప్రతీ ఖాతాకు ఎదురుగా పేర్కొనబడిన తేదీ(లు) ప్రకారం సదరు నిబంధనల యొక్క నిబంధన 8తో చదువబడే సదరు చట్టం యొక్క 13(4) సెక్షన్ల క్రింద అతనికి/ఆమెకు సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ నోటీసులో వివరించబడిన ఆస్తి(లు) స్వాధీనం చేసుకున్నారని ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. రుణగ్రహీత(లు) ప్రత్యేకంగాను మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునేది ఏమనగా సదరు ఆస్తి(లు)తో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదు. ఎటువంటి లావాదేవీలు నిర్వహించినా రుణం ఒప్పందం ప్రకారం మొత్తం సొమ్మును దాని వడ్డీతోసహా PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జికి లోబడి ఉండునని తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులు తిరిగి పొందడానికి లభ్యమయ్యే సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క ఏర్పాట్లను రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది.

| రుణ అకౌంట్ నం. | రుణగ్రహీత పేరు/సహ రుణగ్రహీత/హామీదారు | డిమాండ్ నోటీసు తేది | బకాయి మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది | తనఖా ఆస్తి యొక్క వివరణ |
|---|---|---|---|---|---|
| HOU/VJWD /1219/760 711, B.O.: విజయవాడ | శ్రీ రమణి శివాజీ S/o రమణి దుర్గారావు, ఇ.నం.24 143, అంజనేయ స్వామి గుడి పక్కన, ఇబ్రహీంపట్నం, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521456, శ్రీమతి రమణి రత్నం కుమారి S/o రమణి శివాజీ, ఇ.నం.24 143, అంజనేయ స్వామి గుడి పక్కన, ఇబ్రహీంపట్నం, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521456, M/s R. శివాజీ ఉడ్ వర్క్స్ రమణి శివాజీచే యాజమాన్యం, ఇ.నం.24 143, అంజనేయ స్వామి గుడి పక్కన, ఇబ్రహీంపట్నం, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521456, అందరూ వద్ద అందుబాటులో: ఫ్లాట్ నం. FF-4, నాల్గవ అంతస్తు, ఇ.నం.21-51, SNK టవర్స్, ఇబ్రహీంపట్నం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521456. | 09.06.2025 | రూ.36,06,884.53/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల ఆరు వేల ఎనిమిది వందల ఎనభై నాలుగు & యాభై మూడు పైసలు మాత్రమే) 09.06.2025 నాటికి | 21.11.2025 (భౌతికంగా స్వాధీనం) | కృష్ణా జిల్లా యొక్క ఇబ్రహీంపట్నం S.R.O. పరిధిలో మరియు ఇబ్రహీంపట్నం మండలం, ఇబ్రహీంపట్నం గ్రామ మరియు గ్రామ పంచాయితీలో ఉన్న ఇ.నం.21-51 వద్ద, సర్వే నం.లు 91/... [illegible] ... ఫ్లాట్ నం.FF-4, SNK టవర్స్ ... 911.65 చ.గ. లేదా 762.257 చ.మీ. ... 45.585 చ.గ. లేదా 38.110 చ.మీ. ... "A" షెడ్యూల్: ... LP నం.10/2011 ... "B" షెడ్యూల్: [illegible] |
| HOU/VJWD /0618/548 362, B.O.: విజయవాడ | శ్రీ పెనుమూడి దీపక్ S/o పెనుమూడి సుభాష్ చంద్రబోస్ నివాసం 906 అపార్ట్‌మెంట్ P108, డెక్స్టర్ ఎవెన్యూ, సీటెల్ వాషింగ్టన్ DC, కింగ్ ల్యాండ్, వాషింగ్టన్ యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా-98034-వద్ద కూడా అందుబాటులో: ఇ.నం.32 20 4, బోయపాటి మాధవరావు వీధి, బందులదొడ్డి, మొగల్రాజపురం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్- 520010. వద్ద కూడా అందుబాటులో: 9901, ఈస్ట్ వేలీ రాంచ్ PKWY, STE 3008, ఇర్వింగ్, ఆస్టిన్, టెక్సాస్, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా-75035, శ్రీమతి బి. మేరీ కుమారి W/o పెనుమూడి దీపక్, ఇ.నం.32 20 4, బోయపాటి మాధవరావు వీధి, బందులదొడ్డి, మొగల్రాజపురం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్- 520010. ఇద్దరూ వద్ద అందుబాటులో: పెనుమూడి కేజిల్, 4వ అంతస్తు, కానూరు గ్రామం & గ్రామ పంచాయితీ, కృష్ణా జిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-506170. | 15.07.2025 | రూ.45,94,429.93/- (రూపాయలు నలభై ఐదు లక్షల తొంభై నాలుగు వేల నాలుగు వందల ఇరవై తొమ్మిది & తొంభై మూడు పైసలు మాత్రమే) 11.07.2025 నాటికి | 21.11.2025 (సింబాలిక్‌గా స్వాధీనం) | షెడ్యూల్ A కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ యొక్క కార్యాలయం, పటమట, సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, పెనమలూరు మండలం, కానూరు గ్రామ పంచాయితీ ... ఆర్.ఎస్.నం.152/2, ... 2935.5 చ.గ. ... 2454.37 చ.మీ. ... 61.275 చ.గ. లేదా 51.23 చ.మీ. ... ఫ్లాట్ నం.502 ... CRDA ... 01.08.2016 ... B/APO/329/2015 ... 100 చ.అ. ... 360 చ.అ. ... 1290.0 చ.అ. [illegible] |
| HOU/VJWD /1118/608 384, B.O.: విజయవాడ | శ్రీ రాయపల్లి వెంకట భాస్కరరావు S/o సత్యనారాయణ, ఇ.నం.11 337 2 డాన్ బోస్కో స్కూల్ దగ్గర, శ్రీనగర్ కాలనీ, మంగళగిరి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522503. వద్ద కూడా అందుబాటులో: 4వ అంతస్తు, సాలిటైర్ ప్లాజా, ఉమేష్ ఆసుపత్రి పక్కన, అమీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-509325. శ్రీమతి కామేశ్వరి రాయపల్లి లక్ష్మి W/o రాయపల్లి వెంకట భాస్కరరావు, ఇ.నం.11 337 2 డాన్ బోస్కో స్కూల్ దగ్గర, శ్రీనగర్ కాలనీ, మంగళగిరి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522503. అందరూ అందుబాటులో వద్ద: పద్మావతి ఎన్‌క్లేవ్, 3వ అంతస్తు, ఇ.నం.19 7 10, రాజరాజేశ్వరీ పేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520015. | 14.02.2025 | రూ.31,61,511.25/- (రూపాయలు ముప్పై ఒక్క లక్షల అరవై ఒక్క వేల ఐదు వందల పదకొండు & ఇరవై ఐదు పైసలు మాత్రమే) 14.02.2025 నాటికి | 21.11.2025 (సింబాలిక్‌గా స్వాధీనం) | కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా సబ్-రిజిస్ట్రార్, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, ... RS నం.74/2 ... 2394 చ.గ. లేదా 2001.69 చ.మీ. ... 39.9 చ.గ. లేదా 33.36 చ.మీ. ... పద్మావతి ఎన్‌క్లేవ్ ... ఫ్లాట్ నం.402 ... ఫ్లాట్ నం.401 ... 610 చ.అ. ... 150 చ.అ. ... 100 చ.అ. కార్ పార్కింగ్ ఏరియాతోసహా. [illegible] |

ప్రదేశం:- విజయవాడ, తేది:- 21.11.2025 సం/- అధీకృత అధికారి, (M/s PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)


## అయిదు బిసి కులాల సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్లకు ఛైర్మన్ల నియామకం

**విజయవాడ,నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** అయిదు బీసీ కులాల సంక్షేమ, అభివృద్ధి కార్పోరేషన్లుకు ఛైర్మన్లును నియమిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.బిసి సంక్షేమ శాఖ ఎక్స్‌అఫిషీమో కార్యదర్శి ఈ ఉత్తర్వులు జారీ చేసారు. భట్రాజు సంక్షేమాభివృద్ధి కార్పోరేషన్ ఛైర్మన్‌గా వెంకటేశ్వరరాజు, పెరిక సంక్షేమాభివృద్ధి కార్పోరేషన్ ఛైర్మన్‌గా వీరభద్రరావు,షేక్ సంక్షేమాభివృద్ధి కార్పోరేషన్ ఛైర్మన్‌గా షేక్ ముక్తార్, కుర్ని- కరికాల భక్తుల సంక్షేమాభివృద్ధి కార్పోరేషన్ ఛైర్మన్‌గా మినప్ప, రెడ్డిక సంక్షేమాభివృద్ధి కార్పోరేషన్ ఛైర్మన్‌గా శంకర్‌రెడ్డిని నియమించినట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

వీరు ఈ పదవుల్లో రెండేళ్ళపాటు కొనసాగుతారని వెల్లడించింది.

వార్త

ధైర్యంతో అన్ని సమస్యల్ని పరిష్కరించుకోవచ్చు. కనుక ఎట్టి పరిస్థితుల్లోనూ ధైర్యాన్ని కోల్పోరాదు.

-రోజర్

# 'తైల' సంస్కారం!

కారణాలేవైనా భారత్ మాత్రం అమెరికా 'తైల' సంస్కారానికి సై అనక తప్పలేదు. అంతర్జాతీయ వాణిజ్యంలో ఎవరు తక్కువ ధర ఆఫర్ చేస్తే వారితోటే వాణిజ్య సంబంధాలు మెరుగుపరుచుకుంటారు. వారి మధ్య జరిగే వాణిజ్య ఒప్పందం సజావుగా సాగేలా చూసుకుంటారు. ఏ మాత్రం బెడిసి కొట్టినా సంక్షోభం ఎదుర్కోవాల్సి వస్తుంది. రష్యా నుంచి భారత్ చమురు కొంటోందంటే అది మనకు లాభసాటి కనుకనే. అలాంటి చమురు దిగుమతుల విషయంలో అమెరికా హెచ్చరికలను తొలుత భారత్ పట్టించుకోలేదు. ససేమిరా! అంది. అయినా పట్టు వదలని విక్రమార్కుని వలె అమెరికా అధ్యక్షుడు పదేపదే 'రష్యా చమురు' భారత్‌కు రాకుండా చేయడంలో ఒక విధంగా చెప్పాలంటే భారత్‌ను మెస్మరైజ్ చేశారు. ఎంతకూ వినకపోయేసరికి ట్రంప్ దృష్టి రష్యా చమురు సంస్థలపై ఆంక్షల వైపు మళ్లించింది. 'రష్యా చమురు' నిలిపివేత ప్రతిపాదన అమెరికాదే కానీ ముందెన్నడూ నోరు విప్పని భారత్ 'రష్యా చమురు' దిగుమతులను తగ్గించేసింది. అమెరికా చమురు సంస్థలతో జత కట్టింది. పైకి చెప్పుకోకపోయినా చమురు దిగుమతుల్లో మార్పులు జరిగిపోయాయి. రష్యా ప్రధాన చమురు సంస్థలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆంక్షలు విధించిన నేపథ్యంలోనే రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలు పలు ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించాయి. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఉక్రెయిన్ మీద యుద్ధాన్ని ఆపకపోవడం, తన మధ్యవర్తిత్వాన్ని అవమానించడంతో ట్రంప్‌కు పుతిన్ మీద ఉన్న కోపం అంతా ఇంతా కాదు. అందుకేనేమో చమురు రవాణా చేసే సూపర్ ట్యాంకర్ల చార్జీలు అమాంతం పెంచుతున్నాట్లు వాటి యాజమాన్యం ప్రకటించినట్లు అవే ఇప్పుడు అమలులో ఉన్నాయని అంతర్జాతీయ మీడియా సంస్థ కథనాలు పేర్కొంటున్నాయి. ఈ ధరలు అయిదు రెట్లు అధికంగా ఉన్నాయి. అయినా మింగలేక కక్కలేని పరిస్థితి భారత్‌ది. ఈ ఆంక్షలు నవంబరు 21 నుంచే అమల్లోకి తెచ్చారు. రష్యాలోని రాస్‌వెస్ట్, లుకాయిల్‌లనే చమురు సంస్థలపై ట్రంప్ ఆంక్షలు బాగా పనిచేశాయి. చమురు రవాణా చార్జీల పెంపు చమురు దిగుమతుల మీదపడింది. ఆయా సంస్థల నుంచి చమురు కొనుగోళ్లు జరుపుతున్న భారత్, చైనా రిఫైనరీలు కాస్తంత అప్రమత్తమయ్యాయి. ఆ ఖర్చులు భరించలేక రష్యా చమురు దిగుమతులను భారత్ తగ్గించుకొంది. పరోక్షంగా రష్యా చమురుకు భారత్ మంగళం పాడినట్లే! ఇదే సమయంలో భారత్ తదితర మధ్య ప్రాచ్య దేశాలు అమెరికా ఉత్పత్తిదారుల నుంచి చమురు కొనుగోళ్లకు భారత్, చైనాలు ఉత్సుకత చూపుతున్నాయి. మధ్య ప్రాచ్యం నుంచి చైనాకు 2 మిలియన్ బ్యారెళ్ల చమురు రవాణా ధర 576 శాతం పెరిగింది. భారత్‌కు కూడా రవాణా ధర పెరుగుతోంది. ఈ నేపథ్యంలోనే ఐదేళ్ల తర్వాత ఈ ధర ఐదు రెట్లు పెరిగినట్లు అంచనా. ఈ యేడాది రష్యా నుంచి భారత్ ముడి చమురు దిగుమతులు రోజుకి సగటున 1.7 మిలియన్ బ్యారెళ్లగా ఉంది. కాగా డిసెంబరు, జనవరి నెలల్లో ఈ దిగుమతులుఎంతో కొంత తగ్గే అవకాశముంది. సమీప కాలంలో రోజుకు 4 లక్షల బ్యారెళ్లకు తగ్గిపోయే అవకాశముంది. రష్యా చమురు కొనుగోళ్లలో ఒక ట్రంప్‌కు తప్ప ఏ దేశానికి ఎలాంటి అభ్యంతరం లేదు. ముందుగా రష్యా ఇంధన సరఫరా వ్యవస్థపై ఉక్రెయిన్ డ్రోన్‌ల దాడి ప్రధానంగా చర్చించుకోవాలి. దాంతో డ్రోన్‌ల దాడితో రష్యాలో చమురు కొరత ఏర్పడింది. దాదాపు 5వ వంతుకు చమురు శుద్ధిసామర్థ్యం పడిపోయింది. ఈ యేడాది చివర వరకు ఆంక్షలు కొనసాగుతాయని భావించిన రష్యా తాము సరిపడ చమురు నిల్వలు సమకూర్చుకునేంతవరకు ఇంధన ఎగుమతులను నిలిపివేసింది. సరఫరా వ్యవస్థలో అంతరాయాలు కలగడంతో కొన్ని చమురు శుద్ధి కర్మాగారాలను మూసివేసేందుకు నిర్ణయించింది. రష్యా నుంచి ముడి చమురు దిగుమతి చేసుకుంటున్నారన్న ఒకే ఒక కారణం చేతభారత్‌పై అమెరికా 25 శాతం ప్రతీకార సుంకాలు విధించింది. అంతకు ముందు కూడా 25 శాతం వడ్డన. కాగా ఇదే సందర్భంలో వెనెజువెలా, ఇరాన్‌ల నుంచి చమురు దిగుమతి చేసుకునేందుకు అనుమతినివ్వాలని భారత్ అమెరికాను కోరింది. భారత్ పెద్ద ఎత్తున రష్యా చమురు దిగుమతి చేసినందునే వాటిని శుద్ధి చేసి ఇతరత్రా అమ్ముకోవడంలో భారత్‌కు ఆర్థిక లబ్ధి చేకూరుతోంది. అమెరికాకు మనపై ఇదే అక్కసు. ఇతర దేశాలు కూడా చమురు తక్కువ ధరకే అందిస్తున్నందున ప్రస్తుత పరిస్థితులలో భారత్‌కు ఎవరి దగ్గర కొన్నామంచిదే. కానీ అంతర్జాతీయ సమాజం, అగ్రరాజ్యాధిపతి ఆదేశాల నుంచి భారత్ నవ్వులపాలుచేసుకోకుండా వ్యవహరించాల్సి ఉంది. ముడిచమురు అవసరాల్లో 7.9శాతం రష్యా నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. రష్యా చమురును పూర్తిగా ఆపేస్తే భారత్ ఇంధన బిల్లు 9 బిలియన్ డాలర్ల మేర భారమవుతుందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. 2026-27లో 11.7 బిలియన్ డాలర్లకు చేరుతుంది. ఇంత సంక్లిష్ట పరిస్థితులనెదుర్కొంటూ కూడా తాజాగా భారత్‌కు రష్యా ప్రభుత్వం భారీ తగ్గింపు ఇచ్చింది. పోటాపోటీగా ఎగుమతుల వ్యూహ ప్రతివ్యూహాలు నడుస్తున్నాయి. రష్యా అయినా, అమెరికా అనుకూల చమురు దేశాలైనా, వెనెజువలా వంటి ఇతర చమురు బావులున్న దేశాలైనా భారత్‌కు సరసమైన ధరకు చమురు సరఫరా చేయగల్గుతున్నాయి. అదే యుద్ధం సద్దుమణిగితే కూడా ఇదే ధరలకు దిగుమతి ఎగుమతులు జరుగుతాయా అన్నది దైవాధీనమే!

కల్లోలంగా ఉన్న కొలనులో నిశ్చలమైన ప్రతిబింబం కనబడదు. అలాగే నిలకడలేని మనసులో శాంతి నిలబడదు.



కె. స్టాన్ స్లావిస్కి

ఘర్షణల వల్ల శక్తి వృథా అవుతుంది. హెచ్చుతగ్గులు వస్తాయి. ఆందోళనలు చెలరేగుతాయి. అశాంతి కలుగుతుంది.



ఐ.జాన్సన్

## ప్రజావాక్కు



### మార్గదర్శకాలు కావాలి

దేశ ప్రజాస్వామ్యవ్యవస్థకు మూలస్తంభంభారత రాజ్యాంగం. ఇది పౌరుల హక్కులను రక్షించడంతో పాటు, సమాజం సక్రమంగా నడవడానికి అవసరమైన బాధ్యతలను కూడా నిర్వచిస్తుంది. రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి రావడం ద్వారా భారతదేశం ప్రజాస్వామ్య గణరాజ్యంగా ప్రపంచంలో ప్రత్యేకస్థానం పొందింది. రాజ్యాంగం అందించిన మౌలిక హక్కులు ప్రతి పౌరుడి వ్యక్తిత్వ వికాసానికి పునాది. వాటిలో మాటస్వేచ్ఛ, వ్యక్తిగత స్వేచ్ఛ, సమానత్వం, విద్య, మతాచారాల స్వేచ్ఛ, దోపిడీ నుండి రక్షణ వంటి హక్కులు సమాజాన్ని న్యాయ పథంలో నడిపించే శక్తులుగా నిలుస్తాయి. ఈహక్కులు పౌరులకు నిగర్వణ లేకుండా ఆలోచించే, అభివ్యక్తి చేసే స్వేచ్ఛను ఇస్తాయి. ఇవే ప్రజాస్వామ్యం సజీవంగా ఉండడానికిప్రధాన కారణం. అయితే హక్కులు ఎంత ముఖ్యమో, బాధ్యతలు అంతే ప్రాముఖ్యం కలిగినవి.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### వికలాంగులకు ఉచిత బస్‌పాస్ ఇవ్వాలి

తెలంగాణ రాష్ట్రంలోని బస్సులలో మహిళలకు ఆధార్ కార్డుతో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లుగానే వికలాంగులకు కూడా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వలన చాలా మేలు జరుగుతుంది. వికలాంగులకు కూడా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినట్లయితే ప్రయాణపరంగా ఎంతో మేలు కలుగుతుంది. ప్రస్తుతం వికలాంగుల మహిళలు ఉచిత ప్రయాణం చేస్తున్నారు. పురుష వికలాంగులు వివిధ పనుల నిమిత్తం వివిధ ప్రాంతాలకు ప్రయాణం చేయడం సులువు అవుతుంది.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### ప్రజాస్వామ్యం అంధకారంలోకి

భారతదేశంలో ప్రజాస్వామ్యం అంధకారంలోకి వెళుతుంది. ప్రజలపై రాజకీయ శక్తుల అఘాయిత్యాలు అధికమై ప్రజలు స్వేచ్ఛగా స్వతంత్రంగా నివసించలేక తీవ్ర వేదనలకు గురిఅవుతున్నారు. దేశంలోవ్యవస్థలు చట్టాలు కూడా నేరస్తులకురాజకీయశక్తులకు అనుకూలంగా వత్తాసు పలుకుతూ ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్నాయి. ప్రజలు శాంతియుతంగా స్వేచ్ఛగా బతికిననాడే ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకోవచ్చు.

- డి చాంద్ బాషా, కర్నూలు

### కల్తీ నూనె విక్రయాల జోరు

వంట నూనెల ధరలు విపరీతంగా పెరిగిపోతుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్నిజిల్లాలలో కల్తీనూనె విక్రయాలు జోరుగా సాగుతున్నాయనే ఆరోపణలు వినవస్తున్నాయి. కొంతమంది వ్యాపారులు కల్తీనూనె విక్రయిస్తున్నారు. అధికారులు మొక్కుబడిగా తనిఖీలు నిర్వహించి వెళ్తున్నారే తప్ప కల్తీ నూనె విక్రయాలను అరికట్టలేకపోతున్నారనే విమర్శలు ఉన్నాయి. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, వివిధ ప్రాంతాలనుంచి డ్రమ్ములు, క్యాన్లలో నూనెను వివిధ ప్రాంతాలకు తరలించి విక్రయిస్తున్నారు. అలాగే లూజు నూనెపేరుతో విక్రయిస్తున్నారు. కొన్ని ప్రాంతాలో గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని కొంతమంది వ్యాపారులు నకిలీనూనెను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. నాణ్యమైన నూనెనా, కల్తీనూనెనా తెలియని అయోమయ పరిస్థితి ఏర్పడిందని వినియోగదారులు వాపోతున్నారు.

- కామిడి సతీశ్ రెడ్డి, భూపాలపల్లి జిల్లా

### భద్రతా సహకారం

ఆపరేషన్ సింధూర్ విజయానికి మూలం భారత రక్షణ వ్యవస్థలో పెరిగిన స్వదేశీ సామర్థ్యం. ఒకప్పుడు ఇతర దేశాల ఆయుధాలు, అనుమతులు, సరఫరాలపై ఆధారపడినభారత్, ఇప్పుడు స్వయంగా అభివృద్ధి చేసుకున్నహెలికాప్టర్లు, సమాచార పరికరాలు, రక్షణ సాధనాలతో వేగంగానిర్ణయాలు తీసుకునే స్థాయికి చేరుకుంది. ఈస్వావలంబన వల్లే ఆపరేషన్‌లో ఎలాంటి అంతరాయం లేకుండాస్పష్టతతో, ధైర్యంతో చర్యలు చేపట్టగలిగారు. విదేశాంగ శాఖపాత్ర కూడా ఎంతో ముఖ్యమైనది. శత్రుదాడుల మధ్యం చిక్కుకున్న పౌరులను కాపాడడం కేవలం సైనిక శక్తితో సాధ్యంకాదు. భౌగోళిక అవగాహన, ఇతర దేశాలతో సమన్వయం, స్థానిక అధికారులతో నిరంతరచర్చలు, భద్రతా సహకారం రక్షణ చర్యను సజావుగా నడిపించేందుకు అవసరం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### సేంద్రియ ఎరువులే శరణ్యం

అమెరికా ఆధిపత్య ధోరణి ప్రదర్శిస్తూ నైతికంగా ఓడిపోతోంది. అమెరికాలోదాదాపు20శాతం సాగుఅయ్యే బీటీ మొక్కజొన్నను మన నెత్తిన దిగుమతుల పేరిట రుద్దాలి అని చూస్తున్నారు. మన దేశంలో మొక్కజోన్న ఎక్కువగా పండే మహారాష్ట్ర, కర్ణాటక, వంటి రాష్ట్రాలు రైతుల నెత్తిన భారీ పిడుగు పడనుంది. మరి అమెరికాకు సందు ఇస్తే మరిన్ని దిగుమతులు మన నెత్తిన పెట్టె అవకాశం ఉంది. కాబట్టి భారత్ ఇప్పుడే జాగ్రత్త పడాలి.

- భారత అవినాష్, జనగామ

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# విద్యతోపాటు క్రీడా స్ఫూర్తి అవసరమే

*తెలుగు రాష్ట్రాల్లో కూడా ప్రభుత్వాలు క్రీడలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రానికి చెందిన అంతర్జాతీయ క్రికెట్ క్రీడాకారునికి పోలీస్ శాఖ ఉద్యోగంలో అత్యున్నతమైన హోదా కలిగిన ప్రభుత్వ ఉద్యోగాన్ని కల్పించింది. రాజకీయంగా మాజీ క్రికెటర్ కెప్టెన్‌కు స్వతహాగా ఎమ్మెల్సీతోపాటు మంత్రి పదవి ఇవ్వడం కూడా క్రీడాకారుల ఔన్నత్యాన్ని పెంచే విధంగా ఉండడమే కాకుండా ప్రభుత్వాలు క్రీడలపై అందిస్తున్న ప్రోత్సహం క్రీడల పట్ల క్రీడాకారులకు ఆసక్తి పెరిగేందుకు ఆస్కారం ఉంటుందేమో. ఏది ఏమైనా ఆధునిక సాంకేతిక నాగరిక ప్రపంచంలో భావితరాలకు వివిధ క్రీడలపై అవగాహనతో పాటు క్రీడాకారులకు మరింత ఆదరణ పెరగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.*

దాడిశెట్టి శ్యామ్ కుమార్

క్రీడలు శారీరక పెరుగుదలకు మనోవికాసానికి ఉల్లాసానికి ఉత్సాహానికి ప్రతిరూపంగా నిలుస్తున్నాయి. పూర్వకాలం నుండే బోధన అభ్యసనతోపాటు ఆటల పోటీలు నిర్విరామంగా కొనసాగుతూ వస్తున్నాయి. అయినప్పటికీ క్రీడల్లో రాణించడం వల్ల ఎలాంటి ప్రయో జనాలు ఉంటాయో అనే సంశయం చాలామందిలో లేక పోలేదు. ఆటల్లో రాణించే వారికి చదువుల్లో ఎంతో కొంత ఇబ్బంది ఉంటుందనే భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేసేవారు లేకపోలేదు. ఆటల వల్ల వచ్చే ప్రయోజనాల కన్నా చదువులపై శ్రద్ధ వహిస్తే ఎక్కువగా ఉపాధి అవకాశాలు ఉంటాయనే అపోహలు ఉన్నవారు క్రీడలో పాల్గొనడానికి వెనుకంజ వేస్తున్నారు కానీ ఆటలు వీక్షించడానికి ఆసక్తి కనబరిచే వారే అధికంగా ఉండడం విశేషం. దేశంలో అన్ని రకాల క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు అభిమానులు అధికంగానే ఉంటున్నారు. ఆధునిక సాంకేతిక నాగరిక ప్రపంచంలో వివిధ క్రీడలకు మరింత ఆదరణ పెరగాల్సిన అవసరం ఉంది. చదివే పరమార్థం అనుకునే వారు ఆటల పట్ల ఆసక్తి చూపడం అనేది చాలా తక్కువే అయినా, చదువుతూ కూడా జాతీయ అంతర్జాతీయ క్రీడా పోటీల్లో గొప్పగా రాణించిన వ్యక్తులు దేశంలో లేకపోలేదు. ప్రతిభగల క్రీడా శిక్షకుల మార్గదర్శకత్వంతో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వివిధ క్రీడాంశాల్లో అనేక మంది ఉత్తమ క్రీడాకారులుగా ఎదిగి దేశానికి కీర్తిని తీసుకువస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్న క్రీడాకారులు దేశంలోనూ రాష్ట్రంలోనూ అనేక మంది ఉన్నారు. అలాంటి వారికి ప్రభుత్వాలు అత్యుత్తమ పురస్కారాలతో సత్కరించడంతోపాటు ప్రభుత్వ శాఖల్లో గౌరవప్రదమైన ఉద్యోగాలను కల్పిస్తుండడం విశేషం. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పలు క్రీడాంశాల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన వారి కోసం పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్ కింద ప్రభుత్వ సంస్థల్లో కూడా ప్రత్యేకంగా స్పోర్ట్స్ రిజర్వేషన్ కింద ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ అవుతున్నాయి. అంతే కాకుండా రాష్ట్రాలలో అత్యున్నతమైన ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో ఆయా రాష్ట్రాలకు అనుగుణంగా స్పోర్ట్స్ రిజర్వేషన్ శాతం ఉంటుంది. నేషనల్ స్పోర్ట్స్ అథా రిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఒలంపిక్స్ నుండి మొదలుకొని ఆసియా క్రీడలు జాతీయ అంతర్జాతీయ క్రీడల్లో క్రీడాకారులు పాల్గొనే విధంగా ప్రోత్సహిస్తూ ప్రోత్సాహకాలు అందిస్తున్నాయి. రాష్ట్రస్థాయిలో స్పోర్ట్స్ అథారిటీక్రీడాకారుల సంక్షేమానికి అభివృద్ధికి చేయూత ఇస్తూ వివిధ క్రీడాంశాల్లో క్రీడాకారులు నైపుణ్యాన్ని వెలికి తీసే విధంగా కృషి చేస్తున్నాయి. అంతర్జాతీయ జాతీయ క్రీడాకారులను తయారు చేయడానికి ఆటల్లో అనుభవజ్ఞులైన వారితో శిక్షణను అందిస్తున్నాయి. అంతర్జాతీయ క్రీడల్లో క్రీడాకారుల సామ ర్థ్యాలు దేశంఉనికిని ప్రపంచవ్యాప్తం చేస్తాయి. దేశంలో చాలా వరకు అథ్లెటిక్స్ సాంప్రదాయ క్రీడలు కబడ్డీ, కోకో, బ్యా డ్మింటన్



లాంటి వాటితో పాటు ప్రజాదరణ పొందిన హాకీ, క్రికెట్ ఫుట్బాల్ లాంటిఆటల్లో అత్యున్నత స్థాయిలో ప్రతిభ కనబరిచే క్రీడాకారులను తయారు చేసే విధంగా ప్రత్యేక స్పోర్ట్స్ స్కూల్స్‌తో పాటు జాతీయ అంతర్జాతీయ ఆటలకుకేంద్రంగా దేశంలోని అనేక రాష్ట్రాల్లో క్రీడా ప్రాంగణాలు వేదికగా ఉంటున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కూడా అత్యధికంగా అనేక క్రీడాంశాల్లో నైపుణ్యాలను కనబరిచే క్రీడాకారులు లేకపోలేదు. భారత యోజన వ్యవ హారాల మంత్రిత్వ శాఖ వివిధక్రీడల్లో క్రీడాకారుల నైపుణ్య సామర్థ్యా న్ని మరింత పెంచేందుకు అవసరమైన శిక్షణనుఇస్తూ జాతీయ అంతర్జాతీయ క్రీడల పోటీలకు క్రీడాకారులను సన్నద్ధం చేస్తుంది. అంతేకాకుండా ప్రభుత్వాలు వివిధ క్రీడా అంశాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అత్యుత్తమ పురస్కారాలుఅందిస్తున్నాయి. ఉన్నతమైన హోదా కలిగిటువంటి ఉద్యోగాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పోర్ట్స్ రిజర్వేషన్ కింద భర్తీ చేస్తున్నాయి. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాల స్థాయిలోనే క్రీడా వ్యవస్థను అభివృద్ధి పరిచే విధంగా విద్యార్థులు వివిధ రకాల ఆటలపట్ల ఆసక్తి చూపేందుకు కావాల్సిన మౌలిక సదుపాయాలు విశాలమైన ఆట స్థలాలతోపాటు పాఠశాలల్లో ఫిజికల్ డైరెక్టర్లను నియ మించడం జరుగుతుంది. కావలసిన క్రీడా సామాగ్రిని కొనుగోలుకు ప్రత్యేక బడ్జెట్‌ని కేటాయిస్తుంటారు. పాఠశాల లో తరగతి గదికి పరిమితమే కాకుండా క్రీడలపట్ల ఆసక్తి ఉన్నవారికి కూడా మంచి భవిష్యత్తు ఉంటుందనే వాదనలువినిపిస్తున్నా చదువులతో పాటు క్రీడలపై విద్యార్థులకుఆసక్తి పెంచడమే కాకుండా అత్యుత్తమ క్రీడాకారులను రూపొందిం చే విధంగా ప్రభుత్వాలు క్రీడలకొరకు ప్రత్యేకమైన బడ్జెట్‌ని కేటాయిస్తూ స్పోర్ట్స్‌కు అత్యంత ప్రాధాన్యతను ఇస్తుండడం విశేషం. రాష్ట్రస్థాయిలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ఉపాధి అవకాశాలకు కొదవలేదు. బ్యాంకింగ్ రంగం, ఎయిర్ ఫోర్స్, రైల్వేలు, పోలీస్ శాఖ, ఆర్మీ తదితర కేంద్ర రాష్ట్రప్రభుత్వ ఉద్యోగాల్లో స్పోర్ట్స్ రిజర్వేషన్ కింద ప్రభుత్వాలు ఉపాధి అవకాశాలు క్రీడాకారులకు ప్రత్యేకంగా కల్పిస్తున్నాయి. క్రీడలు పురాతన కాలం నుండి ప్రత్యేక ఆదరణ పొందుతున్నాయి. జాతీయ అంతర్జాతీయంగా దేశభక్తిని ప్రతిబింబించేలా చేయడమే కాకుండా దేశ సమైక్యత, జాతీయ వాదాన్ని బలపరుస్తున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో ప్రజాదారణ పొందిన క్రీడాకారులకు కేంద్ర రాష్ట్రప్రభుత్వాల్లో వివిధశాఖల్లోఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉండటం ఒక ఎత్తు అయితే దేశంలో క్షేత్రస్థాయిలో కొన్నిసార్లు అనుకోనిరీతిలో చట్టసభల్లో కూడా అవకాశాలు వెతుక్కుంటూ వస్తుండడం విశే షం. తెలుగు రాష్ట్రాల్లో కూడా ప్రభుత్వాలు క్రీడలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రానికి చెందిన అంతర్జాతీయ క్రికెట్ క్రీడాకారునికి పోలీస్ శాఖ ఉద్యోగంలో అత్యున్నత మైన హోదా కలిగిన ప్రభుత్వ ఉద్యోగాన్ని కల్పించింది. రాజకీయంగా మాజీ క్రికెటర్‌కెప్టెన్‌కు స్వతహాగా ఎమ్మెల్సీతోపాటు మంత్రి పదవి ఇవ్వడం కూడా క్రీడాకారుల ఔన్నత్యాన్ని పెంచేవిధంగా ఉండడమే కాకుండా ప్రభుత్వాలు క్రీడలపై అందిస్తున్న ప్రోత్సహం క్రీడల పట్ల క్రీడాకారులకు ఆసక్తి పెరిగేందుకు ఆస్కారం ఉంటుందేమో. ఏదిఏమైనా ఆధునిక సాంకేతిక నాగరిక ప్రపంచంలో భావి తరాలకువివిధ క్రీడలపై అవగాహనతో పాటు క్రీడాకారులకు మరింత ఆదరణ పెరగాల్సిన ఆవశ్యకత ఎంతైనాఉంది. ●

# ప్రాణాలతో చెలగాటమాడుతున్న మెడికల్ మాఫియా!

మహమ్మద్ ఆరిఫ్

వైద్యం వ్యాపారం కాకూడదు. అది మానవ సంక్షేమానికి పునాది కావాలి. ప్రతి మెడిసిన్ మనిషి కోసం తయారు కావాలి. కానీ మనుషులను బలితీసుకోవద్దు. మెడికల్ ఎథిక్స్‌లో భాగంగా ప్రముఖ అంతర్జాతీయ వైద్య నిపుణులు చేసే వ్యాఖ్యలివి. కానీ ప్రపంచవ్యాప్తంగా దీనికి పూర్తి విరుద్ధంగా జరుగుతున్నది. ప్రతి దేశంలోనూ ఇలాంటి పరిస్థితే కనిపిస్తున్నది. ఇటీవల కరీంనగర్‌లో వెలుగుచూసిన ఘటన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలను తీవ్ర ఆందోళనలోకి నెట్టింది. వైద్య శిబిరాల పేరుతో మెడికల్ క్లినికల్ ట్రయల్స్ మాఫియా అమాయకులను టార్గెట్‌గా చేసుకొని ప్రయోగాలు చేస్తూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతుండడం ఆందోళనకు గురిచేస్తున్నది. ఇలాంటి వాటిని నియంత్రించడంలో డీసీజీఐ వంటి సంస్థలు విఫలమవుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఏదైనా ఔషధానికి సంబంధించి ట్రయల్స్‌ను ముందుగా జంతువులపై చేస్తారు. అక్కడ సక్సెస్ అయితే ఆ తర్వాత తగిన పరిహార హామీతో, రోగి అంగీకారాన్ని తీసుకొని కఠిన నిబంధనలను అనుసరించి మనుషులపై చేస్తారు. అయితే అలాంటిదేమీ చేయకుండానే వైద్యశిబిరాలు, ఆర్థిక సాయం వంటి వాటితో మెడికల్ మాఫియా పేదలను టార్గెట్‌గా చేసుకొని డైరెక్ట్‌గా మనుషులపైనే ఔషధ ప్రయోగాలను అక్రమంగా, రహస్యంగా చేస్తున్నట్టు తెలుస్తున్నది. గతంలో కరీంనగర్‌లోని కొత్తపల్లికి చెందిన కొందరు యువకులు ఔషధ ప్రయోగాల్లో పాల్గొని తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అందులో ఒకరు మతిస్థిమితం కోల్పోయినట్టు అతడి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈఅంశం 2017లో సంచలనం సృష్టించింది. తాజాగా కూడా ఓ వ్యక్తి తనపై ఔషధ ప్రయోగాలు చేశారని పోలీసులను ఆశ్రయించడం చర్చనీయాంశంగా మారింది. అయితే వెలుగులోకి రాని ఘటనలు ఎన్నో ఉంటాయనే చర్చ ఉన్నది. క్లినికల్ ట్రయల్స్ ద్వారా ఔషధాలు, టీకాలు కనుగొనడం మానవాళికి మేలు చేసినా, నైతిక నియమాలు పాటించకుండా చేసిన ప్రయోగాలుఎంతో ప్రాణనష్టాన్ని, వైకల్యాలను మిగిల్చాయి. 2006లో లండన్‌లో ఆరుగురు ఆరోగ్యకరమైన వాలంటీర్లకు యాంటీబాడీ




డ్రగ్ ఇచ్చిన కొన్ని నిమిషాల్లోనే వారి రోగనిరోధక వ్యవస్థ నాశనం అయింది. వీరంతా బతికినా, తీవ్రమైన శారీరక వైకల్యం, అవయవాల వైఫల్యానికి గురయ్యారు. 2016లో ఫ్రాన్స్‌లో జరిగిన న్యూరో డిసార్డర్ డ్రగ్ ట్రయల్‌లో ఆరుగురు వాలంటీర్లలో ఒకరు మరణించగా, మిగిలిన ఐదుగురు మెదడు సంబంధిత రోగాలకు గురయ్యారు. ఇలా ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడాది వేలాది మంది మరణిస్తూనే ఉన్నారు. భారతదేశం గ్లోబల్ క్లినికల్ ట్రయల్స్ రాజధానిగా మారుతున్నదనే ఆందోళన వ్యక్తమవుతున్నది. తక్కువఖర్చు, అధిక సంఖ్యలో పేద జనాభా, తగినంత అవగాహన లేమి దీనికి ప్రధాన కారణాలుగా చెబుతున్నారు. సెంట్రల్ డ్రగ్ స్టాండర్డ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సీడీఎస్ సీఓ) డేటా ప్రకారం 2021 నుంచి 2025 జులై వరకు దేశవ్యాప్తంగా 1,705 మంది క్లినికల్ ట్రయల్స్‌లో మరణించారు. ఇది రోజుకు ఒక మరణానికి సమానం. అంతేకాకుండా ఏడువేల మందికి పైగా తీవ్రఅస్వస్థతకు గురికాగా, చాలా మంది శాశ్వత వికలాంగులుగా మారారు. 2005 నుంచి 2012 మధ్యకాలంలో 2600 మందికిపైగా మరణించారు. సుమారు 12వేల మంది తీవ్రమైన దుష్ప్రభావాలకు గురయ్యారు. వీటిలో 80 మరణాలు, 500కు పైగా తీవ్ర దుష్ప్రభావాలు నేరుగా మనుషులపై ఔషధాలు ప్రయోగించడం కారణంగానే జరిగాయని తేలింది. 2005-2013 వరకు 2644 మంది మరణించగా, ఇందులో కేవలం17మందికి మాత్రమే పరిహారం అందింది. 2010లో గుజరాత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 24 వేల మంది బాలికలపై హెచ్‌పీవీ వ్యాక్సిన్ ట్రయల్స్ జరగ్గా ఏడుగురు మరణించడం తీవ్రవివాదాన్ని సృష్టించింది. తల్లిదండ్రుల నుంచి సమ్మతి లేకుండా, నైతిక నిబంధనలను ఉల్లంఘించారనే ఆరోపణలు వచ్చాయి. అక్రమ క్లినికల్ ట్రయల్స్ ప్రాణాలను బలి తీసుకోవడం, వైకల్యాలను మిగల్చడం మాత్రమే కాకుండా సమాజంపై తీవ్ర దుష్ప్రభావం చూపుతాయి. పేద, సాధారణ ప్రజలు వైద్యం చేయించుకోవడానికి కూడా భయపడే పరిస్థితి వస్తుంది. వైద్యులు, ఆస్పత్రులపై నమ్మకం పోతుంది. సరికొత్త ఔషధాలు, చికిత్సలు మానవాళికి అవసరం. కానీ వాటి కోసం చేసే ప్రయోగాలు నైతిక నియమాలు, మానవ హక్కుల పరిధిలోనే జరగాలి. అమాయకుల ప్రాణాలను పణంగా పెట్టి సంపాదించే లాభాల కంటే మానవత్వం, భద్రతకే అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. అక్రమాలకు పాల్పడే మెడికల్ మాఫియాను కఠినంగా శిక్షించడం, క్లినియర్ ట్రయల్స్ నియంత్రణను మరింత పటిష్టం చేయడం తక్షణ కర్తవ్యం. ●

# బీసీలపై కపట ప్రేమ ఇంకా ఎన్నాళ్లు?

డా. కావలి చెన్నయ్య

ఈ మధ్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థలు, విద్యా, ఉపాధి, ఉద్యోగాలలో ఇవ్వదలచిన 42 శాతం రిజర్వేషన్లను బీసీ వ్యతిరేకులు కోర్టు ద్వారా అడ్డుకున్నారు. రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్డ్‌లో చేర్చితే తప్ప ఈ రిజర్వేషన్లకు రక్షణ ఉండదు. 56 శాతం పైగా ఉన్న బీసీలకు 60 శాతం రిజర్వేషన్ కల్పించినప్పుడే సమన్యాయం జరుగుతుంది. ఎందుకంటే 8 శాతంగా ఉన్న సామాజిక ఉన్నత వర్గాల వారికి 10 శాతం ఇచ్చారుకాబట్టి. జనాభా దామాషా ప్రకారం వారి వారి జనాభాలకు అనుగుణంగా రిజర్వేషన్లు కల్పిస్తే సమాజంలో అందరికీ సమన్యాయం జరిగినట్లే. ఇప్పుడు ప్రభుత్వాన్ని నడిపిస్తున్న పార్టీ మేము బీసీలకు స్థానికసంస్థలలో 42శాతం సీట్లు ఇస్తామని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. అన్ని రాజకీయపార్టీలు నిజంగా బీసీలకు న్యాయం చేయాలంటే అందరూ కలిసి పార్లమెంటులో చట్ట సవరణ చేసి చట్ట సభలో కూడా బీసీలకు రిజర్వేషన్లు కల్పించినప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుంది. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నడిపిస్తున్న పార్టీ అది నాయకుడు తెలంగాణలో స్థానిక సంస్థలలో బీసీలకు కల్పిస్తామన్న 42 శాతం రిజర్వేషన్లను హైకోర్టు నిలిపి వేసినప్పుడు ఎందుకు పార్లమెంటులో ప్రస్తావించలేదు. దీనిని బీసీలు గమనించాలి. స్వతంత్ర భారతదేశ సామాజిక రాజకీయ ఆర్థిక పురోగాభివృద్ధిని పరిశీలిస్తే న్యాయం స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం అనే నాలుగు స్తంభాలు భారత రాజ్యాంగానికి మూలాధారం. అధికరణ 14,16 ప్రకారం ప్రతి పౌరుడికి సమాన అవకాశాలు కల్పించాలని భారత రాజ్యాంగంలో పొందుపరచబడింది. దేశ శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలను పరిశీలిస్తే సమానత్వం బోధించే ఏ వ్యవస్థలో కూడా సమానత్వం మచ్చుకైన కనిపించదు. నేటి లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్‌లను తెచ్చి సమస్త వ్యవస్థలను సామాజిక ఉన్నత వర్గాల చేతుల్లోకి తీసుకున్నారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎందుకంటే నేటివరకు ఉత్పత్తి కులాలకు ఉపాధి కరువవడం, ఆ ఉత్పత్తి వ్యవస్థలు ఉత్పత్తులు అన్నీ బడుగు బలహీన వర్గాలకు అందకుండా కొందరి చేతుల్లో గుత్తాధిపత్యానికి గురవుతున్నాయి. వివిధ రాష్ట్రాలలో కొన్ని కులాలు రాష్ట్ర బీసీ జాబితాలో ఉన్న కేంద్ర ఓబీసీ జాబితాలో మాత్రం లేవు అంటే వీరికి కేంద్ర ప్రభుత్వ విద్యా ఉద్యోగాలలోఓబీసీ రిజర్వేషన్లు వర్తించవు. అన్ని రాష్ట్రాలలో కలిపి సుమారుగా 3150 బీసీ కులాలు ఉంటే కేంద్ర జాబితాలో 2479 కులాలు మాత్రమే ఉన్నాయి. ఇక్కడ కేంద్రం లెక్కల ప్రకారం ఓబీసీలు 52శాతం కానీ రాష్ట్రాల లెక్కల ప్రకారం బీసీలు 56శాతం. దీనంతటి కారణం కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ లేకపోవడంగా భావించవచ్చు. రాజ్యమేలుతున్నది





ఉన్నత సామాజిక వర్గం కాబట్టి జనగణన చేయకుండానే 8 శాతం ఉన్న ఉన్నత సామాజిక వర్గాలవారికి 10శాతం రిజర్వేషన్లను ఈడబ్ల్యూఎస్ (ఎకనామికల్లి వీకర్ సెక్షన్స్) పేరు మీదుగా కేంద్రం ప్రత్యేకంగా 103వ రాజ్యాంగ సవరణ చేసి కల్పించారు. దేశ జనాభాలో 56శాతంకి పైగా ఉన్న బీసీలకు కేవలం 27శాతం మాత్రమే రిజర్వేషన్లు దక్కడం ఎంత అన్యాయం. బీసీలు రిజర్వేషన్లు పెంచమని అడిగితే ప్రతిభ పాడైపోతుందని మొత్తుకున్నారు. కానీ ఉన్నత సామాజిక వర్గాల వారి విషయానికొస్తే వారు రిజర్వేషన్ల కింద లబ్ధిపొందిన ప్రతిభ పాడుకాదు. ఇక ఉన్నత న్యాయస్థానాలలో ఉన్నది వారే కాబట్టి రిజర్వేషన్లు 50 దాటరాదని తీర్పునిచ్చుకున్నారు. ఈడబ్ల్యూస్ రిజర్వేషన్ల విషయానికి వస్తే మాత్రం ఏ న్యాయ పరిమితులు వర్తించవు. అందుకే ఉన్నత న్యాయస్థానాలలో కొలీజియం వ్యవస్థను ఎత్తివేసి బీసీలకు రిజర్వేషన్లు కల్పించినప్పుడు మాత్రమే బీసీలకు న్యాయం జరుగుతుంది. లేనియెడల ఉన్నత న్యాయస్థానాలలో బీసీల ప్రాతినిధ్యం శూన్యం. ఈడబ్ల్యూఎస్ పొందడానికి వర్తించే అర్హతలను పరిశీలిస్తే కుటుంబ ఆదాయం 8 లక్షల లోపుఉండాలి( అది ఎనిమిది లక్షల ఆదాయం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ ఎవరైనా ఇప్పటివరకు ఉన్న లెక్కల ప్రకారం ఆదాయపు పన్ను కట్టాల్సిందే), 5 ఎకరాల వరకు వ్యవసాయ భూమి ఉండవచ్చు. నివాస స్థలం మున్సిపాలిటీలలో 1000 అడుగుల వరకు ఉండవచ్చు, మునిసిపాలిటీ బయట ఉన్న నివాస స్థలం 200 గజాల వరకు ఉండవచ్చు. ఆస్తి పరిమితులు రాష్ట్రాలను బట్టి మారవచ్చు. కానీ ఎస్సీ, ఎస్టీ, బీసీలకు మాత్రం ఎట్టి పరిస్థితుల్లో ఈ కోటా కింద రిజర్వేషన్ సదుపాయాలు పొందడానికి వీలు లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో బీసీల కంటే తక్కువ మార్కులు వచ్చినా విద్యా, ఉద్యోగాలలో ఉన్నత సామాజిక వర్గాల వారికి మాత్రం ప్రాతినిధ్యం దక్కుతూనే ఉన్నది. పుడమి పైనున్న సమస్త సిరిసంపదలను సృష్టిస్తూ 80-90శాతం పైగా ఉన్న సబ్బండ వర్గాలకు సంబంధించిన అన్ని కులాలకు లేదా ఏకులానికి సరియైన కనీస ప్రాతినిధ్యం ఏ వ్యవస్థలో కూడాలేదు. అన్నీ ఉన్నత సామాజికవర్గాల చేతుల్లోనే బంధించబడ్డాయి. ఆర్థిక, ఉద్యోగ ఉపాధి, రాజకీయ, పారిశ్రామిక, సేవా లాంటి రంగాలు పూర్తిగా వారిగుప్పిట ఉన్నాయి. బీసీలకు తాత్కాలికంగా గొర్రెలు, బర్రెలు, చేపలు, పనిముట్లు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నాయి ప్రభుత్వాలు. ఫలితంగా బీసీల ప్రశ్నించే తత్వానికి పాతరేస్తున్నారు. ఎట్టి కష్టం ఎంత చేసినా వేసారి పోవడమే తప్ప ఒరిగిందేమీ లేదు. బీసీ నాయకులు, మేధావులు రాజ్యాధికారమే పరమావధిగా పనిచేసినప్పుడు కొండంత బీసీ బలగం అండగా నిలుస్తూ బీసీ వ్యతిరేకులు సృష్టించే గండాల సుడిగుండాల నుండి దాటిస్తారు. లభ్యమవుతున్న సమాచారం మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1956 నుంచి 2014 వరకు శాసన సభకు జరిగిన ఎన్నికల్లో సుమారు 1375 మంది ఎమ్మెల్యేలు అయితే అందులో రెడ్లు 658, కమ్మలు 549 కానీ రాష్ట్ర జనాభాలో బీసీలు 56 శాతంగా ఉండి 139కులాలు కలిగి కేవలం 498 మంది మాత్రమే! హైదరాబాద్ రాష్ట్రం, ప్రత్యేక ఆంధ్ర, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో బీసీని ముఖ్యమంత్రి కానివ్వలేదు. శాసనమండలి సభ్యుల, లోక్సభ సభ్యుల, రాజ్య సభ సభ్యుల విషయంలో బీసీల పరిస్థితి ఇంకా దారుణం. అందుకే బీసీలు మేలుకొని తమ హక్కులకై ఐకమత్యంగా అలుపెరగని పోరాటం చేయాలి. ●

# భారత రాజ్యాంగం వల్లే ప్రతి పౌరునికి సమాన హక్కులు : నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర

గుంటూరు కార్పొరేషన్, నవంబర్ 26 ( ప్రభాత వార్త ) : భారత రాజ్యాంగం వల్లే దేశంలోని ప్రతి పౌరునికి సమానమైన హక్కులు లభించాయని గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం అధికారకంగా ఆమోదించటం జరిగిందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో ముఖ్య పాత్ర పోషించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 జయంతి సందర్భంగా 2015 నుంచి నవంబర్ 26 ను రాజ్యాంగ దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని భావించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిల్లలకు భారత రాజ్యాంగం గురించి అవగాహన కల్పించేందుకు అమరావతిలో మాక్ అసెంబ్లీ నిర్వహిస్తున్నారన్నారు. చట్టసభల్లో నాయకులు ఈ విధమైన నిర్ణయాలు తీసుకుంటారో, ఏ విధంగా చర్చలు జరుపుతారని




తెలిసేలా అవగాహన కల్పిస్తున్నారు అన్నారు. భారత రాజ్యాంగం దేశంలో నివసించే ప్రతి ఒక్కరికి కుల మతాలకతీతంగా సమాన హక్కులు కల్పించిందన్నారు. కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం లాగానే 1949 నవంబర్ 26 న రాజ్యాంగాన్ని అధికారికంగా ఆమోదించిన సందర్భంగా నవంబర్ 26 న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. దేశ సమైక్యత, సమగ్రత, దేశభక్తిని చాటే ఇటువంటి కార్యక్రమాలు జరుపుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. ప్రపంచంలోనే భారత రాజ్యాంగం పెద్దదని, మన రాజ్యాంగం ప్రాముఖ్యత భావితరాలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎటువంటి తారతమ్యత లేకుండా ప్రతి ఒక్కరూ సోదరుభావంతో ఉండాలని కోరారు. అనంతరం ఎటువంటి విద్వేషాలు పెట్టుకోకుండా సోదర భావంతో ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ షేక్ సజీల, అదనపు కమిషనర్ చల్ల ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు, సిటీ ప్లానర్, సీఎం ఓహెచ్, మేనేజర్, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు... ఆస్తి పన్ను కలెక్షన్ పై చేస్తున్న సర్వేపై ఆకస్మిక తనిఖీ గుంటూరు నగరంలో సచివాలయాల వారీగా అన్ అసెస్మెంట్, అందరు అసెస్మెంట్ లపై వాటి సచివాలయాల కార్యదర్శులు నిర్వహిస్తున్న సర్వే తీరును పరిశీలించేందుకు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పాత గుంటూరు లోని 14వ సచివాలయ పరిధిలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. సర్వే పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## యూనివర్సిటీ అధ్యాపకులకు సిఏఎస్ ఇంటర్వ్యూలు నిర్వహించాలి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు26, ప్రభాతవార్త: ఏపిలో ఉన్న అన్ని యూనివర్సిటీలలో పనిచేస్తున్నఅధ్యాపకులకు కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ (సిఏఎస్) ఇంటర్వ్యూలు నిర్వహించాలని ఆంధ్రా, ఏఎన్‌యు ప్రొఫెసర్‌లు ఉన్నత విద్యామండలి కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం సిఏఎస్ ఇంటర్వ్యూలు నిర్వహించకపోవడం వల్ల వందలాది మంది అధ్యాపకులు తమ హక్కులైన పదోన్నతులు, సీనియారిటీ, ఆర్థిక ప్రయోజనాలు కోల్పోతున్నారని వివరించారు. జీఓ నెంబర్ జిఓఆర్‌టి. 535 ప్రకారం పదోన్నతి పొందిన




అర్హత తేదీ నుంచి మానిటరీ బెనిఫిట్స్ ఇవ్వాలని పేర్కొన్నారని గుర్తుచేశారు. వర్సిటీలకు బ్లాక్ గ్రాంట్ నిధులు పెంచాలని, జూన్‌నెలలో యూనివర్సిటీల్లో అడ్మిషన్ల ప్రక్రియ ముగిసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంలో ఆచార్య జాలది రవి, ఆచార్య పి.బ్రహ్మాజీరావు, ఆచార్య వి.రవికుమార్ ఉన్నారు.

## ప్రపంచ దేశాలకు మార్గదర్శిగా భారత రాజ్యాంగం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు26, ప్రభాతవార్త: భారత రాజ్యాంగం ప్రపంచ దేశాల అన్నింటికి కంటే గొప్పదని ఏపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.రామకృష్ణ ప్రసాద్ అన్నారు. బుధవారం వర్సిటీలోని డాక్టర్ అంబేడ్కర్ లీగల్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవంపై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తన ప్రసంగంలో రాజ్యాంగం అంటే ఒక గ్రంథం మాత్రమే కాదని అందులో దేశం మొత్తం శాఖలు, అధికారాలు, ఏమేమి చేయవచ్చో, ఏమి చేయకూడదో పొందుపర్చిన గ్రంథం అన్నారు. పార్లమెంట్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన ఏ పార్టీకైనా అత్యధిక బలమున్నంతమాత్రానా రాజ్యాంగాన్ని తన ఇష్టానుసారంగా పూర్తిగా మార్పులు చేయడం గానీ లేదా దాని విస్తృతి పరిమితం చేయడానికి వీలులేని విధంగా మన రాజ్యాంగ నిర్మాతలు రూపొందించడం జరిగిందన్నారు. రాజ్యాంగం అమలు జరిగిన నవంబరు 26వ తేదీన ప్రతి ఒక్కరు తమ కర్తవ్యాలను, విధులను గుర్తుచేసుకుని వాటి అమలుకు నడుంబిగించాలన్నారు.




అధ్యక్షత వహించిన వీసీ ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య కె.గంగాధరరావు మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహిస్తామన్నారు. విశిష్ట అతిథిగా రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి ఎం.సత్యనారాయణ మూర్తి, రెక్టార్ ఆర్.శివరాం ప్రసాద్, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య కె.వీరయ్య, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్.లింగరాజు, న్యాయవాదులు పోసాని వెంకటేశ్వర్లు, వర్సిటీ న్యాయ సలహాదారు నర్రా శ్రీనివాసరావు, విభాగాధిపతి ఆచార్య ఎస్.విజయలక్ష్మీ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యం.సురేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వర్సిటీని సందర్శించిన విభిన్న ప్రతిభావంతుల కార్పోరేషన్ చైర్మన్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు26, ప్రభాతవార్త: రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల చైర్మన్ వి.నారాయణ స్వామి బుధవారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీని సందర్శించారు. ఆయన వర్సిటీలో ఉన్న విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులు, ఉద్యోగులు, అధ్యాపకులతో ముచ్చటించారు. వర్సిటీ విభిన్న ప్రతిభావంతులకు అందిస్తున్న ప్రోత్సాహకాలను, సౌకర్యాలపై హర్షం వ్యక్తం చేశారు. నారాయణ స్వామిని ఇన్‌ఛార్జి వీసి ఆచార్య కె.గంగాధరరావు, రెక్టార్ ఆర్.శివరాం ప్రసాద్, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య కె.వీరయ్యలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో



ప్రతిభావంతుల సంఘం అధ్యక్షులు జె.శ్రీనివాసరావు,ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యం.సురేష్‌కుమార్, యూనివర్సిటీ లైబ్రేరియన్ ఆచార్య కె.వెంకట్రావు, ఆచార్య దివ్యతేజోమూర్తి, డాక్టర్ యం.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపునకు విస్తృత శిక్షణా కార్యక్రమాలు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు26, ప్రభాత వార్త: వర్సిటీ విద్యార్థుల్లో నిరంతరం నైపుణ్యాల పెంపుకోసం పలు శిక్షణా కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని ఇన్‌ఛార్జి వీసి ఆచార్య కె.గంగాధరరావు అన్నారు. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు పవర్ బిఐ అనే



సాఫ్ట్‌వేర్ పై 4రోజులు శిక్షణా కార్యక్రమాలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవర్ బిఐ సాఫ్ట్‌వేర్‌ను డేటా ఎనాలిసిస్, డేటా విజువలైజేషన్ కోసం వినియోగిస్తారని పేర్కొన్నారు. విద్యార్థులు వీటిల్లో మెలకువలను నేర్చుకోవాలని సూచించారు. రెక్టార్ ఆచార్య శివరాం ప్రసాద్ మాట్లాడుతూ మన రోజువారి దినచర్యను పరిశీలిస్తే ఎంతో డేటా సేకరించవచ్చునని వాటిలో ఉన్న ఎర్రర్‌లను గురించి ట్రెకర్ డేటాగా మారిస్తే ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్.లింగరాజు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థుల అభ్యున్నతి కోసం, వారిలో నైపుణ్యాలు పెంపుకు, ఉద్యోగ ఉపాధికి మార్గం వేసేలా విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. స్కిల్ నేర్చుకుని నిపుణులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు.

# విజయవాడ వార్త



## కొండ వాలు ప్రాంతాలు,కాలవగట్ల వద్ద నివసిస్తున్న వారు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్ళాలి : కమీషనర్ ధ్యానచంద్ర

విజయవాడ కార్పొరేషన్,నవంబరు 26,ప్రభాతవార్త: కొండవాలు ప్రాంతాలు,కాలవగట్ల వద్ద ఇళ్ళను నిర్మించి,నివసిస్తున్న ప్రజలు ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున వారిని గుర్తించి రెవిన్యూ శాఖ వారి సమన్వయంతో లెక్కించి,వారికి ఇళ్ళను కేటాయించాలని అధికారులను మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు.ఒకటవ డివిజన్,గుణదల ప్రాంతంలోని ఏలూరు కాల్వ గట్టు వద్ద నివసిస్తున్న ప్రజల ఇళ్ళను పరిశీలించి, వారిని సురక్షితమైన



ప్రాంతాలకి తరలించాలన్నారు. నగర పరిధిలోని ప్రమాదకరమైన ప్రదేశాల్లో నివసిస్తున్న ప్రజలను వెంటనే సురక్షిత ప్రదేశాలకు తరలించాలన్నారు. ఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్,జాయింట్ డైరెక్టర్(అమృత్) డాక్టర్ లత,అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాంబాబు,సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా నవంబరు 26 రాజ్యాంగ దినోత్సవంగా పాటించాలి

విజయవాడ కార్పొరేషన్,నవంబరు 26,ప్రభాతవార్త: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 125వ జయంతి 26ను రాజ్యాంగ దినోత్సవంగా పాటించాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని నూతన భవనం,మీటింగ్ హాలులో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కార్పొరేషన్‌లో రాజ్యాంగ పీఠిక సామూహిక పఠనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటామని 1949 నవంబరు 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించారన్నారు.మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ రాజ్యాంగం భారతీయులందరూ తెలుసుకోవాల్సిన ముఖ్యమైన పుస్తకమని, రాజ్యాంగం ద్వారా భారతీయులకు కల్పించిన హక్కులు,విధులను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ పీఠిక చదవడమే కాకుండా దాని ప్రాముఖ్యత తెలుసుకోవడం కూడ ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్లు




ఎ.రవీంద్రరావు,డాక్టర్ డి.చంద్రశేఖర్,చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు,చీఫ్ సిటీప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్,చీఫ్ ఇంజనీర్ ఇన్‌ఛార్జి పి.సత్యకుమారి,డిప్యూటీ కమీషనర్(రెవిన్యూ) జి.సృజన,సిబ్బంది పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యస్వామిని పూజిస్తే కాలసర్ప దోషాలు తొలగిపోతాయి : సుధాస్వామి

విజయవాడ కార్పొరేషన్,నవంబరు 26,ప్రభాతవార్త: భక్తి శ్రద్దలతో సుబ్రహ్మణ్య స్వామిని ఆరాధిస్తే కాలసర్ప దోషాలు,నాగదోషాలు తొలగిపోవడంతో పాటు వివాహం ఆలస్యమవడం,సంతాన సమస్యలు తీరిపోతాయని మందిర వ్యవస్థాపక అధ్యక్షులు సుధాస్వామి అన్నారు. మార్గశిర మాసంలో వచ్చే శుద్ధ షష్టిని పురస్కరించుకుని బుధవారం లెనిన్ సెంటర్ లోని ఓం శ్రీషిర్డి నాగసాయిబాబా నాగమానసాదేవి మందిరంలో సుబ్రహ్మణ్య స్వామికి ఓం శ్రీ షిర్డి నాగసాయిబాబా, నాగమానసాదేవి మందిర వ్యవస్థాపక అధ్యక్షుడు సుధాస్వామి ప్రత్యేక పూజాదికాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యస్వామిని పూజిస్తే సంతాన సమస్యలు తీరిపోతాయనే



నమ్మకంతో పెద్ద సంఖ్యలో భక్తులు పుట్టలో పాలు పోసి నాగమానసాదేవికి పూజలు నిర్వహించారు. మందిర వ్యవస్థాపక అధ్యక్షులు సుధాస్వామి పర్యవేక్షణలో ప్రాంగణంలో హోమాలను నిర్వహించారు. అయ్యప్ప మాలదారులకు,భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది. భక్తులు కనకమేడల భరత్ భూషణ్,శివరపార్వతి,వెన్నా ఆంజనేయులు,లక్ష్మీరమాదేవి దంపతులు సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం,నాగమానసాదేవికి పూజలు నిర్వహించారు.

## వావిలాలలో రైతన్న మీకోసం

తిరువూరు, నవంబర్ 26, ప్రభాతవార్త : వావిలాల గ్రామం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా పశుసంవర్ధక శాఖ సంబంధించి సంక్షేమ పథకాలు గేదెలకు ఆవులకు దాణా పంపిణీ మరియు గేదెల షెడ్ల ఉపయోగం అదే విధంగా గొర్రెలకు మేకలకి నట్టల నివారణల గురించి ఆరోగ్యము సంబంధించి మరియు టీకాలు



వాటి ఉపయోగం రైతులకి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ అభిలాష్ మరియు సిబ్బంది పాడి రైతులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం భారతీయులందరికీ దిక్సూచి


తిరువూరు, నవంబర్ 26, ప్రభాతవార్త : సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం స్వాతంత్రం, ప్రాథమిక హక్కులు, విధులు విలువలతో కూడిన లిఖిత పూర్వకమైన భారత రాజ్యాంగం గురించి ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకొనవలసిన అవసరం ఉన్నదని తిరువూరు ఎడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కె సూర్యతేజ అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా తిరువూరు నాగార్జున జూనియర్ కళాశాల నందు బుధవారం జరిగిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని భారత రాజ్యాంగం భారత ప్రజలందరికీ దిక్సూచి అని, దేశ ప్రజలందరూ రాజ్యాంగానికి లోబడి నడుచుకోవాలని, స్వతంత్ర న్యాయవ్యవస్థ కలిగినది మన రాజ్యాంగం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీపి షేక్ బడే మియా తిరువూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చింతల వెంకటరెడ్డి లీగల్ ఎయిడ్ కౌన్సిల్ యం.నాగేంద్రప్రసాద్, సీనియర్ న్యాయవాదులు ఎస్ జనార్ధన్‌రావు, ఆర్ శ్రీనివాసరావు ఎన్ రామకృష్ణ జూనియర్ న్యాయవాదులు




మరియు నాగార్జున కళాశాల ప్రిన్సిపల్, కళాశాల డైరెక్టర్లు అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన రాజ్యాంగం దాని యొక్క ప్రాధాన్యత పై జరిగిన డిబేటింగ్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది.

## రీసెర్చ్ కాన్‌క్లేవ్ పోస్టర్ ఆవిష్కరణ

పెనమలూరు నవంబరు26,ప్రభాతవార్త : పరిశోధనలు,ఆవిష్కరణలతో నూతనమైన అభివృద్ధి మొదలవుతుందని సిద్దార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎస్ఏహెచ్ఈ పరిశోధన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సిఎస్ఈ,ఈసీఈ,ఐటి,ఎంబీఏ విభాగాల సంయుక్త నిర్వహణలో 2026జనవరి 23,24తేదీలలో వి.ఆర్.సిద్దార్థ స్కూల్ఆఫ్ఇంజనీరింగ్ లో గోల్డెన్‌జూబ్లీ సందర్భంగా నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయసదస్సు పరిశ్రమ భాగస్వాములకు ముఖ్యమైన వేదిక కా బో తుం ద ని యూనివర్సిటీ ఛాన్స్‌లర్ కె.వి.చౌదరి తెలిపారు .అనంతరం విభాగాధిపతులు బుధవారం



పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎం.రాజయ్య,కార్యదర్శి పి.లక్ష్మణరావు వైస్‌ఛాన్స్‌లర్‌పి.వెంకటేశ్వరరావు,ప్రోవైస్‌ఛాన్స్‌లర్ ఎ.వి.రత్నప్రసాద్‌జాయింట్ సెక్రటరీ విష్ణు,రిజిస్ట్రార్ రవిచంద్‌లు పాల్గొన్నారు.

## గోగేమ్‌లో గోల్డ్‌మెడల్స్ హ్యాట్రిక్... ఆళ్ళ అక్షర

పెనమలూరు నవంబరు26,ప్రభాతవార్త : సృజనాత్మకతతోకూడిన వ్యాయామం,శ్రద్ధ,నిబద్ధతకలిగి ఉండి నిరంతర ప్రాక్టీస్‌తో హ్యాట్రిక్ సాధ్యమవుతుందని ఆళ్ళఅక్షర ప్రయోగాత్మకంగా చూపించారు.ఒరిస్సాలోని ఈ నెల 22నుంచి24వరకు జరిగిన 3వగోగేమ్ నేషనల్ ఛాంపియన్‌షిప్ లో పోరంకి గ్రామానికి చెందిన భాష్యబ్లూమ్స్‌స్కూల్లో 7వ తరగతి చదువుచున్న ఆళ్ళఅక్షర ఆంధ్రప్రదేశ్ తరుపున గోగేమ్‌నేషనల్‌లో గత రెండు సంవత్సరాలుగా వరుసగా గోల్డ్‌మెడల్ సాధించింది.మరల ఇప్పుడు మూడవసారికూడా గోల్డ్‌మెడల్స్ సాధించడం హ్యాట్రిక్ చేరుకుందని కోచ్‌పి.ప్రసాద్ తెలిపారు. క్రీడాకారులు, స్కూలుయాజమాన్యం, తల్లిదండ్రులు అక్షరను,అద్భుతమైన




కోచింగ్ ఇచ్చిన ప్రసాద్‌కు అభినందనలు తెలిపారు.

## రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ఎ కొండూరు, నవంబర్ 26, ప్రభాతవార్త : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఎన్టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం మండల కేంద్రమైన ఎ కొండూరు ఎంపిడివో కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బొజ్జగాని శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ప్రపంచ దేశాల్లో కీర్తిస్తున్నారని ఆ కీర్తి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని భారతదేశానికి ఎంతో గర్వకారణమని బి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడివో పిఙ సుందర్‌లాల్, ఆఫీస్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్



సాయిరామ్, సిబ్బంది తెదేపా నేతలు వనపర్ల డేవిడ్‌రాజు సాదం నరసింహారావు సిపిఐ నేత మేకల డేవిడ్ తదితరులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ప్రవేశిక పఠనం నిర్వహించారు.

## వీల్‌చైర్స్ పంపిణీ.. స్పందించిన నాయకులకు కృతజ్ఞతలు

ఎ కొండూరు, నవంబర్ 26, ప్రభాతవార్త : రాష్ట్ర మాదిగ వెల్ఫేర్ కార్పోరేషన్ ఛైర్మన్ మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి గ్రీవెన్స్‌లో వికలాంగులు వీల్‌చైర్స్ 50 మంజూరు కొరకు దాఖలు చేసిన అర్జీలను పరిశీలించి వెంటనే స్పందించి ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం ఎ కొండూరు గ్రామానికి చెందిన తూముల బిక్షమాచారికి చీమలపాడు గ్రామానికి చెందిన తూముల అప్పలాచారికి రాష్ట్ర స్థాయి సీనియర్ నాయకుడు మోరంపూడి రవిబాబు ఎంపిడివో బి.శ్రీనివాసరావుల చేతుల మీదుగా ఎ కొండూరు ఎంపిడివో కార్యాలయాల వద్ద బ్యాటరీతో నడిచే వీల్‌చైర్స్‌ను బుధవారం అందచేశారు. వెంటనే స్పందించి మంజూరు చేయించిన ఛైర్మన్ శ్రీదేవికి సిఎం చంద్రబాబుకు యువనేత మంత్రి నారా లోకేష్‌బాబుకు డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌కు విజయవాడ ఎంపి కేశినేని



శివనాథ్ (చిన్ని)కి తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుకు ఈ వికలాంగులు కృతజ్ఞతలు తెలిపారు. వనపర్ల డేవిడ్ రాజు ఎస్ నరసింహారావు, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా అతావుల్లా బాబా జన్మదినోత్సవ వేడుకలు

ఎ కొండూరు, నవంబర్ 26, ప్రభాతవార్త : సూఫీ ఆధ్యాత్మిక ఉద్యమ శిఖరం మానవత్వానికి మహాశృంగం అలుపెరుగని అన్నదాన మహా యజ్ఞ యాగ పుంగం గురు సాక్షాత్కార మూర్తి భవ బాబా అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదర్ బాబా బొగ్దాది 89వ జన్మదినోత్సవ వేడుకలు ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్‌లో అత్యంత వైభవోపేతంగా పీఠాధిపతి ఎండి ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బాబా వేలాది మంది భక్తజన సందోహంతో కులమతాలకతీతంగా బాబా వారి జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించి 89 కేజీల కేక్ కటింగ్ చేసి బాబా వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భక్తజన సందోహం మధ్య దువా (వేడుకోలు) నిర్వహించి బాబా వారి కరుణా కటాక్షాలకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా బాబా



వారి దివ్య సమాధి వద్దకు దివ్య ఈతర్ పూలు చాదర్ సమర్పించి దువా జరిపారు. ఈ సందర్భంగా భారతదేశం నలుమూలల నుండి చీమలపాడు అతావుల్లా బాబా దర్బార్ అండ్ దర్గాకు వచ్చిన వేలాది మంది భక్తులకు అన్నదాన క్రతువు నిర్వహించారు. ఈ సందర్భంగా దర్బార్ అండ్ దర్గాను రంగురంగుల విద్యుద్దీపాలతో శోభాయమానంగా అలంకరించి భక్తులను అలరింపచేసి భక్తి పారవశ్యాన్ని చాటుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వాస్తు నిపుణులు జాఫర్ సాదిక్, బొగ్దాది తాజ్ ఖాదర్ బాబు భక్తులకు ప్రసాద వితరణలో విశేష సేవలందించి సమిదల్లా పనిచేసి భారతదేశ సూఫీ సాంప్రదాయ ఔనత్యాన్ని చాటుకొని, విశ్వ మానవ కళ్యాణానికి దర్బార్ వేదికగా నిలిచింది.

**సూఫీసేవా సదన్‌లో ...**



సూఫీ సేవా సదన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అలుపెరుగని అన్నదాత భారత సేవక్ రత్న అవార్డు గ్రహీత స్వర్ణ పురస్కార్ అవార్డు గ్రమీత గురుదేవులు హజరత్ సూఫీ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బొగ్దాది బాబా వారి 89వ జయంతిని ట్రస్ట్ చైర్మన్ ఎస్ఎం ఫైజాన్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైజాన్ మాట్లాడుతూ సూఫీ ధర్మం ప్రేమ శాంతి జాతి సమైక్యత పరమత సహనం మానవసేవే మాధవ సేవ తల్లితండ్రుల సేవ ద్వారా దైవ కృపకు పాత్రులవ్వడం ఆకలిగొన్నవారికి అన్నపెట్టడం లాంటి బాబా బోధించిన బోధనలను ఆచరిస్తూ వారి అడుగుజాడల్లో నడుచుకుంటూ సూఫీ ధర్మతత్వం ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలని ఫైజాన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంఎస్ దాని డాక్టర్లు లుక్మాన్, సూఫీ సేవాసదన్ నిర్వాహకులు ఎసశ్రీం సల్మాన్ పాల్గొని బాబా తస్వీర్‌కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి 89 కేజీల కేక్‌ను కట్‌చేశారు.

## మోటో జి57 పవర్ స్మార్ట్‌ఫోన్

విజయవాడ, నవంబర్ 26, ప్రభాతవార్త : మోటో జి57 పవర్‌ను కేవలం రు.12,999 ధరకే అందిస్తున్నామని మోటరోల ప్రతినిధులు ప్రకటించారు. అత్యుత్తమ పనితీరుతో మల్టీటాస్కింగ్ కోసంశక్తివంతమైన 1వ స్నాప్‌డ్రాగన్ 6ఎస్ జెన్ 4ప్రాసెసర్ 50ఎంపి సోనీలితియ 600 కెమెరా, స్లిమ్ డిజైన్, ఎఫ్ఎస్ 2.2 స్టోరేజ్‌తో ప్రతి యాప్ తక్షణం ఓపెన్ అవుతుందన్నారు.

## మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ బ్రైడ్స్ ఆఫ్ ఇండియా 15వ ఎడిషన్ ప్రచారం ప్రారంభం

విజయవాడ, నవంబర్ 26, ప్రభాతవార్త : భారతదేశపు అన్ని ప్రాంతాల వధువుల సంప్రదాయాన్ని గౌరవిస్తూ స్వచ్ఛత, నిష్ట, నైపుణ్యం, శ్రద్ధతో రూపొందించిన వివాహాభరణాల ప్రత్యేక డిజైన్లను అందిస్తున్న తమ ప్రతిష్టాత్మక బ్రైడ్స్ ఆఫ్ ఇండియా 15వ ఎడిషన్ ప్రచారం ప్రారంభించామని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధులు తెలిపారు. 22 మంది వధువులతోపాటు ఎన్టీఆర్, కార్తి, ఆలియా భట్, కరీనా కపూర్ ఖాన్, అనిల్ కపూర్, శ్రీనిధి శెట్టి, రుక్మిణి మైత్ర, సబ్యసాచి మిశ్రా, ప్రార్థన బెహేరే, మనసి పారేఖ్ ప్రముఖులు ఈ ప్రచారంలో వుంటారన్నారు.

## అత్యుత్తమ పనితీరుతో ఐక్యూ 15 ఆవిష్కరణ

విజయవాడ, నవంబర్ 26, ప్రభాతవార్త : అత్యుత్తమ పనితీరుతో కూడిన తమ ప్రీమియం ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్ ఐక్యూ 15ను ఆవిష్కరించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌లో అత్యుత్తమ సామర్థ్యాలతో మరింత వేగం, స్థిరత్వం, మల్టీటాస్కింగ్ సామర్థం కోరుకునే యువ ప్రొఫెషనల్స్ కోసం రూపొంచామన్నారు. భారతీయ ఫ్లాగ్‌షిప్ ఫోన్లకు కొత్త ప్రమాణాలతో పరిశ్రమలో అత్యుత్తమమైన శామసాంగ్ 2కే ఎం14 ఎల్ఈఏడీ ఓఎల్ఈడీ డిస్‌ప్లేతో వుంటుందన్నారు.

## గోద్రేజ్ జెర్సీ ఇండియా లాక్టోగ్రాఫ్ ఫైండింగ్స్ విడుదల

విజయవాడ, నవంబర్ 26, ప్రభాతవార్త : దేశవ్యాప్తంగా ఎనిమిది కీలక నగరాల్లో పాల వినియోగ విధానాలు, సందర్భాలు, ప్రేరణలు ఎలా అభివృద్ధి చెందుతున్నాయో తెలుసుకునేందుకు తాము అధ్యయనం చేసి, ఆ ఫలితాలను గోద్రేజ్ జెర్సీ ఇండియా లాక్టోగ్రాఫ్ ఫైండింగ్స్ ఆర్థిక సంవత్సరం 25-26ను ఆవిష్కరించినట్లు గోద్రేజ్ జెర్సీమార్కెటింగ్ హెడ్ శాంతను రాజ్ వెల్లడించారు. దక్షి ణ భారతీయులలో 48 శాతం ఫ్లేవర్డ్ పాలు వినియోగిస్తారని, 50 శాతం అప్పుడప్పుడు తాగుతున్నారన్నారు. తమకు ఇది ఒక బాధ్యత మరియు అవకాశం రెండూ. రుచి, సౌలభ్యం మరియు పోషకాహారం మధ్య ఎన్నుకోవలసిన ఇబ్బంది వినియోగదారులకు లేదని నిర్ధారించడమే మా లక్ష ్యం" అన్నారు.

## చేనేతల ఆత్మబంధువు ప్రగడ కోటయ్య

గుంటూరు విద్య, ప్రభాతవార్త: భావన్నారాయణ స్వామి వారసులుగా రాజ్యసభ సభ్యులుగా పార్లమెంటులో చేనేతల దుర్భర పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించి దేశవ్యాప్తంగా చేనేతల కోసం సంక్షేమ చట్టాలు అమలు చేసిన గొప్ప దార్శనికుడు కీర్తిశేషులు ప్రగడ కోటయ్య అని వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కన్నా మాస్టర్ పేర్కొన్నారు. స్థానిక గుజ్జనగుండ్ల చేనేత భవన్ లో బేవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేనేత సూర్యుడు దివంగత ప్రగడ కోటయ్య వర్ధంతిని ఘనంగా జరిపారు. కీర్తిశేషులు కోటయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం సభకు అధ్యక్షత వహించిన కన్నా మాస్టారు మాట్లా డుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రగడ కోటయ్య జయంతిని ప్రభుత్వం తరపున ఈ ఏడాది నుండి జరిపేందుకు మానవ వనరుల శాఖ మాత్నారా లోకేష్ ప్రకటన ఇవ్వడం చేనేతలందరికీ ఆనందదాయకంగా ఉన్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇతర కూటమి ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకరరావు,బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి క్రాంతి కుమార్, పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు స్వర్గం పుల్లారావు అసోసియేషన్ నాయకులు కస్తూరి రామకృష్ణ, కోట సత్యం, గుర్రం చిన్న వీరయ్య, చిన్న సుబ్బారావు, పుచ్చల సోమరాజు, దామోదర్, ఉడుత కృష్ణ, పారేపల్లి మహేష్, నాగలేఖ తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌డివిజనల్ పోలీసు అధికారి వార్షిక తనిఖీ

ముప్పాళ్ళ నవంబర్ 26 ప్రభాత వార్త: బుధవారం సత్తెనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ అధికారి మేదరమెట్ల హనుమంతరావు వార్షిక తనిఖీ కార్యక్రమం సందర్భంగా ముప్పాళ్ళ పోలీస్ స్టేషన్ ను సందర్శించి తనిఖీ నిర్వహించారు. వార్షిక తనిఖీ లో భాగంగా స్టేషన్ లో పెండింగ్‌లో ఉన్న వివిధ కేసులు, స్టేషన్ రికార్డులు, రిజిస్టర్లు, స్టేషనరీ, లాకప్ రూమ్, ఆస్తి పట్టికలు, కేసు ప్రాపర్టీ, స్టేషన్



ప్రాంగణం పర్యవేక్షణ వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. పరిశీలన అనంతరం స్టేషన్ నిర్వహణ, రికార్డుల సంరక్షణ, పెండింగ్ కేసుల త్వరిత గతిన విచారణ, స్టేషన్ పరిసరాల్లో శుభ్రత వంటి కీలక అంశాలపై మరియు సిబ్బందికి అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీచేశారు. ఈ తనిఖీ సందర్భంగా ముప్పాళ్ళ పోలీస్ స్టేషన్ అనిల్ కుమార్ , సత్తెనపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ , అలాగే ముప్పాళ్ళ పోలీస్ స్టేషన్ సిబ్బంది, మహిళా పోలీస్ లు హాజరైనారు .

## అంబేద్కర్‌కు నివాళులర్పించిన డాక్టర్ గజ్జల

సత్తెనపల్లి నవంబర్26 ప్రభాతవార్త: సత్తెనపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్. అంబేద్కర్ చిత్రపటానికి, నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ గజ్జల మాట్లాడుతూ భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న దత్తత చేసుకుందని అనగా భారత రాజ్యాంగ అసెంబ్లీ రాజ్యాంగాన్ని స్వీకరించిందని చెప్పారు.




ఆ తర్వాత 1950 జనవరి 26 నుంచి భారత్‌లో రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని తెలిపారు. ముందుగా వారు పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి తాలూకా సెంటర్ లోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ వార్డు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పాతూరు శివాలయంలో ప్రత్యేక పూజలు

రొంపిచర్ల,నవంబర్ 26 ప్రభాతవార్త : పట్టణంలోని పాతూరు శివాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తనయుడు డాక్టర్ ఆదిత్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడో వార్డు తెలుగు యువత అధ్యక్షులు నరసింహారావు ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ ఆదిత్య



మాట్లాడుతూ కఠినమైన నియమాలు పాటిస్తూ దీక్ష నిర్వహించిన స్వాములకు కచ్చితంగా మంచి ఫలితాలు ఉంటాయన్నారు. పల్నాడు జిల్లా నుండి ప్రతి ఏడాది వందల సంఖ్యలో మాల ధారణ చేసిన స్వాములు శబరిమలై కి వెళ్లడం ఆనవాయితీగా వస్తుందని తెలియజేశారు. నియోజకవర్గంలోనూ ఈ సాంప్రదాయాన్ని స్వాములు ఆచరిస్తున్నారని తెలిపారు.స్వామి అనుగ్రహంతో నియోజకవర్గంలోని అన్ని కుటుంబాలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షి ంచారు. శబరిమలై కి వెళుతున్న స్వాములు క్షేమంగా తిరిగి రావాలని, స్వామివారి దర్శనం చక్కగా చేసుకోవాలన్నారు. స్వామివారి దర్శనం ప్రత్యేక పూజలు అనంతరం తీర్థ ప్రసాదాలను డాక్టర్ ఆదిత్య స్వీకరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### ఉచిత యోగా శిక్షణ శిబిరం ప్రారంభం

నకరికల్లు, నవంబర్ 26 ప్రభాతవార్త : వెంకటేశ్వర యోగ సేవా కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీ నుండి తొమ్మిదవ ఉచిత యోగా శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు జల్లి శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. పల్నాడు రోడ్ లోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ లో ప్రతిరోజు ఉదయం 5 గంటల నుంచి ఏడు గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. మొత్తం 28 రోజులపాటు శిక్షణ ఉంటుందని తెలియజేశారు శిబిరంలో 42 యోగాసనాలు ఆహార నియమాల గురించి తెలియజేస్తామన్నారు.అదేవిధంగా సూర్య నమస్కారాలు, ధ్యానం, ప్రాణాయామం బోధించనున్నట్టు వివరించారు. శిక్షణ శిబిరం వివరాలకు 9247191553 నెంబర్లు సంప్రదించాలని నిర్వాహకులు జల్లి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

## కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో యూనివర్సిటీ వాలీబాల్ పోటీలు


నరసరావుపేట,నవంబర్ 26 ప్రభాతవార్త : కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో రెండో రోజు బుధవారం యూనివర్సిటీ వాలీబాల్ పోటీలు కొనసాగాయి. వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ నాతని వెంకటేశ్వర్లు,డైరెక్టర్ కె నాసరయ్య తెలియజేశారు. అదేవిధంగా పలు కళాశాలల అధ్యాపకులు కృష్ణ,



హరిబాబు, శ్రీనివాసరావు పాల్గొని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. యూనివర్సిటీ వాలీబాల్ పోటీలు ఉత్కంఠ భరి తంగా సాగుతున్నాయని తెలిపారు. చదువుతోపాటు విద్యార్థులకు క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు. చలపతి ఇంజనీరింగ్ కళాశాలపై యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీం గెలుపొందింది. ఆర్ వి ఆర్ కళాశాలపై ధనలక్ష్మి ్మ కళాశాల జట్టు గెలుపొందింది. ఏపీ ఆర్ డి సి నాగార్జునసాగర్ జట్టుపై కృష్ణవేణి డిగ్రీ కళాశాల జట్టు విజయం సాధించింది. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల జట్టుపై బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విజయం అందుకుంది. వాలీబాల్ పోటీలను ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈదర హరిబాబు,సతీష్ బాబు, వివిధ కళాశాలల వ్యాయామ అధ్యాపకులు పర్యవేక్షి ంచారు.

### ఘనంగా సంవిధాన్ దివాస్ వేడుకలు

పెదనందిపాడు నవంబర్ 26 (ప్రభాతవార్త)1949 నవంబర్ 26 భారత రాజ్యాంగం అధికారికంగా ఆమోదించిన రోజు కావడంతో దీనినే రాజ్యాంగ దినోత్సవం గా ప్రకటించారని. 2015లో భారత ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో నవంబర్ 26ను అధికారికంగా సంవిధాన్ దివాసుగా ప్రకటించింది అని పత్తిపాడు శాఖ గ్రంథాలయ అధికారి బి అరుణ అన్నారు. అదే సంవత్సరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా ఈ నిర్ణయం



తీసుకోవడం జరిగిందన్నారు .దేశ ప్రజలందరికీ రాజ్యాంగం ఎంతో గొప్పదో అది మన హక్కులను బాధ్యతలను ఎలా రక్షి స్తుందో గుర్తుచేసే రోజు. స్వేచ్ఛ, సమానత్వం ,న్యాయం, సెక్యూర్నిజ,ఫెడరలిజం వంటి మూల విలువల పై అవగాహన పెంచడం. రాజ్యాంగ భారత ప్రజాస్వామ్యానికి ప్రాణదీపం నవంబర్ 26 మన ప్రజాస్వామ్య యాత్రలో మైలురాయి అన్నారు.ఈరోజు మన హక్కులను గుర్తు చేస్తూనే బాధ్యతలను కూడా గుర్తు చేస్తుందన్నారు. భారత రాజ్యాంగనిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దూర దృష్టిని స్మరించుకునే రోజు. మనం కేవలం జ్ఞాపకం చేసుకోవడమే కాదు, రాజ్యాంగం చెప్పిన విలువలు ,న్యాయం ,స్వేచ్ఛ, సమానత్వం మన వ్యవహారాల్లో నిలబెట్టుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

### రావిపాడులోరైతన్న మీకోసం హౌస్ హోల్డ్ సర్వే

పెదనందిపాడు నవంబర్ 26 (ప్రభాతవార్త) పెదనందిపాడు మండలం రావిపాడు లో బుధవారం మండల వ్యవసాయ అధికారి ఐ సుబ్రహ్మణ్యం తన సిబ్బందితో పర్యటించి రైతులను రారాజుగా చేయడానికి ప్రభుత్వం చేపట్టే ఐదు సూత్రాలు అనగా నీటి భద్రత . డిమాండ్ ఆధారిత పంటల ప్రోత్సా హం.అగ్రిటెక్ వ్యవసాయం.ఫుడ్ ప్రాసెసింగ్ రంగం విస్తరణ. ప్రభుత్వం నుంచి రైతులకు మద్దతు .మొదలగు ఐదు సూత్రాలను ప్రతి రైతు కుటుంబాలను సర్వే చేసి వారికి తెలియజేస్తున్నారని తెలిపారు.అదే విధంగా పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కలిపి పెదనందిపాడు మండలంలో 5836 మంది రైతులకు 3 కోట్ల 97 లక్షల 40 వేలు జమైందని తెలిపారు.

# పల్నాడు జిల్లా వార్త



## ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

నరసరావుపేట,నవంబరు 26 ప్రభాతవార్త : ప్రభుత్వ కార్యాలయాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి టీవీ కృష్ణకుమారి అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం జరిగింది. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రాజ్యాంగ దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగాని కి ఉన్న ప్రాధాన్యతను తెలియజేశారు. దేశంలో ప్రజలకు కల్పించిన హక్కులతో పాటు బాధ్యతలను విస్మరించవద్దని ఎంపీడీవో టీవీ కృష్ణకుమారి సూచించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్



పులిమిరామిరెడ్డి, లింగంగుంట్ల సొసైటీ అధ్యక్షులు రాజు, టిడిపి మండలాధ్యక్షులు విశ్వేశ్వరరావు, కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.మున్సిపల్ కార్యాలయంలో.......పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నరసరావుపేట మున్సిపల్ కార్యాలయంలో బుధవారం 76 వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా మున్సిపల్ కమిషనర్ ఎం, జస్వంత్ రావు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీర్ రవి కుమార్, రెవిన్యూ ఆఫీసర్, కె. శ్రీనివాసరావు, శానిటరీ ఇనస్పెక్టర్ రామకోటయ్య, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 29, 30 తేదీలలో 3వ పిల్లల పండగ

నకరికల్లు, నవంబర్ 26 ప్రభాతవార్త : పల్నాడు బాలోత్సవం కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 29, 30 తేదీలలో 3వ పిల్లల పండగను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని పల్నాడు బాలోత్సవం కమిటీ అధ్యక్ష కార్యదర్శులు షేక్. మస్తాన్ షరీఫ్, కట్టా కోటేశ్వరరావు తెలిపారు. స్థానిక కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన భవన్ లో బుధవారం పల్నాడు బాలోత్సవం కమిటీ సభ్యులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక శ్రీ సుబ్బరాయ అండ్ నారాయణ కళాశాలలో నిర్వహించనున్న ఈ పోటీలలో పాల్గొనేందుకు పల్నాడు జిల్లాలోని 28 మండలాలలోని సుమారు 200 పాఠశాలల నుంచి విద్యార్థులు రానున్నారని తెలిపారు. ఈ పోటీలు సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ కేటగిరీలలో పోటీలు



నిర్వహించనున్నట్లు చెప్పారు. కోలాటం శాస్త్రీయ నృత్యం, లఘు నాటికలు బుర్రకథ విచిత్ర వేషధారణ లాంటి మొత్తం 69 అంశాలలో రెండు రోజులపాటు ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ పోటీలకు విద్యార్థులు సివిల్ డ్రస్సు లలో రావాలన్నారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు హాజరుకానున్నారని తెలిపారు. ఈ పోటీలకు ఇప్పటికే రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయన్నారు. ఈ సందర్భంగా వారు 3వ పిల్లల పండగకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. విలేకర్ల సమావేశంలో పల్నాడు బాలోత్సవం కోశాధికారి కోయా రామారావు, కమిటీ సభ్యులు నెల్లూరు బ్రహ్మయ్య, కోటా సాయి కుమార్ పాల్గొన్నారు.

## రాజ్యాంగం దేశానికి దిక్సూచి : ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

నరసరావుపేట, నవంబర్ 26 ప్రభాతవార్త : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం దేశానికి దిక్సూచి వంటిదని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గోదా రమేష్ కుమార్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ఆమోద వజ్రోత్సవ ర్యాలీని నిర్వహించారు. పట్టణంలోని ఎస్ఎస్ అండ్ ఎన్ కళాశాల నుండి స్థానిక గడియార స్తంభం వద్దనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. ప్రపంచ మేధావి నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే అరవింద బాబు పూలమాలలు వేసి




నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. భారత రాజ్యాంగం దేశంలో నివసించే ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం కల్పించిందన్నారు. భారత రాజ్యాంగంలో ప్రతి ఒక్కరికి హక్కులను ఇచ్చిందని, మహిళలకు భారత రాజ్యాంగంలో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించారని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి వారికి ఇష్టమైన నాయకుని వారే ఎన్నుకునే విధంగా ఓటుహక్కుని కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వంకాయలపాటి రవి, చేపూరి వెంకట్రావు, పూనూరు కృష్ణకుమారి, ఈదర గోపీచంద్, వెన్న రవీంద్రారెడ్డి, కాసా రాంబాబు, అప్పిశెట్టి వెంకటేశ్వరరావు, అమ్మ జలాని, చింతిరాల బాలు, మడకా ప్రసాద్,సంజీవరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన వశిష్ట కళాశాల విద్యార్థులు

నరసరావుపేట, నవంబర్ 26 ప్రభాతవార్త : జాతీయస్థాయి సైక్లింగ్ పోటీలకు వశిష్ట కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు.బుధవారం వివరాలను కళాశాల డైరెక్టర్ మద్దుల నరేష్ కుమార్ తెలియజేశారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అసోసియేషన్ సహకారంతో పోటీలు జరిగాయి అన్నారు. అండర్ 16, అండర్ 18 విభాగాలలో సైక్లింగ్ పోటీలు నిర్వహించారని వివరించారు. ఈనెల 19,20 తేదీలలో తుళ్లూరు మండలంలో జరిగిన ఈ పోటీలలో తమ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ చూపినట్లు పేర్కొన్నారు. అండర్ 18 సైక్లింగ్



విభాగంలో జక్కుల దేవ ప్రసన్న కుమార్, అండర్ 16 సైక్లింగ్ విభాగంలో ముక్కుర శశి కుమార్ ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపీ కావడం జరిగింద న్నారు. ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ రెండో తేదీ నుండి ఒరిస్సాలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు. జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన అత్తమ విద్యార్థులు కళాశాలకు గర్వకారణం అన్నారు. విద్యార్థుల అభినందన కార్యక్రమంలో డైరెక్టర్ ఎం నరేష్ కుమార్ తో పాటు నల్లపాటి శ్రీకాంత్ ఎం రాజారావు ప్రిన్సిపాల్ శివ నాగేశ్వరరావు పిడివై సురేష్ అధ్యాపకులు పాల్గొన్నారు.

### లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ నిర్మాణానికి భక్తుల విరాళం



రొంపిచర్ల, నవంబర్ 26 ప్రభాతవార్త : పట్టణంలోని కోట సెంటర్, లోపల వారి వీధిలో వేంచేసి ఉన్న వీరాంజనేయ సహిత యోగానంద లక్ష్మీ ్మనరసింహస్వామి ఆలయ రాతి నిర్మాణానికి భక్తులు విరాళం అందించారు. వివరాలను బుధవారం కమిటీ సభ్యులు వనమా సాంబశివరావు, వనమా కృష్ణ,కోవూరు బాబు,బత్తుల విష్ణు, వెంకటేశ్వరరావు తెలియజేశారు. నరసరావుపేట పట్టణానికి చెందిన కందికట్ల రామాంజనేయులు నాగమల్లేశ్వరి వారి కుటుంబ సభ్యులు రంగనాయకులు అనురాధ లు స్వామిని దర్శించుకున్నారు. స్వచ్ఛందంగా స్వామివారి ఆలయా నిర్మాణానికి విరాళంగా రూ. 1,00,116లు అందించారు. భక్తులకు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలను, చిత్రపటాన్ని అందజేసి అభినందనలు తెలిపారు.

### ఈపూరు ఎక్సైజ్ స్టేషన్‌లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ఈపూరు,నవంబర్26,ప్రభాతవార్త: ఈపూరు ఎక్సైజ్ స్టేషన్‌లో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ డి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ రచనలో అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. రాజ్యాంగ ప్రవేశికను



ముక్తకంఠంతో పఠించారు. కార్యక్రమంలో సబ్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసరావు,సిబ్బంది పాల్గొన్నారు.

### ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

నూజెండ్ల,నవంబర్26,ప్రభాతవార్త: మండలంలోని పెద్దవరం గ్రామ పాఠశాల నందు భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్





దూపాటి రత్తమ్మ పాల్గొన్నారు. స్కూల్ హెచ్ఎం ఘంటా నాగేశ్వరరావు రాజా ్యంగ దినోత్సవ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించి ప్రవేశికను చదివించారు. వివిధ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సర్పంచ్ రత్తమ్మ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,ఎస్ఎంసి ఛైర్మన్ ఆంజనేయులు,గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

**నూజెండ్ల జెడ్పి స్కూల్......**మండలకేంద్రమైన నూజెండ్ల జెడ్పి స్కూల్ నందు భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులతో మాక్ ఆసెంబ్లీ ఏర్పాటు చేసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించి ప్రవేశికను చదివించారు. క్విజ్,వ్యాసరచన,డ్రాయింగ్ తదితర పోటీల్లో విజేతలైన విద్యార్ధులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు, ఎస్ఎంసి ఛైర్మన్,ఉపాధ్యాయులు,సర్పంచ్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి: మార్కెట్‌యార్డు ఛైర్మన్ మురళీకృష్ణయాదవ్


వినుకొండ,నవంబర్26,ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి అని వినుకొండ వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ మీసాల మురళీకృష్ణయాదవ్ అన్నారు. మండలంలోని పెదకంచర్ల గ్రామంలో రైతున్నా మీ కోసం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో వినుకొండ యార్డు ఛైర్మన్ మురళీకృష్ణయాదవ్,అసిసె ్టంట్ డైరెక్టర్ సిహెచ్ రవికుమార్,లాంపాం శాస్త్రవేత్త ఉమాదేవి,మండల ఏవో జి.వరలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినుకొండ యార్డు ఛైర్మన్ మురళీకృష్ణయాదవ్ మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాల



అభివృద్ధికి,రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను రైతులకు వివరించారు. ప్రభుత్వ అందిస్తున్న పథకాలు,సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని సర్వే కార్యక్రమంలో ప్రతి రైతు పాల్గొనాలని చెప్పారు. కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ సూపర్‌వైజర్ రాఘవయ్య,కూటమి నాయకులు,రైతులు,రైతు సేవా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పోలేరమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

వినుకొండ,నవంబర్26,ప్రభాతవార్త: పట్టణంలోని ఫారెస్ట్ కార్యాలయం సమీపంలో పోలేరమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణ పురోహితులు ఎడవల్లి శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథిగా డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మకె ్కన మాట్లాడుతూ దేవాలయ పునర్నిర్మాణ కార్య ్యక్రమం త్వరితగతిన పూర్తి కావాలని అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నారు. కమిటీ సభ్యులకు తన వంతు సహాయ,సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు.

### డీసీసీబీ ఛైర్మన్ మక్కెన ఆధ్వర్యంలో దీక్షాస్వాములకు సద్ది వితరణ

వినుకొండ,నవంబర్26,ప్రభాతవార్త: తెదేపా నాయకులు,వినుకొండ మాజీ ఎమ్మెల్యే,డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు మనుమరాలు పుట్టిన రోజు పురస్కరించుకొని పట్టణంలోని పెద్ద శివాలయం నందు మకె ్కన దంపతులు,కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప దీక్షా స్వాములకు సద్ది వితరణ చేశారు. ఈ సందర్భంగా మక్కెన




దంపతులను కుటుంబసభ్యులను ఆలయ కమిటీ సభ్యులు,అన్నదాన కమిటీ సభ్యులు శాలువా,పూలమాలలతో ఘనంగా సత్కరించి,సన్మానించారు. మక్కెన మాట్లాడుతూ కఠినమైన



నియమ,నిష్ఠలతో కొనసాగే అయ్యప్ప దీక్ష ఎంతో పవిత్రమైందన్నారు. మాల ధరించిన స్వాములకు అయ్యప్పస్వామి ఆశీసు ్సలు మెండుగా ఉండాలని అలాగే స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆశించారు. కార్యక్రమంలో శివాలయ ఛైర్మన్ కొల్లిపర బాలసుబ్రమణ్యం,అన్నదాన కమిటీ సభ్యులు తుమ్మ వెంకటరెడ్డి,రాపర్ల అనిల్,తిప్పన బోయిన శ్రీను,తాడిపర్తి సంజీవరెడ్డి,వీరిశెట్టి రంగనాయకులు,హనుమల ఎల్లారెడ్డి,చిన్ని ఐరామ్మూర్తి,దోసపాటి గురునాథం,పలువురు నాయకులు, మక్కెన అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో విద్యార్థులచే మాక్ అసెంబ్లీ

రొంపిచర్ల, నవంబర్ 26 ప్రభాతవార్త :భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా మాక్ అసెంబ్లీ నిర్వహణ జరిగింది. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట కలెక్టరేట్లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో పోటీలు జరిగాయి. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను మాక్ అసెంబ్లీలో పాల్గొనటానికి ప్రభుత్వం అవకాశం కలిగించింది. విద్యార్థులను కలెక్టరేట్ ఆహ్వానించి రిసోర్స్ పర్సన్స్ ద్వారా తర్ఫీదు ఇప్పించి , రాజ్యాంగ నిర్మాణం, రాజ్యాంగపీఠిక, మాక్ అసెంబ్లీ నిర్వహణ, హక్కులు, బాధ్యతలు, పలు అంశాలపై అవగాహన కలిగించడం జరిగింది. మాక్ అసెంబ్లీ ప్రధాన భూమిక పోషించారు. గవర్నర్ గా విద్యార్థిని పి శృతి, స్పీకర్ గా ఎస్ ప్రభావతి, ముఖ్యమంత్రిగా వి. మరియ బాబు, ఉప ముఖ్యమంత్రిగా డీ. జయదీప్, హోమ్ మంత్రిగా పి ప్రసన్న,



ఐటీ అండ్ హెచ్ఆర్డి మినిస్టర్ గా ఎస్ రాకేష్, టూరిజం మంత్రిగా ఏ జాహ్నవి, అగ్రికల్చర్ మంత్రిగా కే శాంతి, ప్రతిపక్ష నాయకునిగా షేక్ నస్రీన్, ప్రతిపక్ష ఎమ్మెల్యేలుగా షేక్ బషీరున్నిసా, బి.తేజ, టీ. సాయి కృష్ణ, అధికార పార్టీ ఎమ్మెల్యేగా యన్ .భార్గవ్ లతో అసెంబ్లీని తలపించేలా ఆద్యంతం అద్భుతంగా కార్యక్రమం ప్రదర్శించారు. పల్నాడు డిఇఒ చంద్రకళ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే, డి.ఆర్.ఓ. మురళి, డిప్యూటీ డిఈఓ. సుభాని, ఏ.యమ్ ఓ.పూర్ణ, రిసోర్స్ పర్సన్స్ షేక్ అయేషా సుల్తానా తదితరులు హాజరయ్యారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

తాడేపల్లి,నవంబర్ 26,ప్రభాతవార్త : రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా మంగళగిరి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సెంటర్లో పట్టణ అధ్యక్షుడు ఆకురాతి రాజేష్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మన దేశంలోనే కాక అనేక దేశాల్లో వాళ్ళ రాజ్యాంగాల్లో మన రాజ్యాంగాన్ని ఆధారంగా చేసుకొని పరిపాలన చేస్తున్నారని అలాంటి మహనుభావుడిని మనం స్మరించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వేమారెడ్డి మాట్లాడుతూ మన ప్రియతమ నాయకుడు వైఎస్ జగన్మోహనరెడ్డి విజయవాడ



పిడబ్ల్యు గ్రౌండ్‌లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గుర్తుగా అంబేద్కర్ స్మృతి వనం నిర్మించి జాతికి అంకితం చేయడం జరిగింది.కానీ ఈ కూటమి ప్రభుత్వం ఆ ప్రాంతాన్ని పట్టించుకోకుండా అపరిశుభ్రంగా వదిలేయడం జరుగుతుంది.ఈ కూటమి ప్రభుత్వం కానీ గత ప్రభుత్వాలు గానీ ఆయన రచించిన రాజ్యాంగంతో విధులు నిర్వహిస్తున్నారు కానీ కూటమి ప్రభుత్వంలో లోకేష్ ప్రవేశపెట్టిన రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రాన్ని నడుపుతున్నారు.ఇందుకు నిదర్శనంగానే విజయవాడ అంబేద్కర్ స్మృతివనం వద్ద నిరసన కార్యక్రమం చేస్తున్నామన్నారు.కార్యక్రమంలో వైసీపీ నాయకులు మంగళగిరి పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్,మంగళగిరి మండల అధ్యక్షులు నాలి వేంకటకృష్ణ,మంగళగిరి పట్టణ మహిళా విభాగ అధ్యక్షురాలు సంకే సునీత,గుంటూరుజిల్లా ఉపాధ్యక్షురాలు పచ్చల రత్నకుమారి,గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్‌రాజు,గుంటూరు జిల్లా యాక్టివిటీ కార్యదర్శి మల్లవరపు సుధారాణి,రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ సంయుక్త కార్యదర్శి ఈపూరి ఆదాం,రాష్ట్ర ఎస్టీ విభాగ కార్యదర్శి చిన్నపోతుల దుర్గారావు,రాష్ట్ర యువజన విభాగ సంయుక్త కార్యదర్శి నూతక్కి జోష్,మంగళగిరి పట్టణ ఎస్సీ విభాగ ఉపాధ్యక్షులు కలకోటి చక్రవర్తి,రాష్ట్ర పంచాయితీ రాజ్ విభాగ కార్యదర్శి ఎం.డి.ఫిరోజ్,రాష్ట్ర మైనార్టీ విభాగ కార్యదర్శి గోరేబాబు తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపిఐఐసి బోర్డు డైరెక్టర్ కనికళ్ల చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపిన జవ్వాది



తాడేపల్లి,నవంబర్ 26,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ఇండ స్ట్రీయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన కనికళ్ళ చిరంజీవి ని మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డు చైర మన్ జవ్వాది కిరణ్‌చంద్ దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి,భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు మాదల రమేష్‌బాబు,జాలాది దానియేలు,యోమినేని సుధాకర్‌బాబు,కట్టెపోగు రాజీవ్,తదితరులు ఉన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకు నడుం బిగించండి

మంగళగిరి, నవంబర్ 26, ప్రభాతవార్త: ప్రతి ఒక్క భారతీయుడు రాజ్యాంగ పరిరక్షణకు నడుం బిగించిన నాడే,నవంబర్26 రాజ్యాంగ దినోత్సవ వేడుకలను అర్థవంతంగా జయప్రదం చేసినట్లు అవుతుందని,ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. ఆనాటి రాజ్యాంగ సభకు రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షులుప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని సమర్పించిన ఈ రోజును పురస్కరించుకొని,స్థానిక మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో



పలువురు బీసీ నాయకులు ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేసన మాట్లాడుతూ,అనేక దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి 2 సంవత్సరములు 11 నెలల 18 రోజులు శ్రమించి, ప్రపంచంలోనే అతిపెద్ద అత్యుత్తమ లిఖిత రాజ్యాంగాన్ని అంబేద్కర్ దేశానికందించారన్నారు. స్వేచ్ఛ స్వాతంత్రం సమానత్వం సౌభ్రాతృత్వాలతో భారత్ అలరారేలా రాజ్యాంగం రూపొందించబడిందన్నారు. దేశ ప్రజలందరికీ ప్రాథమిక హక్కులతో పాటు నిర్వర్తించాల్సిన విధులను,దేశాభివృద్ధికి సూచికలుగా పాలకులు నెరవేర్చాల్సిన ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో వారు పొందుపరిచారన్నారు. జాతీయ సమైక్యతసమగ్రతలకు ప్రతీకగా రాజ్యాంగం రూపొందించబడిందన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ ప్రజాస్వామిక గణతంత్ర దేశంగా ఈనాడు భారత్ వేగంగా అభివృద్ధి చెందుతుందంటే అందుకు కారణం భారత అత్యుత్తమ రాజ్యాంగమేనన్నారు. అట్టి రాజ్యాంగానికి ముఖ్యంగా సామాజిక న్యాయానికి తూట్లు పొడిచేలా,ఇటీవల కొనసాగుతున్న కొన్ని పరిణామాలు దేశ ప్రజల్ని ఆందోళనకు గురి చేస్తున్నాయన్నారు . అందుకే ప్రతి ఒక్క భారతీయుడు రాజ్యాంగ పరిరక్షణకు నడుం బిగించి,ఆనాటి రాజ్యాంగ సభ సభ్యుల ముఖ్యంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల్నిలక్ష్యాల్ని నెరవేర్చేందుకు,ఈరోజు దేశ ప్రజలందరూ ప్రతిన బూనాలని శంకరరావు పిలుపునిచ్చారు. ఇంకా ఈ వేడుకలలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్, రాష్ట్ర యువజన అధ్యక్షులు పారేపల్లి మహేష్, బీసీ రాష్ట్ర నాయకులు రామకృష్ణ, గుంటూరు జిల్లా మహిళా కన్వీనర్ కాగితాల స్వాతి, మంగళగిరి నియోజకవర్గ నాయకులు తిరువీధుల కిరణ్, ధనుంజయ్,జయలక్ష్మి పలువురు బీసీ నాయకులు పాల్గొని,అంబేద్కర్ కు ఘన నివాళులర్పించారు.

## 2029 లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అంబేద్కర్ రాజ్యాంగం అమలు

మంగళగిరి, నవంబర్ 26, ప్రభాతవార్త: భారతదేశ సాంస్కృతికి అనుకూలంగా రాజ్యాంగ రూపకల్పనకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ దేశాలలో ఉన్న రాజ్యాంగాలను పరిశీలించి మనకు అనుకూలంగా పొందుపరిచి నేటికి 76 సంవత్సరాలు పూర్తి చేస్తున్న సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పిస్తున్నట్లు మంగళగిరి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ షేక్ సలీం తెలిపారు. భారతదేశ పరిరక్షణ దినోత్సవ సందర్భంగా మంగళగిరి గౌతమ బుద్ధ రోడ్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంగళగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు



పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ షేక్ సలీం మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించి నేటికీ 76 సంవత్సరాలు పూర్తయిందని చెప్పారు ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు సమాన హక్కు కల్పిస్తూ రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలతో సొంత రాజ్యాంగాన్ని అమలు చేస్తుందని ఆరోపించారు స్వాతంత్రం వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ పాలనలో ఎన్నో సంస్కరణలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించిందని చెప్పారు ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు సమాన హక్కులను కల్పిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేసిన ఘనతక కాంగ్రెస్ పార్టీ దేని అన్నారు కుల మతాలకు అతీతంగా అందరికీ సమాన హక్కులు కల్పించేలా రాజ్యాంగాన్ని ఈ దేశంలో అమలు జరపాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వివర్స్ సెల్ చైర్మన్ రామనాథం పూర్ణచంద్రరావు, గుంటూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు షేక్ మున్ని, గుంటూరు జిల్లా కాపు సంఘం సాధికారక చైర్మన్ రెమినిశెట్టి హనుమంతరావు, మంగళగిరి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ఆర్ల వెంకటేశ్వరరావు, జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ బుల్ల సమర్పణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా హయాంలో ఆర్టీసీ డిపో అభివృద్ధి కుంటుపడింది

-ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

పొన్నూరు, నవంబరు 26,ప్రభాతవార్త: ఎంతో పురాతనమైన చరిత్ర కలిగిన పొన్నూరు ఆర్టీసి డిపోను నాటి కాంగ్రెస్ ప్రభుత్వం, వైకాపా ప్రభుత్వాలు నిర్వీర్యం చేశాయని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ విమర్శించారు. స్థానిక ఆర్టీసి డిపోకు నూతనంగా వచ్చిన సూపర్ లగ్జరీ బస్సును ఎమ్మెల్యే నరేంద్రకుమార్ లాంఛనంగా ప్రారంభించారు. నూతన బస్సును పొన్నూరు నుండి తిరుపతికి



నడిపేవిధంగా ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసి డిపో నిర్వీర్యం అయిందన్నారు. డిపోను అభివృద్ధి చేయాలని నిరసన తెలిపితే తమపై అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు నమోదు చేశారని గుర్తు చేశారు. వైకాపా హయాంలో ఆర్టీసి డిపో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక డిపోను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నామన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండు ఎక్స్‌ప్రెస్ బస్సులు, సూపర్‌లగ్జరీ బస్సులు వచ్చాయన్నారు. పొన్నూరు డిపో నుంచి ప్రతి నిత్యం స్త్రీశక్తి పథకం ద్వారా 12వేల మంది ప్రయాణం చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో గ్రామీణ ప్రాంతాలకు కూడా మరిన్ని బస్ సర్వీసులు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను రూపొందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా రీజినల్ మేనేజర్, ఆర్టీసి డిపో మేనేజర్, జనసేన పార్టీ నాయకుడు వడ్రాణం మార్కండేయబాబు, గోవాడ వెంకటకృష్ణారావు, పఠాన్ పిరోజ్‌ఖాన్, యన్నం నాయుడు, మొవ్వా వెంకటకృష్ణ, షేక్ బాజిసాహెబ్, బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, షేక్ కరీముల్లా, వడ్రాణం ఉదయ్, తన్నీరు హరివెంకట శివరామకృష్ణ తదితరులున్నారు.



# బాపట్ల జిల్లా వార్త

## చెరుకుపల్లిలో రాజ్యాంగ దినోత్సవం

చెరుకుపల్లి నవంబర్ 26 (ప్రభాతవార్త): ప్రతి ఒక్కరూ కూడా భారతదేశ రాజ్యాంగాన్ని గౌరవించడమే కాకుండా తూచా తప్పక పాటించాలని తాసిల్దార్ సిహెచ్ పద్మావతి అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం తాసిల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో




పలువురు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని మాట్లాడుతూ భారత రాజ్యాంగం విలువలు ప్రపంచ దేశాలు అన్నిటికన్నా ఉన్నతమైన వని వాటిని చిన్నతనం నుండే విద్యార్థిని విద్యార్థులకు బోధించి పాటించే విధంగా ప్రతి ఒక్కరము కూడా ప్రయత్నించాలని అన్నారు. వివిధ రకాల జాతులు, మతాలు, కులాలు ఉన్నప్పటికీ మన దేశం సమసమానత్వంతో ప్రపంచంలోని మిగిలిన దేశాలన్నిటికీ ఆదర్శనీయమని ప్రతి ఒక్కరు సోదర భావంతో నడుచుకునే విధానాన్ని అలవర్చుకోవాలని డి సి చైర్మన్ ఎంఆర్కే మూర్తి అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు రాజ్యాంగం ప్రాదేశిక అంశాలు, ప్రాథమిక సూత్రాలు గురించి వివరించారు. అనంతరం సామూహిక ప్రమాణాలను నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాసన్, ఎంఈఓ నవీన్, వెలుగు, అంగన్వాడి ,సిబ్బంది చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## 28న మండల పరిషత్ సమావేశం

చెరుకుపల్లి నవంబర్ 26 (ప్రభాతవార్త): ఈనెల 28వ తేదీన మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని బుధవారం తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశంలో మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు అందరూ విధిగా పాల్గొనాలని ఆయన సూచించారు.

## అమ్మవారి ప్రతిష్ట మహోత్సవం

చెరుకుపల్లి, నవంబర్ 26 (ప్రభాత వార్త) : మండలంలోని గుల్లపల్లి గ్రామంలో శ్రీ ఉయ్యూరు వీరమ్మ పేరంటాలు, చింతయ్య స్వామి వారి పరివార ఏ కాహ్నిక ప్రతిష్ట మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామ పెద్దల సహాయ సహకారాలతో నిర్వహించిన ఈ కార్యక్రమం లో రాష్ట్ర



రెవిన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గత మూడు రోజులుగా ప్రముఖ పురోహితులు స్వర్ణ వెంకట శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో విగ్నేశ్వరుని యజ్ఞంతో ప్రారంభమై నిత్య హోమాలతో శాస్త్రోక్తంగా అమ్మవారి, స్వామి వార్ల ప్రతిష్టాపనను కన్నుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాదిమంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండలు, ఉప్పల సాంబశివరావు ,వంగర చక్రవర్తి, సాంబయ్య, బి ఎస్ ఆర్,గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

## ఆంక్షలు సడలించండి...ధాన్యం కొనుగోలు చేయండి

కొల్లిపర,నవంబరు 26 ప్రభాతవార్త: నూర్పిడి చేసిన ధాన్యాన్ని గ్రామాల్లో ఎక్కడి బడితే అక్కడ రోడ్లపై ఆరబోసి ఉంచామని ..ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తేమ 17 శాతం మాత్రమే ఉండాలని ఆంక్షలు కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెళ్ళాలంటేనే పడే పరిస్థితి నెలకొందని..దీనికి తోడు వ్యాపారస్తులు కూడా ధాన్యం కొనుగోలు చేయటానికి ముందుకు రావటం లేదని రైతులు పలు సమస్యలను సబ్‌కలెక్టర్ సంజనసింహ ముందుంచారు.బుధవారం మండల పరిధిలోని తూములూరు




కళ్యాణ మండపాన్ని తనిఖీ చేయటానికి వచ్చిన సందర్భంగా రైతులు పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకొచ్చారు.మరికొందరు జీపిఎస్ సక్రమంగా పనిచేయక పోవటంతో రైతులు ధాన్యం రవాణా చేయటానికి లారీలు కూడా సరైన సమయానికి రావటం లేదని..కొనుగోలు కేంద్రాలలో ఆంక్షలు విధించటం కారణంగా పలు ఇబ్బందులకు గురవుతున్నామని చెప్పారు.ఇన్ని సమస్యలతో రైతులు తప్పని పరిస్థితుల్లో ధాన్యాన్ని అయిన కాడికి అమ్ముకునే పరిస్థితి ఏర్పండిదన్నారు.రైతు సమస్యలు విన్న సబ్‌కలెక్టర్ సంజనసింహ మాట్లాడుతూ ధాన్యాన్ని లోడింగ్‌ను సరైన సమయంలో చేయించటానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.ధాన్యం కొనుగోలు కూడా స్పీడ్‌అప్ చేయించనున్నట్లు చెప్పారు.సబ్‌కలెక్టర్ వెంట తహశీల్ధార్ సిద్ధార్థ,ఇన్‌చార్జి ఎంపీడీఓ భార్గవ్ తదితరులు ఉన్నారు.

## తూములూరు కళ్యాణ మండపాన్ని తనిఖీ చేసిన సబ్‌కలెక్టర్

కొల్లిపర,నవంబరు 26 ప్రభాతవార్త: జిల్లా కలెక్టర్ అన్సారియా ఆదేశాల మేరకు సబ్‌కలెక్టర్ సంజనసింహ మండలంలోని తూములూరులో కళ్యాణ మండపాన్ని తనిఖీ చేసారు.ఎటువంటి అనుమతులు లేకుండా తూములూరులో మర్రెడ్డి సుబ్బారెడ్డి ట్రస్టు సభ్యులు కళ్యాణ మండపాన్ని నిర్మించారని హైకోర్టులో జొన్నల రవిచంద్రశేఖర్ అనే అతను పిటీషన్ దాఖలు చేయటంతో బుధవారం



గుంటూరు డీపీఆర్‌వో నాగసాయికుమార్,తహశీల్ధార్ సిద్ధార్థ,ఇన్‌చారి జ ఎంపీడీవో భార్గవ్‌లతో కలసి కళ్యాణ మండపాన్ని పరిశీలించారు.కళ్యాణ మండపం ట్రస్టు సభ్యులను కళ్యాణ మండపం యొక్క వివరాలను సబ్‌కలెక్టర్ సంజనసింహ అడగటంతో గ్రామస్తుల సహకారంతో వారి ఉపయోగార్థం కోసం కళ్యాణ మండపం నిర్మించటం జరిగిందని ఆమె దృష్టికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ సంజనసింహ మాట్లాడుతూ తూములూరులో నిర్మించిన కళ్యాణ మండంపై కేసు నమోదు అయిందన్నారు.పిటీషన్‌దారుడు గృహాన్ని,కళ్యాణ మండపం నిర్మాణాన్ని తనిఖీ చేయట ం జరిగిందన్నారు.తీసుకున్న సమాచారాన్ని నివేదిక తయారు చేసి జిల్లా కలెక్టర్ కు అందజేస్తామని తెలియజేసారు.

## భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు


పొన్నూరు, నవంబరు 26,ప్రభాతవార్త: మండల, పట్టణ పరిధిలోని పలు దేవాలయాల్లో సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అన్ని శివాలయాల్లో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారికి వివిధ రకాల అభిషేకాలు, విశేషార్చనలు,కళ్యాణోత్సవాలు నిర్వహించారు. సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా స్వామివారి కళ్యాణోత్సవాన్ని తిలకించినా, స్వామివారికి అర్చనలు చేసినా విశేషమైన ఫలితముంటుందని భక్తులు విశ్వాసం. అందులో భాగంగా భక్తులు పెద్ద ఎత్తున



దేవాలయాలకు వెళ్ళి స్వామివారికి పూజలు నిర్వహించారు. స్థానిక సహస్రలింగేశ్వరస్వామివారి దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ సుబ్రహ్మణేశ్వర స్వామివారికి ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దేవాలయం కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాథ్ పర్యవేక్షణలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

## నీటి పొదుపుపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ పెట్టాలి

వెల్లలూరు(పొన్నూరు), నవంబరు 26,ప్రభాతవార్త: నీటిని పొదుపుగా వాడుకోకపోతే భవిష్యత్తులు అనేక రకాలైన ఇబ్బందులు తలెత్తే అవకాశాలున్నాయని సర్పంచి ఇక్కుర్తి మల్లికార్జునరావు అన్నారు. మండల పరిధిలోని వెల్లలూరు గ్రామంలో చేబ్రోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరం ముగింపు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఇంటి పరిసరాలను



పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యక్తిగత శుభ్రత, ఇంటి పరిసరాల పరిశుభ్రత పాటిస్తే అంటు వ్యాధుల నుంచి తప్పుకోవచ్చన్నారు. జలవనరులశాఖ విశ్రాంత అధికారి ఎ.వరప్రసాదరావు మాట్లాడుతూ నీటి వనరులను తల్లిలా గౌరవించాలన్నారు. నీటిని పొదుపుగా ఏ విధంగా వాడుకోవాలో వివరించారు. ఈ విషయాలపై గ్రామంలో పౌరులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచి మల్లికార్జునరావు వాలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ మద్దినేని సుధాకర్, కళాశాల ప్రిన్సిపాల డాక్టర్ వి.శ్రీదేవి, ఉపసర్పంచి సూదా అంకమ్మరావు, ఎంపిటిసీ అంబటి రాఘవయ్య, విద్యాకమిటి ఛైర్మన్ నాగరాజు, కొసనా శ్రీనివాసరావు, సూదా వసంత్, గూడపాటి కాళేశ్వరరావు, పాల్గొన్నారు.

## ఆర్టిసి బస్సులకు ఉచితంగా ఫస్ట్ ఎయిడ్ కిట్లు

తెనాలి మున్సిపాలిటీ నవంబర్26(ప్రభాతవార్త): ఆర్టీసీ డిపో పరిధిలోని బస్సుల్లో ఏర్పాటు చేసేందుకు అవసరమైన ఫస్ట్ ఎయిడ్ కిట్లు ఉచితంగా అందజేసిన అమరావతి సర్జికల్స్ నిర్వాహకులు



సునీల్. బుధవారం ఆర్టిసి డిపో ప్రాంగణంలో పట్టణంలోని గంగానమ్మపేటకు చెందిన అమరావతి మెడికల్స్ నిర్వాహకుడు సునీల్ ఆధ్వర్యంలో,ఇన్చార్జి డిపో మేనేజర్ ఐ.జే.ప్రసాదరావుకు వీటిని అందజేశారు. అనంతరం డిఎం మాట్లాడుతూ,తెనాలి ఆర్టీసీ డిపోలోని బస్సుల్లో ఈ ప్రథమ చికిత్స కిట్లను అందుబాటులో ఉంచుతామని, ప్రయాణికుల ఆరోగ్యానికి భద్రత కలిగించే దిశగా ఆలోచన చేసిన సునీల్ అభినందనీయుడన్నారు.ఈ కార్యక్రమంలో గ్యారేజ్ ఇన్చార్జి అప్పారావు,పలువురు ఆర్టీసీ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## చేనేతబంధు ప్రగడ కోటయ్యకు ఘననివాళి

తెనాలి మున్సిపాలిటీ నవంబర్26(ప్రభాతవార్త): చేనేత రంగ సమస్యల పరిష్కారానికి ప్రగడ కోటయ్య ఎనలేని సేవలు అందించారని, పద్మశాలీయ సంఘీయులు పేర్కొన్నారు. బుధవారం రాజ్యసభ మాజీ సభ్యుడు చేనేత కార్మిక సంఘ నాయకుడు ప్రగడ కోటయ్య 30వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ప్రగడ కోటయ్య నగర్ లో, పట్టణ పద్మశాలీయ బహుత్ తమ సంఘం ఆధ్వర్యంలో ప్రగడ కోటయ్య



విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్లమెంటులో నేత వృత్తిదారులు, చేనేత కార్మికుల సమస్యలపై పోరాడిన ఏకైక వ్యక్తి ప్రగడ కోటయ్య అని,నేతన్నలకు ఆత్మబంధువుగా పద్మశాలీయ సంఘీయులకు వెన్నుదన్నుగా నిలిచి,సంఘ సమస్యలపై నిరంతరం పోరాడిన శ్రామికుడు ప్రగడ కోటయ్య అని,ఈ సందర్భంగా వారు నివాళులర్పించారు. చేనేత రంగ సమస్యల పరిష్కారానికి ప్రగడ కోటయ్య ఎనలేని కృషి చేశారని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలీయ కార్పొరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్ పట్టణ బీసీ సంఘ అధ్యక్షులు జొన్నాదుల వెంకటేశ్వరరావు పలువురు సంఘీయులు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## వైదికమార్గమే లోకహితం: పుష్పగిరి పీఠాదిపతి విద్యా శంకర భారతీ స్వామి.

తెనాలి టౌన్ నవంబర్26(ప్రభాతవార్త):జనబాహుల్యం వైదిక మార్గాన్ని అనుసరించాలని అప్పుడే లోకానికి హితం చేకూరుతుందని జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థాన పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యాశంకర భారతీ స్వామి తమ అనుగ్రహ భాషణం ద్వారా పేర్కొన్నారు.బుధవారం పట్టణంలోని నాజర్ పేట లోఉన్న విద్యా శంకర భారతి నృసింహ సదనాన్ని విద్యా శంకరభారతి స్వామి సందర్శించారు.వేదిక్ బ్రాహ్మణ సేవా సమాఖ్య ప్రతినిధులు ఆయనకు వేద మంత్రాలు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.సేవా సమాఖ్య పర్యవేక్షణలో నిర్మించిన నరసింహ సదనాన్ని సందర్శించిన భారతీ స్వామి సంతోషం వ్యక్తపరిచారు. అనంతరం అనుగ్రహ భాషణంలో మాట్లాడుతూ ధర్మ పరిరక్షణ వేద అభివృద్ధి బ్రాహ్మణుల శ్రేయస్సు కోసం పుష్పగిరి మహాసంస్థానం ఎంతగానో పాటుపడుతున్నదని అన్నారు. ఆ సంకల్పాన్ని గ్రహించిన భక్తురాలు ధార్మిక ప్రచారకర్త అబ్బూరి



వెంకాయమ్మ పీఠానికి రాసి ఇచ్చిన స్థలాన్ని నృసింహ సదనం భవనం నిర్మాణం కోసంగా ఇవ్వడం జరిగిందన్నారు అన్ని వనరులతో నిర్మాణం పనులను చివరి దశకు తీసుకురావడం సంతోషాన్ని కలిగించిందన్నారు.ఇందుకు కంకణ బద్ధులైన బ్రాహ్మణ సేవా సమాఖ్య ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ఇదే భవనంలో వేదధ్వని వినిపించడం ద్వారా లోకానికి శుభం కలుగుతుందన్నారు. వేదమార్గాన్ని ధర్మాన్ని అనుసరించకపోతే మేలు కలగదు అన్న విషయాన్ని గ్రహించాలన్నారు. ప్రతి గ్రామంలో ఒక ధర్మ వేదిక ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెనాలిలో అలాగే అనేక ప్రాంతాలలో పుష్పగిరి పీఠం ద్వారా వేద ధర్మ పరిరక్షణ కోసంగా వేదికలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ధర్మం వేదాన్ని అనుసరిస్తూ నడుస్తుందన్నారు.వేదం లేకపోతే సనాతన ధర్మమే లేదన్న విషయం తెలుసుకోవాలన్నారు. అటువంటి వేదాన్ని అందులోని సారాంశాన్ని గ్రహించాల్సిన అవసరం ఉందన్నారు ఈనాడు సమాజంలో సాంప్రదాయాలను అనేకమంది అనుసరించడం లేదని, వాటి వలన అనర్థాలు కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు.వైదిక కర్మలపై ఇష్టత లేకపోవడం వాటిని ఆచరించకపోవడం వల్ల భగవంతుని అనుగ్రహాన్ని కూడా పొందలేమన్నారు. పలువురు దాతలు నృసింహ సదనం నిర్మాణానికి తమ వంతు విరాళాలను భారతీ స్వామి చేతుల మీదుగా సేవా సమాఖ్య ప్రతినిధులకు అందజేశారు.వేద పండితులు వేద పఠనం చేశారు.వైఖానస సేవా సంఘం ప్రతినిధులు భారతీస్వామికి విఖన సాచార్య స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. భారతీస్వామి భక్తులకు ఆశీర్వచనం అందించి ప్రసాద వినియోగం చేశారు.భక్తులు స్వామికి పాదపూజ చేశారు. ఈకార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షులు అమ్మన్ని సుబ్రహ్మణ్యం,ప్రధాన కార్యదర్శి తాడేపల్లి సూర్యనారాయణ మూర్తి, తాడేపల్లి నాగ సుబ్రహ్మణ్యం, కుందేటి సుబ్రహ్మణ్యం, కామేశ్వరరావు, తాడేపల్లి శివకుమార్,నందివెలుగు విజయసారధి,మేడూరి శ్రీనివాసమూర్తి,దీవి లక్ష్మీ మ్మనరసింహచార్యులు,బుర్ర ప్రభాకర్,తాడేపల్లి ఆంజనేయులు,సామవేదం సత్యనారాయణ,పిరాట్ల వెంకటరమణి,నాగ తులసి, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రతిజ్ఞ గా భావించాలి: సాంబశివుడు

తెనాలి మున్సిపాలిటీ నవంబర్26(ప్రభాతవార్త): రాజ్యాంగ దినోత్సవాన్ని ఒక ప్రతిజ్ఞ భావించాలని, సామాజిక న్యాయం సమానత్వం జాతీయ ఏకత్వం దిశగా ప్రతిరోజు ఒక్కో అడుగు వేస్తూ ఉంటేనే



రాజ్యాంగ స్ఫూర్తి నిజముగా నిలుస్తుందని,తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ చందు సాంబశివుడు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ చందు సాంబశివుడు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం మన దేశపు ఆత్మ అని,అది మన ప్రజాస్వామ్యం ఇచ్చిన అమూల్యమైన వారసత్వమని,రాజ్యాంగం కేవలం పరిపాలన నియమాల పుస్తకం కాదనీ,అది న్యాయం సమానత్వం స్వేచ్ఛ సౌభ్రాతృత్వం వంటి విలువలకు మార్గదర్శక దీపస్తంభం లాంటిదని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రతి పౌరునికి హక్కులను అందించడమే కాకుండా బాధ్యతలను కూడా స్పష్టంగా నిర్ధారించిందని హక్కుల పట్ల మనం ఎంత అప్రమత్తంగా ఉంటామో అలాగే కర్తవ్యాల పట్ల జాగ్రత్తగా నిబద్ధతతో ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం బలపడుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొన్నూరు నాగ సూర్య శశిధరరావు, ఉపాధ్యక్షుడు గుర్రపు ద్వారక శ్రీనివాస్,శివకుమార్,స్టీవెన్ బాబు,కోటేశ్వరరావు,అఖిల్, శ్రీను,మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించిన ఆలపాటి

తెనాలి టౌన్ నవంబర్26(ప్రభాతవార్త): మానవత్వమే ధ్యేయంగా, పేదల మధ్యతరగతి వర్గాల ఆరోగ్యం నిరంతరం శ్రమిస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం తెనాలి నియోజకవర్గానికి చెందిన 27 మందికి వైద్య చికిత్స కోసం,తెనాలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ , మాజీ మంత్రి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ చొరవ మరియు ప్రత్యేక సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం ఆర్ఎఫ్) నుంచి రూ. 14,11,506/



విలువైన చెక్కులు అందించారు.ఈ ఆర్థిక సహాయానికి సంబంధించి లబ్ధిదారులకు, బుధవారం చెక్కులు అందజేశారు. ఆపద సమయంలో ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి,అలాగే ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి లబ్ధిదారులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి భారత పౌరుడిపైనా ఉంది - వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

క్రోసూరు( నవంబర్ 26 ప్రభాతవార్త ): భారత రాజ్యాంగం 76వ దినోత్సవాన్ని పురస్కరించుకొని, మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆదేశాల మేరకు క్రోసూరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేలది అప్పారావు, అనుముల కోటిరెడ్డి, షేక్ గఫూర్, గార్లపాటి దాసు ఆధ్వర్యంలో బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియు డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన గార్లపాటి దాసు మాట్లాడుతూ,"రాజ్యాంగం కేవలం న్యాయవాదుల పత్రం కాదు. ఇది ప్రజాస్వామ్యం, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వానికి పునాది. రాజ్యాంగ పరిరక్షణ ప్రతి భారతీయుడి బాధ్యత," అని అన్నారు. రాష్ట్ర ప్రజలకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు



27-11P8exHMNWJQE 8_27-11P8exHMNWJQE.qxd 27/Nov/25 12:31 AM Page 1



# సిఎం రేవంత్ అభివృద్ధి, దార్శనికత నా విజయానికి మూలం

## గాంధీభవన్‌లో మీడియాతో ఎమ్మెల్యే నవీన్ యాదవ్



బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న నవీన్ యాదవ్

**హైదరాబాద్, నవంబరు 26,ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్ర ప్రజల ఆర్థికాభ్యున్నతికి అనుసరిస్తున్న దార్శనికత నా విజయానికి మూలం అని జూబ్లీహిల్స్ నుంచి నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ అన్నారు. గాంధీ భవన్‌లో బుధవారం జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ 30 ఏళ్లుగా మా కుటుంబం సేవ కార్యక్రమాల్లో నిమగ్నమై ఉందని రాజకీయ అవకాశం రావడంతో మరింతగా సేవ చేయడానికి వీలవుతోందని అన్నారు. టిపిసిసి అధ్యక్షుడిగా రేవంత్ నాయకత్వం నేను గతంలో మా ప్రాంత ప్రజలు కి అండగా ఉండటానికి కాంగ్రెస్ పార్టీలో చేరానని నేను ఎమ్మెల్యే అవ్వాలి అనుకున్న అవకాశం ఉప ఎన్నిక ద్వారా వచ్చిందని ఆయన వివరించారు. మాగంటి గోపినాథ్ చనిపోక పోయిన బైపోల్ వచ్చేదనీ, ఆయన కేసు కోర్ట్ లో ఉన్నపుడే కాలం చేశారని ఆయన చెప్పారు. ఆయన చనిపోవడంతో కేసు వెనక్కి తీసుకొన్నానని తెలిపారు. ఉప ఎన్నికల్లో సపోర్టు చేసిన ఎంఐఎం పార్టీకి కృతజ్ఞతలు జూబ్లీ హిల్స్ అభ్యర్థిగా అవకాశం కల్పించిన ఎఐ సిసి నాయకత్వానికి,సీఎం రేవంత్ రెడ్డి, ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌కు ధన్యవాదాలు అని అన్నారు. నా గెలుపు కోసం కృషి చేసిన సిఎం, టిపిసిసి చీఫ్, కేబినెట్ మంత్రులు, కార్పొరేషన్ చైర్మన్లు స్థానిక నాయకత్వాని ఎంకరేజ్ చేసిందుకు పార్టీ పెద్దలకు ధన్యవాదాలు అన్నారు. ఎమ్మెల్యేగా గెలిపించిన జూబ్లీ హిల్స్ ప్రజలకు రుణపడి ఉంటానని ప్రకటించారు. భారతదేశ రాజ్యాంగ వజ్రోత్సవాల వేళ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. జూబ్లీ హిల్స్ గెలుపు మాదిరి స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మంచి మెజారిటీ ఇచ్చినా జూబ్లీ ప్రజలకి ధన్యవాదాలు అని అన్నారు. జూబ్లీ హిల్స్ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలపెట్టుకుంటాననీ తెలిపారు. జూబ్లీ హిల్స్ అభివృద్ధికి కోసం పనిచేస్తాననీ వివరించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ కోసం కృషి చేస్తాననీ తెలిపారు. అభివృద్ధి పనులను ప్రజలకి అందించటం తో పాటు ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచాక నియోజక వర్గంలోని స్థానిక సమస్యలు నా దృష్టికి వచ్చాయనీ అన్నారు. సోషల్ మీడియాలో నాతో పాటు కుటుంబ సభ్యులను వ్యక్తిగత హానానికి పాల్పడ్డారనిఆవేదన చెందారు. ప్రజలు నాకు అండగా వెన్నంటి ఉన్నారని తెలిపారు. జూబ్లీ హిల్స్ గెలుపు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పై నమ్మకానికి మరింత పెంచిందని చెప్పారు. విలేకరుల సమావేశంలో కార్పొరేషన్ చైర్మన్లు మెట్టు సాయికుమార్, కాల్వ సుజాత, ఒబ్దుల్లా కొత్వాల్, అధికార ప్రతినిధి లింగం యాదవ్, జనరల్ సెక్రటరీ అల్లం భాస్కర్, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.


ఆపరేషన్ జరిగిన రోగితో పాటు వైద్యులు, సూపరింటెండెంట్ ప్రొఫెసర్ వాణి

# గాంధీలో అరుదైన శస్త్రచికిత్స

**సికింద్రాబాద్, నవంబరు 26 ప్రభాతవార్త:** గాంధీ ఆస్పత్రిలో వైద్యులు అరుదైన శస్త్రచికిత్సను నిర్వహించారు. భూపాలపల్లిజిల్లా కు చెందిన 24యేళ్ల విజయ్ కుమార్ శ్వాస తీసుకోవడంలో, మాట్లాడేటప్పుడు ఇబ్బంది పడుతూ ఆసుపత్రిని ఆశ్రయించాడు. గత ఆగస్టు 13న ఆయన విషం సేవించిన కారణంగా ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందాడు. పరిస్థితి తీవ్రత కారణంగా ఆగస్టు 25న ట్రాకియోస్టమీ చేయాల్సి వచ్చింది. సెప్టెంబర్ 5న డిశ్చార్జ్ అయిన తరువాత 15 రోజులకే మళ్లీ శ్వాస సమస్యలు రావడంతో, ఆయన నిమ్స్ ఆసుపత్రిలోని సిటీ సర్జరీ విభాగాన్ని సంప్రదించారు. అక్కడ జరిగిన పరీక్షల్లో సబ్‌గ్లోట్టిక్ ట్రాకియల్ స్టెనోసిస్ ఉన్నట్లు తేలింది. దీనికి బాలూన్ డైలటేషన్ చేపట్టినప్పటికీ రోగి పరిస్థితిలో పెద్దగా మార్పు లేకపోవడంతో శస్త్రచికిత్స అవసరమని నిర్ణయించారు. అయితే ఈ శస్త్రచికిత్సకు అధిక ప్రమాదం ఉండటం, ఆర్థిక ఇబ్బందులు ఉండటం వల్ల మొదట వైద్యులు కాన్సర్వేటివ్ ట్రీట్మెంట్ కొనసాగించారు. ఆ తరువాత రోగి గాంధీ ఆసుపత్రిలోని సిటీ సర్జరీ విభాగాన్ని సంప్రదించి, అక్కడ చేర్పించి పూర్తిస్థాయి పరిశీలన అనంతరం శస్త్రచికిత్స జరుపడానికి నిర్ణయించారు. నవంబర్ 12న విజయ్ కుమార్‌కి ట్రాకియల్ రీసెక్షన్‌తో పాటు అనస్టమోసిస్ శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు. శస్త్రచికిత్స నిర్వహించిన వైద్యుల బృందంలో డాక్టర్ జి. రవీంద్ర (సీటీవీఎస్ హెచ్.ఓ.డి), డాక్టర్ ఎం. త్రిభువన్ కుమార్ (అసోసియేట్ ప్రొఫెసర్, సీటీవీఎస్), డాక్టర్ వై. హర్షిత (అసిస్టెంట్ ప్రొఫెసర్, సీటీవీఎస్) , డాక్టర్ రాజశేఖర్ (సీటీవీఎస్) డాక్టర్ భానోదయ (నివిగి హెచ్.ఓ.డి), డాక్టర్ మురళి, డాక్టర్ కిరణ్, డాక్టర్ షేఖర్ తదితరులు ఉన్నారు. ఈ శస్త్రచికిత్స విజయవంతం కావడంతో రోగి ఆరోగ్యం మెరుగుపడుతోందని వైద్యులు తెలిపారు. గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వాణి, అడ్మినిస్ట్రేషన్ విభాగం ఆర్.యం.ఓలు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డాక్టర్ నవీన్, డాక్టర్ హసితలు వైద్య బృందాన్ని అభినందించారు. సూపరింటెండెంట్ డాక్టర్ వాణి ఈ సందర్భంగా మాట్లాడుతూ లక్షల విలువైన వైద్యం గాంధీ ఆసుపత్రిలో ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు, వైద్య బృందం ఈ ఆపరేషన్ విజయవంతం కావడంతో తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. వైద్య బృందానికి ధన్యవాదాలు తెలిపారు.

# బిసి రిజర్వేషన్‌ను ఉద్దేశపూర్వకంగా అడ్డుకొంటున్న బిజెపి

## అరాచకశక్తులు రాజ్యాంగాన్ని మార్పు చేయాలని చూస్తున్నాయి: టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్


బుధవారం నీలకంఠేశ్వర్ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, నవంబరు 26ప్రభాతవార్త:** బిజెపి ఉద్దేశ్యపూర్వకంగా బిసి రిజర్వేష్ అడ్డుకొంటుందని ఆరోపించారు. బుధవారం నిజమాబాద్‌లోని కంఠేశ్వర్ సమీపంలోని నీలకంఠేశ్వర్ ఆలయంలో టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం పరిసరాల్లో ఆయన పర్యటించి ఆలయ వైభవం, అభివృద్ధి వివరాలను అర్చకులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు, వేధోచరణల మధ్య టిపిసిసి చీఫ్‌కి ఆలయ అర్చకులు, దేవాధికారులు ఘన స్వాగతం పలికారు. పూర్ణకుంభంతో స్వాగత సత్కారం అందించారు. యూత్ కాంగ్రెస్‌తో కలిసి వెళ్ళి ఢిల్లీలో ధర్నా చేసినా కేంద్రంలోని ఢిల్లీ పాలకులకు కనువిప్పు కలుగలేదని 42శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి వారికి చేతులు రావడంలేదని ఆవేదన చెందారు. గ్రామసర్పంచ్‌లు లేక గ్రామపాలన కుటుంపడుతోందని అందుకే ఎన్నికలు జరుపాల్సి వస్తోందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలలో బిజెపి గెలవడం ఒక కలగా ఆయన అభివర్ణించారు. బిసి రిజర్వేషన్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉందని అన్నారు. బిసి రిజర్వేషన్ ఇచ్చే ప్రక్రియ కాంగ్రెస్‌పార్టీ ఆపలేదని ఆయన స్పష్టం చేశారు. భారత రాజ్యాంగం కేవలం చట్టాల సమాహారమాత్రమే కాకుండా, స్వాతంత్ర్య కోసం పోరాడిన వీరుల కలలు, త్యాగాలు, సంకల్పాలను ప్రతిబింబించే మహత్తర గ్రంథమని టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. విలేఖరులతో మాట్లాడతూ రాజ్యాంగ వజ్రోత్సవాల సందర్భంగా తెలంగాణ ప్రజాలకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాజ్యాంగం మన ప్రజాస్వామ్య వ్యవస్థకు, సమాఖ్యస్ఫూర్తికి బలమైన పునాది అని ఆయన అభిప్రాయపడ్డారు. లౌకికత, సమానత్వ భావనలను సూచించే ప్రాథమిక పత్రంలా పని చేస్తుందని పేర్కొన్నారు. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సహా అన్ని రాజ్యాంగ నిపుణుల సలహాలు సంప్రదింపులు జరిపి సమాఖ్య స్ఫూర్తి, బహుభాషల పుట్టినిల్లైయిన భారత దేశంలో అందరికి ఆచరణయోగ్యమైన రాజ్యాంగంను మనకు అందించారిన అన్నారు. బిఆర్ అంబెద్కర్‌కు నివాళి తెలపడం ప్రతి భారతీయుడి కర్తవ్యమని గుర్తుచేశారు.. అనేక భాషలు, సంస్కృతులు, మతాలున్న భారత దేశాన్ని ఐక్యంగా ముందుకు నడిపించే శక్తిగా రాజ్యాంగాన్ని గుర్తించాలనీ అన్నారు. నేటి యువతకు రాజ్యాగాన్ని చదవటం, అర్థం చేసుకోవటం అత్యంత కీలకమని, ప్రజాస్వా మ్యంలో పౌర బాధ్యత ఓటు వేయడం మాత్రమే కాకుండా రాజ్యాంగ విలువలను గౌరవించి వాటిని ఆచరణలో పెట్టుకోవడమే నిజమైన బాధ్యతనని ఆయన గుర్తుచేశారు. రాజ్యాంగ దినోత్సవం మన ప్రజాస్వామ్య భవిష్యత్తు కోసం రాజ్యాంగ విలువల పరిరక్షణకు అంకితభావాన్ని పునరుద్ఘాటించుకునే సమయం అని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. దేశ అభివృద్ధి పథంలో రాజ్యాంగమే శాశ్వత మార్గదర్శి అని ఆయన అభిప్రాయపడ్డారు. భారత రాజ్యాంగ వజ్రోత్సవాల వేల రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను స్మరించుకుంటు నివాళులు అర్పిస్తున్నామని ఆయన తెలిపారు. భారత రాజ్యాంగం యావత్ ప్రపంచంలోకెల్లా గొప్ప రాజ్యాంగం మనదని అన్నారు. ప్రతి పౌరుడు రాజ్యాంగ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాల్సిన అవసరం ఉందనితెలిపారు.. దేశంలో కొన్ని అరాచక శక్తులు రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నాయనీ హెచ్చరించారు. గాంధీ, నెహ్రూను మరిపించి దేశ చరిత్రను తిరగరాసే కుట్ర జరుగుతుందని అన్నారు. విద్యా వంతులు, మేధావులు అరాచక శక్తుల కుట్రలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు భారత రాజ్యాంగం ఇతర దేశాలకు స్ఫూర్తి అని ఆయన తెలిపారు.

## ప్రజాసామ్యాన్ని పరిరక్షిద్దాం

### కాంగ్రెస్ అధికార ప్రతినిధి లింగం

**హైదరాబాద్,నవంబరు26,ప్రభాతవార్త:** రాజ్యాంగాన్ని రక్షిద్దాం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి లింగం యాదవ్ అన్నారు.గాంధీ భవన్‌లో బుధవారం కాంగ్రెస్ అధికార ప్రతినిధి లింగం యాదవ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడటంతో రాహుల్ గాంధీ ఎనలేని పోరాటం చేస్తున్నారని తెలిపారు. దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజ్యాంగం పై దాడి చేస్తున్నదని అణగారిన వర్గాల హక్కులను హరించేలా వ్యవహరిస్తున్నదని దుయ్యబట్టారు. మనుస్మృతిని అమలు చేయాలని బిజెపి కుట్రలు చేస్తోందన్నారు. మరోవైపు ప్రజాస్వామ్యం కోసం కాంగ్రెస్ రాహుల్‌గాంధీ పోరుచేస్తుంటే ఆయనపై కూడా విమర్శలు చేస్తూ దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో రాజ్యాంగ వ్యవస్థలపై దాడి జరగడాన్ని ప్రజలు అడ్డుకోవాలనికోరారు. కాంగ్రెస్‌పార్టీకి అండగా ప్రజాస్వామం కోసం మేధావులు, విద్యావంతులు మేల్కొని ముందకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగా వజ్రోత్సవాల వేళ టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. మీడియా సమావేశంలో పాల్గొన్న వైస్ ప్రెసిడెంట్ కుమార్ రావు, కైలాష్ కుమార్,డాక్టర్ అన్సారీ, మిద్దే శ్రీని వాసులు, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయాలి

## దీక్ష శిబిరంలో రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య


దీక్ష శిబిరంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, సిరికొండ మధుసూదన చారి, ఆర్.నారాయణ మూర్తి తదితరులు

**హైదరాబాద్ నవంబరు 26ప్రభాతవార్త:** జిఓ 46ను ఉపసం హరించుకుని, 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం ముందుకు రావాలని రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. కోర్టులో వాదనలు పూర్తికాకముందే, రాజ్యాంగ బద్ధంగా తయారు చేసిన జి ఓ 09ను రద్దు చేయకుండానే మరో జీవో విడుదల చేయడం, అలాగే ఎన్నికల కమిషన్ ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉద్యమ కార్యాచరణలో భాగంగా బుధవారం విద్యానగర్ బీసీ భవన్‌లో ఆర్. కృష్ణయ్య ఒక రోజు రిలే నిరాహార దీక్షను చేపట్టారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహనరావు అధ్యక్షత వహించారు. దీక్ష శిబిర ప్రాంగణంలో ఆర్. కృష్ణయ్య ప్రసంగిస్తూ బీహార్ ఎన్నికలు ముగియగానే చడి చప్పుడు కాకుండా రిజర్వేషన్లను 42 శాతం నుంచి 22 శాతం తగ్గిస్తూ జీవో నెంబర్ జారీ చేయడం దారుణమని అన్నారు. రిజర్వేషన్ లను 17 శాతం తగ్గించి తీవ్ర అవకతవకలు పాల్పడ్డారన్నారు. జి ఓ 46 కారణంగా పలు జిల్లాల్లో, అనేక మండలాల్లో, గ్రామాల్లో బీసీలకు ఒక్క సర్పంచ్ లేదా వార్డు సభ్యుని సీటు కూడా కేటాయించలేదని, దాదాపు 1200 సర్పంచ్ పదవులు దక్కకుండా పోయాయని, లెక్కల తో సహ అధికారికంగా వివరించారు. ఈ మోసాన్ని ఖండిస్తూ ఈ నెల 29న రహదారుల దిగ్బంధం చేపట్టాలని ఆర్. కృష్ణయ్య పిలుపునిచ్చారు. రిజర్వేషన్ల అమలు అయ్యేంత వరకు ఉద్యమాలను ఆపేది లేదని, అవసరమైతే రోజురోజుకు ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. శాసనమండలి ప్రతి పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న బి.సి వ్యతిరేక చర్యను ఖండించారు. డా. వకుళాభరణం కృష్ణమోహనరావు మాట్లాడుతూ కాంగ్రెస్ అంటే మోసం అనేది ప్రజలకు తెలిసి పోయిందన్నారు.

సినీ దర్శకుడు, నిర్మాత, నటుడు ఆర్. నారాయణ మూర్తి మాట్లాడుతూ, రేవంత్ ప్రభుత్వం ఇలా వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. బీసీ యునైటెడ్ ఫ్రంట్ చైర్మన్ పాలూరు రామకృష్ణయ్య మాట్లాడుతూ ఉద్యమాన్ని తీవ్రతరం చేసి హక్కులు సాధించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. రాష్ట్ర బీజేపీ బిసి మోర్చా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ మాట్లా డుతూ బీజేపీ పెంచిన రిజర్వేషన్లు పూర్తిస్థాయి మద్దతు ఇస్తుందని తెలిపారు. జాతీయ బీసీసంక్షేమ సంఘం కోఆర్డినేటర్ డా. ర్యాగ అరుణ్ కుమార్ మాట్లా డుతూ రాష్ట్రం తప్పులు చేసి కేంద్రంపై ఆరోపణలు చేయడం అవివేకమని పేర్కొన్నారు.

బి.సి.నాయకులూ నీల వెంకటేష్, గోరేగె మల్లేష్, జిల్లపల్లి అంజి, గుజ్జ సత్యం, మోడీ రాందేవ్, భూమన్న యాదవ్, అనురాధ గౌడ్, అనం తయ్య, రాజేందర్, బాణాల అజయ్, ఎం. పృథ్వి గౌడ్, జి. పద్మ, శివ యాదవ్, భీం రాజ్, అరవింద్ స్వామి, కిషోర్ యాదవ్, రాజు గౌడ్, బాలయ్య, ప్రీతం తదితరులు పెద్ద ఎత్తున దీక్షలో పాల్గొన్నారు.

# పంచాయతీలను నిర్వీర్యం చేసిన కాంగ్రెస్

## స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి బిజెపి శ్రేణులు సిద్ధం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు



**హైదరాబాద్,నవంబరు 26,ప్రభాతవార్త:** తెలంగాణలో పంచాయతీ వ్యవస్థను కాంగ్రెస్‌పార్టీ నిర్వీర్యం చేసిందని గ్రామపంచాయతీలు,మండల,జిల్లా పరిషత్ ఎన్నికలు జరపకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల ప్రవాహంను అడ్డుకొందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఆరోపించారు. బుధవారం పంచాయతీ ఎన్నికలపై బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో స్థానిక ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన విధానాలను చర్చించారు. బిజెపి అధ్యక్షుడు రాష్ట్రచందర్ రావు మాట్లాడుతూ అన్ని స్థానాల్లో బిజెపి పోటీ చేసేలా చర్యలు తీసుకొంటున్నామని, అదేవిధంగా కేంద్రం నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతోందని ప్రజల్లోకి తీసుకొని వెళ్లడానికి ఈ ఎన్నికలు ఒక సాధనంగా ఎంచుకోవాలని అన్నారు. తెలంగాణలో పంచాయతీ ఎన్నికలపై బిజెపి కీలక నిర్ణయం తీసుకుంది. వార్డు మెంబర్ స్థాయి, సర్పంచ్ నుంచి ఎంపిటిసి,ఎంపిపి,జడ్పీటిసి,జిల్లా పరిషత్ వరకు స్థానిక సంస్థలలో పైకి కనపడే ఐదు అంచలలో క్షేత్రస్థాయిలో ప్రజాప్రతినిధులను గెలిపించుకొని ఒకవైపు దైవధార్మిక కార్యక్రమాలతో ప్రజలను సంఘటిత పరుస్తూ, అభివృద్ధిని మేళవించి రానున్నశాసనసభ ఎన్నికల్లో ప్రభావంచూపేందుకు బలమైన పునాది ఏర్పాటు చేసుకోవాలని కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్ సూచించారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలలో పంచాయితీలను పూర్తిగా నిర్వీర్యం చేసిన కాంగ్రెస్ పార్టీ ఏ ముఖం పెట్టుకొని ఎన్నికల్లో పోటీ చేస్తుందని ప్రశ్నించారు. గ్రామ పంచాయతీలన్ని దివాళా కాళా తీసే పరిస్థితికి బిఆర్ఎస్ తీసుకువస్తే దాన్ని కొనసాగించింది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. రైతు వేదికలు, హరితహారం, శ్మశానవాటికలు ఏవి కట్టినా అవన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులేనన్నారు. ఏ పని కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా కేటాయించలేదన్నారు. ఉపాధి హామీ పథకం నిధులు కూడా డైవర్ట్ చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీ, కెసిఆర్‌దేనన్నారు. గ్రామీణ పేదలను బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నాయని ధ్వజమెత్తారు.కామారెడ్డి డిక్లరేషన్ బూటకం అని తేలిపోయిందని బిసిలను ఏ రకంగా మోసం చేయాలని సూటికి నూరు శాతం కాంగ్రెస్ మోసం చేసిందని కాసం వెంకటేశ్వర్లు విమర్శించారు. మహిళలకు పండగలకు చీరలను పెడతారు. కానీ ఇవాళ రాష్ట్రంలో తద్దినాలకు చీరలను పంచిపెడుతున్న పరిస్థితి కనిపిస్తోందని విమర్శించారు. రెండు బతుకమ్మ పండగలు పోయినా ఇవ్వని చీరలు గ్రామపంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ వస్తుందనగా హడావుడిగా పంపిణీ ప్రారంభించారని ఆరోపించారు. ఎలక్షన్స్ ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో వెంటనే చీరలు పంచుతూ మున్సిపాలిటిల్లో మాత్రం పంచడం లేదని ఇదంతా ఎన్నికల కోసమే చేస్తున్నారని అర్థం అవుతోందన్నారు. చీరలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పంపిణీ చేస్తున్నారని ఈ చీరలకు నిధులు ప్రభుత్వం నుంచి కేటాయించారా లేక గాంధీ భవన్ నుంచి కేటాయించారా అని నిలదీశారు.

## రోస్టర్ విధానాన్ని సరిచేసి మాలలకు న్యాయం చేయాలి: చెన్నయ్య



అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రదర్శన నిర్వహిస్తున్న మాల నాయకులు

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 26 ప్రభాత వార్త:** దేశ పౌరులందరికి రాజ్యాంగం, స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వం అందించిన గొప్ప మేధావి డా.బి.ఆర్.అంబేద్కర్ అని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల వెంకటేశ్వర్లు కొనియా డారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ట్యాంక్‌బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన సందర్భంగా వారు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ విధానంలో మాలలకు ప్రభుత్వం అన్యాయం చేసిందని ఆరోపించారు. రాజ్యాంగ బద్ధమైన హక్కులను ప్రభుత్వం కాలరాస్తూ విద్యా, ఉద్యోగ అవకాశాలను మాలలకు దక్కనీయకుండా చేసిందని వారు విమర్శించారు. కుట్రపూరితంగా తయారు చేసిన రోస్టర్ పాయింట్ల కేటాయింపును సరిచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంబేద్కర్ ఇచ్చిన భిక్షతో ఎన్నికైన మాల ప్రజాప్రతినిధులు అట్టడుగున ఉన్న మాలల కోసం గోంతు విప్పాలని, మాలల పట్ల నిరంకుశంగా వ్యవహ రిస్తున్న పాలకులకు తగిన గుణపాఠం చెప్పాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు రమేష్, బైండ్ల శ్రీనివాస్, ఎం.సరళ తదితరులు పాల్గొన్నారు.

## బిసిల రిజర్వేషన్ల సాధన కోసం గల్లీ నుంచి ఢిల్లీ వరకు పోరాటాలు

### 30న చలో హైదరాబాద్, 8, 9 తేదీలలో పార్లమెంట్ ముట్టడి


వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్. చిత్రంలో గుజ్జ కృష్ణ, వేముల రామకృష్ణ తదితరులు

**హైదరాబాద్(సైఫాబాద్), నవంబరు 26 ప్రభాత వార్త:** ఎన్నికల షెడ్యూల్డ్‌తో సంబంధం లేకుండా బిసి జెఎసి ఉద్యమాన్ని గల్లీ నుంచి ఢిల్లీ వరకు తీవ్రతరం చేస్తామని రాష్ట్ర బిసి జాక్ చైర్మన్ జాజులు శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. ఇందులో భాగంగా ఈ నెల 30న 'చలో హైదరాబాద్' పేరిట ఇందిరాపార్కు వద్ద 'బిసిల రాజకీయ యుద్ధభేరి సభను వేలాది మందితో చేపడుతున్నామని చెప్పారు. ఈ మేరకు బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. డిసెంబరు 8, 9 తేదీలలో 'చలో ఢిల్లీ' పేరిట పార్లమెంట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించకపోగా 2019లో జరిగిన సర్పంచ్ ఎన్నికల కంటే త్వరలో జరగనున్న ఎన్నికల్లో నిట్ట నిలువున అన్యాయం చేసిందని, రోస్టర్ విధానం పేరుతో బిసిలను తడిగుడ్డతో గోంతు కోసిందని ధ్వజమెత్తారు. బిసిలకు రావాల్సిన జనరల్ స్థానాలను ఓసిలకు కేటాయించిందని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బిజెపి పార్టీలు బిసిలకు ద్రోహులుగా మారాయని విమర్శించారు. బిసిలకు ఇంత అన్యాయం జరుగుతున్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, సింఎ రేవంత్‌రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ స్పందించకపోవడం దారుణమన్నారు. ఈ సమావేశంలో బిసి జాక్ నేతలు గుజ్జ కృష్ణ, వేముల రామకృష్ణ, పెరిక సురేష్, శ్యాం, శేఖర్, కుల్కచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు

# పౌల్ట్రీరంగానికి పెరుగుతున్న ఆదరణ

## చికెన్, గుడ్ల ఉత్పత్తిలో తెలంగాణ టాప్

### మంత్రులు తుమ్మల, పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, నవంబరు 26,ప్రభాతవార్త:** తెలంగాణలో పౌల్ట్రీరంగానికి ఆదరణ పెరుగుతుందని గుడ్లు, చికెన్ ఉత్పత్తిలో తెలంగాణ ముందు వరుసలో ఉందని మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్‌లు అన్నారు. ఈమేరకు బుధవారం మూడు రోజులపాటు హైటెక్స్‌లో నిర్వహిస్తున్నట్టు పౌల్ట్రీ ఎగ్జిబిషన్‌ను వారు సందర్శించి స్టాల్స్ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పౌల్ట్రీ ఎగ్జిబిషన్ నిర్వహించడం ద్వారా ఔత్సాహికులకు ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయని అన్నారు. పౌల్ట్రీ రైతులు ఉపయోగపడే అధునాతన టెక్నాలజీ నీ ఉపయోగించి తక్కువ సమయంలో శ్రమ లేకుండా వాడే విధంగా దాన మిషన్లు , గుడ్లను తీసుకోవడం ఉపయోగించే అదునిక పరికరాలు రైతులకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన వ్యవసాయం వ్యవసాయేతర పరిశ్రమలకు ఎంతో ప్రాధాన్యం కల్పిస్తున్నారు ఫార్మా, సీడ్, వ్యవసాయ రంగంలో తెలంగాణ దేశంలో ముందు వరుసలో ఉండాలి అనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది తెలిపారు. పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ మాట్లాడుతూ వికసిత్ భారత్ దిశగా, స్థిరమైన పౌల్ట్రీ భవిష్యత్తుకు దారితీస్తూ సస్టైనబుల్ ఫీడ్ సొల్యూషన్స్, ఆటోమేషన్, పౌల్ట్రీ వ్యాధులు, ఎరువుల నిర్వహణ, భవిష్యత్ ఉద్యోగావకాశాలు వంటి ముఖ్యమైన అంశాలపై దృష్టిసారించామన్నారు. ప్రస్తుతం భారతదేశం గుడ్ల ఉత్పత్తిలో రెండవ స్థానం బ్రాయిలర్ మాంస ఉత్పత్తిలో నాలుగో స్థానంలో ఉందన్నారు. మాంసం ఉత్పత్తిలో ప్రతి సంవత్సరం 8 నుంచి 10 వృద్ధి చెందుతుందని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థకు రూ.1.35 లక్షల కోట్లకు పైగా తోడ్పడుతూ, పోషకాహారం, గ్రామీణాభివృద్ధి, ఉద్యోగావకాశాల పెరుగుదలకు కీలకంగా ఉందని అన్నారు. ఈ ఎగ్జిబిషన్ కు 50 దేశాల నుంచి 500కిపైగా ఎగ్జిబిటర్స్, 40,000కుపైగా సందర్శకులు పాల్గొంటారని తెలిపారు. అలాగే గురువారం సిఎం రేవంత్‌రెడ్డి ఎగ్జిబిషన్‌కు రానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌల్ట్రీ ఇండియా ట్రెజరర్ శ్రీకాంత్, చక్రధర్‌రావు, తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షుడు కె. మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు వి. నరసింహారెడ్డి, దేశ విదేశాలనుండి పౌల్ట్రీ రైతులు పాల్గొన్నారు.

# భద్రతా ప్రమాణాల్లో అగ్రగామి తెలంగాణ ఆర్‌అండ్‌బి శాఖ

## సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణానికి ఎన్ఎస్‌సిఐ ప్రశంసలు

### అధికారులను అభినందించిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్,నవంబరు 26,ప్రభాతవార్త:** నిర్మాణాల్లో భద్రతా ప్రమాణాల అమలులో విశేష ప్రతిభ కనబరుస్తూ తెలంగాణ రోడ్లు-భవనాల శాఖ జాతీయస్థాయిలో గుర్తింపు పొందింది. నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రకటించిన జాతీయ భద్రతా అవార్డును రాష్ట్ర ఆర్‌అండ్‌బి శాఖ ఎంపికైంది. వరంగల్ రంగంపేటలో నిర్మాణం జరుగుతున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనుల్లో భద్రతా ప్రమాణాలు, పర్యవేక్షణ, కార్మిక భద్రత చర్యలు సమర్థంగా అమలైనందుకు ఈ అవార్డు లభించింది. ఎన్ఎస్‌సిఐ పరిశీలనలో భాగంగా ప్రాజెక్టు అమలు విధానం, భద్రతా ప్రోటోకాల్‌లు, మానిటరింగ్ సిస్టమ్, ప్రమాద నివారణ చర్యలు వంటి అంశాలను విశ్లేషించగా, రాష్ట్రం పాటించిన విధానం ఆదర్శంగా నిలిచిందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రోడ్లు-భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ"ప్రభుత్వం చేపడుతున్న నిర్మాణాల్లో భద్రత అత్యంత ప్రాధాన్యం పొందుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రాజెక్టులు వేగంగా పూర్తవడంతో పాటు నాణ్యత, భద్రత, స్థిరత్వం కచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. గత పది సంవత్సరాల్లో రాష్ట్రంలో ఆర్ అండ్ బి పరిధిలో సుమారు ఒక కోటి చదరపు అడుగుల ప్రభుత్వ నిర్మాణాలు జరిగితే,ప్రజా ప్రభుత్వం ఏర్పాటైనేను ఆర్ అండ్ బి శాఖ మంత్రి అయిన ఈ రెండు సంవత్సరాల్లోనే దాదాపుగా అదే స్థాయిలో కోటి చదరపు అడుగులు నిర్మాణాలు జరుగుతుండడం, ఆర్ అండ్‌బి శాఖ పనితీరుకు నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు". "అధునాతన

## సురక్షిత నిర్మాణాలకు జాతీయ అవార్డు

ఇంజినీరింగ్ పద్ధతులు, మానిటరింగ్, డిజిటల్ టెక్నాలజీల వినియోగం నిర్మాణాల్లో సమర్థవంతత పెంచుతుందని మంత్రి తెలిపారు. వేగం మాత్రమే కాదు భద్రత, నాణ్యత కూడా సమానంగా ఉండాలి అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం" అని తెలిపారు. ఈ అవార్డుతో తెలంగాణ ఆర్ అండ్‌బిశాఖ ప్రజా నిర్మాణాల్లో భద్రతా ప్రమాణాలు అమలు చేసే ఉత్తమ ప్రభుత్వ శాఖల జాబితాలో నిలిచేలా కృషి చేసిన అధికారులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. గురువారం ఢిల్లీలో ఆర్ అండ్ బిశాఖ తరుపున సి.ఈ రాజశ్వర్ రెడ్డి నేతృత్వంలోని బృందం అవార్డు అందుకోనుందని చెప్పారు.

27-11Pg5 9_27-11Pg5.qxd 26/Nov/25 10:40 PM Page 1





# పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ జైలులో హత్యకు గురయ్యారా?

## ఆడియాలా జైలువద్ద ఇమ్రాన్ సోదరీమణులపై పోలీసుల దాడి

### పిటిఐ కార్యకర్తలను కూడా చెల్లాచెదురుచేసిన జైలు అధికారులు

### హత్యచేసారనే నిష్పాక్షిక విచారణ జరపాలని సోదరీమణుల డిమాండ్

**రావల్పిండి, నవంబరు 26:** పాక్ మాజీ ప్రధాని, పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ పార్టీ అధినేత హత్యకు గురయ్యారంటూ ప్రచారం జరుగుతున్నది. జైలులో ఉన్న ఆయనను హింసించి చంపారని నిఘా సంస్థ ఐఎస్ఐ, ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఈ కుట్రకు పాల్పడ్డారన్న వార్తలు వైరల్‌గా మారాయి. అయితే, ఈ వార్తలో ఎంత వరకు నిజం ఉన్నది అన్నది మాత్రం తెలియలేదు. పాక్ ప్రభుత్వం ఈ అంశంపై స్పందించలేదు. ఇందుకు సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. అయితే, ఇమ్రాన్ ఖాన్ సోదరిమణులు, ఇతర కుటుంబ సభ్యులను మంగళవారం జైలులోకి అనుమతించకపోవడంతో అనుమానాలకు తావిచ్చింది. ఇమ్రాన్ ముగ్గురు సోదరీమణులు ఆయన్ను కలిసేందుకు ప్రయత్నించారు. ముఖ్యంగా నొరీన్ ఖాన్, అలీమా ఖాన్, ఉజ్మా ఖాన్‌లు సోదరుడి కోసం జైలు వద్దకు వెళ్లగా తమపై పోలీసులు తీవ్రంగా దాడి చేశారని ఆరోపించారు. రావల్పిండిలోని అదియాలా జైలు వెలుపల తమను, తమ పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్‌ఎఇన్సాఫ్ (పిటిఐ) మద్దతుదారులను పోలీసులు హింసించారని ఆరోపించారు. గత మూడు వారాలకు పైగా తమ సోదరుడిని కలిసేందుకు అనుమతించకపోవడంతో ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన చెందుతూ తాము శాంతియుతంగా నిరసన తెలియజేసినట్లు వివరించారు. కానీ పంజాబ్ పోలీసులు మాత్రం తమపై ఉద్దేశపూర్వకంగానే దాడి చేశారని ఇమ్రాన్ ఖాన్ సోదరీమణులు ఆరోపించారు. ఈ ఘటనపై పంజాబ్ పోలీసు చీఫ్ ఉస్మాన్ అన్వర్‌కు రాసిన లేఖలో ఈ హింస ఘోరమైనది పణాళికాబద్ధమైనది, ఎలాంటి ప్రేరణ లేకుండా పోలీసు సిబ్బందితో నిర్వహించబడింది" అని పేర్కొన్నారు. నిరసన తెలుపుతున్న సమయంలో రోడ్లను గానీ, ప్రజల కదలికలను గానీ తాము అడ్డుకోలేదని నొరీన్ నియాజీ తెలిపారు. అలాగే ఎలాంటి హెచ్చరిక లేకుండా ఆ ప్రాంతంలోని వీధి దీపాలు అకస్మాత్తుగా ఆపేశారు. ఉద్దేశపూర్వకంగా ఆ ప్రాంతాన్ని చీకట్లోకి నెట్టారు. దాని తర్వాత పంజాబ్ పోలీసు సిబ్బంది ఘోరమైన, ప్రణాళికాబద్ధమైన దాడి చేశారు" అని నొరీన్ వివరించారు. 71 ఏళ్ల తనను జుట్టు పట్టుకుని బలంగా నేలపైకి తోసి, రోడ్డుపై లాక్కెళ్లారని, దీని ఫలితంగా తనకు గాయాలు అయ్యాయని నొరీన్ తీవ్రంగా ఆరోపించారు. జైలు బయట ఉన్న ఇతర మహిళలను కూడా చెంపదెబ్బలు కొట్టి, ఈడ్చి పారేశారని పేర్కొన్నారు. మరోవైపు బహుళ కేసుల్లో దోషిగా తేలిన పీటీఐ చీఫ్ ఇమ్రాన్ ఖాన్ 2023 ఆగస్టు నుంచి అదియాలా జైలులో ఉన్నారు. అయితే తాజాగా ఆయనకు నెల రోజులకు పైగా అప్రకటిత సమావేశ నిషేధం విధించారు. ఇది చాలదన్నట్లుగా ఆయన చనిపోయారంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. కానీ దీనిపై జైలు అధికారులు మాత్రం అస్సలే స్పందించడం లేదు.

# యూరి జలవిద్యుత్ కేంద్రంపై పాక్ దాడిని తిప్పికొట్టిన సిఐఎస్ఎఫ్

### సాహస వీరులకు సిఐఎస్ఎఫ్ డిజి పురస్కారాలు



**జమ్ముూకాశ్మీర్, నవంబరు 26:** భారత భద్రతా దళాల వీరత్వం, ధైర్యసాహసాలకు సంబంధించిన మరో ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సుమారు ఆరు నెలల క్రితం జమ్మూకశ్మీర్ లోని ఉరి జల విద్యుత్ కేంద్రంపై పాకిస్థాన్ జరిపిన దాడిని సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) సిబ్బంది సమర్థంగా తిప్పికొట్టారు. ఈ ఘటనలో అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించి, 250 మంది పౌరుల ప్రాణాలను కాపాడిన 19 మంది సీఐఎస్ఎఫ్ సిబ్బందికి డైరెక్టర్ జనరల్ (డీజీ) డిస్క్ పురస్కారాలు ప్రకటించడంతో ఈ విషయం వెలుగుచూసింది. ఈ ఏడాది మే 7న పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దీనికి ప్రతీకారంగా పాకిస్థాన్, నియంత్రణ రేఖ (ఎల్‌వోసీ) వెంబడి భీకరంగా కాల్పులు జరిపింది. బారాముల్లా జిల్లాలోని జీలం నదిపై ఉన్న ఉరి జల విద్యుత్ ప్రాజెక్టును ధ్వంసం చేసేందుకు డ్రోన్లతో దాడికి పాల్పడింది. ఈ దాడిని పసిగట్టిన కమాండెంట్ రవి యాదవ్ నేతృత్వంలోని 19 మంది సీఐఎస్ఎఫ్ బృందం వెంటనే అప్రమత్తమైంది. ప్రాజెక్టు పరిసరాల్లోకి ప్రవేశించిన శత్రు డ్రోన్లను జామర్లు, కాల్పులతో కూల్చివేశారు. అదే సమయంలో ప్రాజెక్టు సమీపంలోని నివాసాలపై పాక్ సైన్యం మోర్టార్ షెల్స్‌తో దాడి చేయడంతో, సీఐఎస్ఎఫ్ సిబ్బంది ప్రాణాలకు తెగించి సహాయక చర్యలు చేపట్టారు. సమీపంలోని ఇళ్లకు వెళ్లి నేషనల్ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్‌పీసీ) సిబ్బందితో పాటు 250 మంది పౌరులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ ఆపరేషన్‌లో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. గాఢ నిద్రలో ఉన్న కుటుంబాలను నిద్రలేపి, జరుగుతున్నది వివరించి తరలించడమే మాకు కాస్త కష్టంగా అనిపించిందని ఈ పురస్కారం అందుకున్న వారిలో ఒకరైన ఏఎస్ఐ గుర్జీత్ సింగ్ తెలిపారు. 2016లో ఉరి సైనిక స్థావరంపై జరిగిన దాడి తర్వాత ఈ ప్రాంతంలో మరో పెద్ద దాడిని సీఐఎస్ఎఫ్ సిబ్బంది తమ ధైర్యంతో నివారించారు.




## టెక్కీల్లో పెరుగుతున్న అభద్రత..లేఆఫ్‌ల దారిలో హెచ్‌పి!

**న్యూఢిల్లీ, నవంబరు 26:** టెక్ రంగంలో ఉద్యోగాల కోతల పరంపర కొనసాగుతూనే ఉంది. ఆర్థిక మాంద్యం భయాలతో మొదలైన ఈ ప్రక్రియ, ఇప్పుడు కృత్రిమ మేధ (ఎఐ) వైపు మళ్లుతోంది. తాజాగా, ప్రపంచ ప్రఖ్యాత పీసీ, ప్రింటర్ల తయారీ సంస్థ హెచ్‌పీ (హెచ్‌పి) కూడా భారీ లేఆఫ్‌లను ప్రకటించి టెక్ వర్గాల్లో కలకలం రేపింది. రాబోయే రెండు, మూడేళ్లలో సుమారు 6 వేల మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు కంపెనీ అధికారికంగా వెల్లడించింది. 2028 ఆర్థిక సంవత్సరం నాటికి తమ ప్రపంచవ్యాప్త ఉద్యోగుల సంఖ్యను 4,000 నుంచి 6,000 వరకు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు హెచ్‌పీ తెలిపింది. ఈ కోతలు సంస్థ మొత్తం సిబ్బందిలో దాదాపు 10 శాతానికి సమానం. కంపెనీ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడంతో పాటు, ఉత్పత్తుల అభివృద్ధిలో కృత్రిమ మేధ వినియోగాన్ని గణనీయంగా పెంచేందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు యాజమాన్యం తెలిపింది. గతేడాది ఆర్థిక అనిశ్చితి కారణాలతో వేలాది మందిని తొలగించిన టెక్ కంపెనీలు, ఇప్పుడు ఏఐని అందిపుచ్చుకునే క్రమంలో మళ్లీ ఉద్యోగులపై వేటు వేయడం ఆందోళన కలిగిస్తోంది. హెచ్‌పీ లేఆఫ్‌ల ప్రకటన వెలువడిన వెంటనే మార్కెట్‌లో ఆ కంపెనీ షేర్ల విలువ పడిపోవడం గమనార్హం. ఈ పరిణామం టెక్ ఉద్యోగుల్లో నెలకొన్న అభద్రతాభావాన్ని మరింత పెంచుతోంది. ప్రపంచ ప్రఖ్యాత పీసీ, ప్రింటర్ల తయారీ సంస్థ హెచ్‌పీ 2028 నాటికి ప్రపంచవ్యాప్తంగా 6 వేల మంది ఉద్యోగులను తొలగించేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపింది. కంపెనీలోని మొత్తం ఉద్యోగుల్లో సుమారు 10లేదా 12 శాతంగా లేఆఫ్‌లుంటాయని అంచనా. ప్రొడక్ట్ డెవలప్ మెంట్, ఇంటర్నల్ ఆపరేషన్స్, కస్టమర్ సపోర్ట్ వంటి విభాగాల్లో ఈ కోతలు ఉండనున్నట్లు సంస్థ సీఈఓ ఎన్రిక్ లారెస్ వెల్లడించారు. హెచ్‌పీకి ప్రపంచ వ్యాప్తంగా 58వేల మంది ఉద్యోగులున్నారు.

# రంగంలోకి దిగిన రాహుల్ గాంధీ

**బెంగళూరు, నవంబరు 26:** కర్ణాటకలోకాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చి రెండున్నరేండ్లు పూర్తయిన వేళ పార్టీలో సంక్షోభం మరింత ముదిరింది. సీఎం కుర్చీ కోసం అంతర్గత కుమ్ములాటలు మరింత తీవ్రమయ్యాయి. అధికార మార్పిడిపై ఉధృతంగా ఊహాగానాలు సాగుతున్న నేపథ్యంలో నాయకత్వ మార్పు చుట్టూ జరుగుతున్న ప్రచారానికి కాంగ్రెస్ అధిష్ఠానం ముగింపు పలికేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. డిసెంబర్ 1న పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభానికి ముందే కర్ణాటకలో రాజకీయ పరిస్థితులపై కాంగ్రెస్ హైకమాండ్ ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. సీఎం మార్పు అంశం నేపథ్యంలో కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే రాహుల్ గాంధీతో చర్చలు జరపనున్నట్లు తెలిసింది. ఈ చర్చ తర్వాత సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వీరిద్దరినీ ఈనెల 28 లేదా 29న ఢిల్లీకి పిలిపించే అవకాశం ఉందని సమాచారం. మరోవైపు సీఎం మార్పుపై సిద్ధరామయ్య, డీకే చేసిన ప్రకటనలపై ఖర్గే తీవ్ర ఆందోళన వ్యక్తం చేసినట్లుగా సదరు వర్గాలు తెలిపాయి. దీంతో ఈ వ్యవహారాన్ని తొందరగా ముగించాలని హైకమాండ్ భావిస్తున్నట్లు పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభానికి ముందే దీనిపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి పీఠం కోసం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య పోరు కొనసాగుతుండగా ఉప ముఖ్యమంత్రికి పదోన్నతి కల్పించాలని కోరేందుకు ఆయన మద్దతుదారులు ఢిల్లీకి క్యూ కడుతున్నారు. కాగా పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తే ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతానని సిద్ధరామయ్య సోమవారం వెల్లడించారు. ఇప్పటికే ఢిల్లీలో మకాం వేసిన కొందరు ఎమ్మెల్యేలకు అదనంగా

### రెండు వర్గాలతో విస్తృతంగా చర్చలు

డీకే శిబిరానికి చెందిన మరో ఆరుగురు ఎమ్మెల్యేలు సోమవారం ఢిల్లీ చేరుకోగా మరికొందరు కూడా హస్తిన బాట పట్టనున్నట్లు తెలుస్తోంది. కాగా నాయకత్వ మార్పుపై పార్టీ అధిష్ఠానం తుది నిర్ణయం తీసుకుంటుందని, దాన్ని తనతోపాటు డిప్యూటీ సీఎం కూడా అంగీకరించక తప్పదని సిద్ధరామయ్య విలేకరులకు చెప్పారు. పార్టీ అధిష్ఠానం నిర్ణయానికి మేము కట్టుబడి ఉంటాం. రేసులోకి హోం మంత్రి నవంబర్ 20వ తేదీతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లు పూర్తి కావడంతో ముఖ్యమంత్రి మార్పు జరగవచ్చని జోరుగా ఊహాగానాలు సాగుతున్నాయి. మరోవైపు తాను కూడా ముఖ్యమంత్రి రేసులో ఉన్నానంటూ మాజీ కేపీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర హోం మంత్రి జీ పరమేశ్వర ప్రకటించడం కలకలం రేపుతోంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాటలు తనకు వేద వాక్యం లాంటివని శివకుమార్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు గురించి జోరుగా ఊహాగానాలు సాగుతున్న



నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయిస్తే తాను ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతానని, అధిష్టానం తీసుకునే ఏ నిర్ణయానికైనా తాను, డీకే శివకుమార్ కట్టుబడి ఉండాల్సి ఉంటుందని సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలపై సోమవారం విలేకరులు ప్రశ్నించినపుడు తాను కూడా ముఖ్యమంత్రి ప్రకటనతో ఏకీభవిస్తున్నానని డీకే చెప్పారు.

## ఢిల్లీ పేలుడు కేసులో మరొకరి అరెస్టు

### ఉమర్‌నబీకి రవాణా వసతులు కల్పించిన వ్యక్తిని పట్టుకున్న ఎన్ఐఎ



**న్యూఢిల్లీ, నవంబరు 26:** ఢిల్లీ పేలుళ్లకేసులో ఎన్ఐఎ మరొకరిని అరెస్టుచేసింది. ఆత్మాహుతి బాంబరు ఉమర్ ఉన్‌నబీకి రవాణా సౌకర్యాలు, ఇతర మౌలికవసరులు కల్పించినట్లుగా భావించిన 32 ఏళ్ల ఫరీదాబాద్ నివాసిని అరెస్టు చేసింది. మహ్మద్ సోయబ్ అనే ఈ యువకుడు ఫరీదాబాద్‌లోని ధౌజ్‌గ్రామస్తుడు. ఆత్మాహుతి బాంబర్ నబీని కొన్ని రోజులపాటు వసతి కల్పించడంతోపాటు ఎంతో కష్టమైన రవాణా ఏర్పాట్లుకూడా పర్యవేక్షించాడు. ఉమర్‌ఉన్‌నబీ కదలికలు మొత్తంపర్యవేక్షించినట్లు తేలింది. కాగా ఢిల్లీ పేలుళ్లకేసుకు సంబంధించి ఇప్పటివరకూ ఆరుగురిని అరెస్టుచేసిన ఎన్ఐఎ తాజాగా ఏడో వ్యక్తిని అరెస్టుచేసింది. మంగళవారం రాత్రి ఎన్ఐఎ బృందాలు అందిన సమాచారంమేతో సోయబ్‌ను స్థానిక పోలీసుల సహకారంతో అదుపులోకి తీసుకున్నారు. ఆతనిపై కేసు నమోదుచేసినట్లు ఎన్ఐఎ వెల్లడించింది. ఎలాంటి అడ్డంకులు లేకుండా ఉమర్‌నబీ రాకపోకలకు సహకరించాడు. ఇపుడు ఎన్ఐఎ వీరందరికీ బయటి శక్తుల సహకారం అందుతుందా అన్న అంశంపై దృష్టిపెట్టింది. పాకిస్తాన్ జైషే వంటి ఉగ్రసంస్థల సహకారం ఉన్నట్లుగా ముందునుంచే ఎన్ఐఎ అనుమానిస్తోంది. ఆదిశగా కూడా దర్యాప్తును వేగవంతంచేసారు. ఢిల్లీ, హర్యానా, ఉత్తరప్రదేశ్; జమ్ము కాశ్మీర్‌లలో దాడులు నిర్వహించారు. డిజిటల్ పరికరాలు, కమ్యూనికేషన్ రికార్డులు, చేతిరాత పత్రాలు స్వాధీనంచేసుకున్నారు.

## పాన్ మసాలా పారిశ్రామికవేత్త చౌరాసియా కోడలు ఆత్మహత్య



**న్యూఢిల్లీ, నవంబరు 26:** దేశ రాజధాని ఢిల్లీలో ఓ బిజినెస్ టైకూన్ కోడలు ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. పాన్ మసాలా బ్రాండ్‌తో పాపులర్ అయిన ప్రముఖ వ్యాపారవేత్త కమల్ కిషోర్ చౌరాసియా కోడలు దీప్తి చౌరాసియా (40) దక్షిణ ఢిల్లీలోని నివాసంలో బలవన్మరణానికి పాల్పడింది. దీప్తి చౌరాసియా కమల్ కిషోర్ కుమారుడు హర్‌ప్రీత్‌ను 2010లో వివాహం చేసుకుంది. ఈ జంటకు 14 ఏళ్ల కుమారుడు కూడా ఉన్నాడు. అయితే, నిన్న మధ్యాహ్నం సమయంలో ఆమె తన నివాసంలో ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడినట్లు తెలిసింది. ఆమె గదిలో సూసైడ్ నోట్ కూడా లభించింది. అందులో తన మరణంతో ఎవరికీ సంబంధం లేదని రాసింది. అంతేకాదు, 'రిలేషన్‌లో ప్రేమ, నమ్మకం లేకపోతే, ఇక జీవితానికి అర్థం ఏముంది?' అని తన నోట్‌లో రాయడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సూపర్‌బగ్స్ కట్టడికి నేషనల్ యాక్షన్ ప్లాన్!

**న్యూఢిల్లీ, నవంబరు 26:** ప్రజారోగ్యానికి పెను సవాలుగా మారుతున్న యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) సమస్యను ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం పటిష్ఠమైన కార్యాచరణతో ముందుకొచ్చింది. శక్తిమంతమైన యాంటీబయాటిక్స్‌కు కూడా లొంగని మొండి సూక్ష్మజీవుల (సూపర్‌బగ్స్) వ్యాప్తిని అరికట్టడమే లక్ష్యంగా 2025-29 కాలానికి 'నేషనల్ యాక్షన్ ప్లాన్ ఆన్ యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఎన్‌ఏపీఏఎంఆర్) 2.0'ను విడుదల చేసింది. ఈ ప్రణాళిక ప్రధానంగా ఆరు కీలక అంశాలపై దృష్టి సారించనుంది. ఈ కొత్త విధానంలో భాగంగా యాంటీబయాటిక్స్ వాడకంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించనున్నారు. పాఠశాల విద్యార్థుల నుంచి ఆరోగ్య కార్యకర్తల వరకు అందరికీ దీనిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. అదే సమయంలో, డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటీబయాటిక్స్ అమ్మడాన్ని పూర్తిగా నిషేధించనున్నారు. దేశవ్యాప్తంగా ల్యాబ్‌ల సామర్థ్యాన్ని పెంచి, ఏ ప్రాంతంలో ఏ బ్యాక్టీరియా మందులకు లొంగడం లేదనే దానిపై నిఘా చేస్తారు. ఆసుపత్రుల్లో పరిశుభ్రతా ప్రమాణాలు పెంచడం ద్వారా ఇన్ఫెక్షన్ల వ్యాప్తిని అరికట్టాలని లక్ష్యం పెట్టుకున్నారు. దీనివల్ల అనవసర మందుల వాడకం తగ్గుతుంది. పాత మందులు పనిచేయని కారణంగా, కొత్త యాంటీ బయాటిక్‌లు, టీకాలు, డయాగ్నస్టిక్ కిట్‌ల అభివృద్ధి కోసం పరిశోధనలను ప్రోత్సహించనున్నారు.

## శాస్త్ర, సాంకేతికతలోనూ ఆత్మనిర్భర్

**- రూ.7,280 కోట్లతో రేర్ ఎర్త్ ప్రాజెక్టుకు గ్రీన్‌సిగ్నల్**
**- రూ.9,858 కోట్లతో పుణె మెట్రో పొడిగింపునకు ఓకే - రూ.1,324 కోట్లతో బదల్‌పూర్ - కర్జత్ రైల్వేలైన్ - రూ.1,457 కోట్లతో ద్వారక - కనాలస్ రైల్వే లైన్ డబ్లింగ్ - కేంద్ర మంత్రివర్గ సమావేశం - వివరాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్**



**న్యూఢిల్లీ, నవంబరు 26:** స్వయం సమృద్ధి, క్లీన్ ఎనర్జీ లక్ష్యాలకు అనుగుణంగా కేంద్రం ప్రోత్సాహమిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఉపయోగించే బలమైన అయస్కాంతాలలో ఆర్ఇఎంపి(రేర్ ఎర్త్ మ్యాగ్నెట్ ప్రొడక్షన్)లు ఉన్నాయి. ఈవీ మోటార్లు, విండ్ టర్బైన్లు, డ్రోన్లు, ఉపగ్రహాలు, వైద్య పరికరాలకు ఇవే కీలకం. దేశీయ సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా దిగుమతిపై ఆధారపడటాన్ని తగ్గించడం, సరఫరా గొలుసులను బలోపేతం చేయడం, నెట్ జీరో 2070 లక్ష్యాలకు మద్దతు ఇవ్వడం కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే బుధవారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో రేర్ ఎర్త్ మ్యాగ్నెట్ ప్రొడక్షన్(ఆర్ఇఎంపి) ప్రాజెక్టుకు ఆమోదం తెలిపింది. ఈ పథకం ముఖ్యోద్దేశ్యం... శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకోవడాన్ని తగ్గించి.. స్వదేశంలోనే దీనిని అభివృద్ధి చేసుకోవడమే. ఈ దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. దాంతో రేర్ ఎర్త్ మ్యాగ్నెట్ ప్రొడక్షన్ (ఆర్ఇఎంపి) పథకానికి కేంద్రం శ్రీకారం చుట్టింది. ఈ పథకానికి బడ్జెట్‌లో రూ.7,280 కోట్లు కేటాయించింది. భారత్‌లో హైటెక్ మాగ్నెట్లను తయారు చేయడమే దీని లక్ష్యం. ఈ మాగ్నెట్లను ఎలక్ట్రిక్ వాహనాలు, మొబైల్ ఫోన్లలో ఉపయోగిస్తారు. ఈ చర్య సాంకేతికంగా బలమైన, ప్రపంచ వ్యాప్తంగా పోటీతత్వ తయారీ స్థావరాన్ని నిర్మించడంలో సహాయపడుతుందని, 2047నాటికి వికసిత్ భారత్ విస్తృత దార్శనికతకు మద్దతు ఇస్తుందని ప్రభుత్వం తెలిపింది. ఈ సాహసోపేత నిర్ణయంతో ఉద్యోగాల కల్పనతోపాటు పెట్టుబడులను ఆకర్షించడం,

ప్రపంచ అరుదైన భూమి అయస్కాంత మార్కెట్‌లో భారత్ కీలక పాత్ర పోసించనుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. కేంద్ర కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియా సమావేశంలో వెల్లడించారు.

రేర్ ఎర్త్ మ్యాగ్నెట్ ప్రొడక్షన్ (ఆర్ఇఎంపి)కు రూ.7,280 కోట్లు కేటాయించిందని తెలిపారు. పుణె నగరంలో మెట్రో రైలు పొడిగింపునకు రూ.9,858 కోట్లు కేటాయించినట్లు వివరించారు.

## బ్రెజిల్ మాజీ అధ్యక్షుడికి 27 యేళ్ల జైలు



**బ్రాసి లి యా, న వంబరు 26:** బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సొనారోకు 27 ఏళ్ల జైలు శిక్ష ఖరారైంది. 2022 ఎన్నికల్లో ఓటమి తర్వాత అధికారాన్ని నిలుపుకోవడానికి కుట్ర పన్నారన్న కేసులో ఆయన దాఖలు చేసిన అప్పీల్‌ను దేశ అత్యున్నత న్యాయస్థానం మంగళవారం తిరస్కరించింది. శిక్షను వెంటనే అమలు చేయాలని ఆదేశించడంతో ఆయన జైలు జీవితం గడపడం అనివార్యమైంది. గత శనివారం గృహ నిర్బంధంలో ఉన్న బోల్సొనారో, తన కాలికి ఉన్న యాంకిల్ మానిటర్‌తో ట్యాంపరింగ్ చేశారన్న ఆరోపణలతో పోలీసులు ఆయన్ను అరెస్టు చేశారు.

తాను వాడే మందుల వల్ల భ్రాంతులు, భయాందోళనలు కలుగుతున్నాయని, ఆ పరికరం ద్వారా తనపై గూఢచర్యం చేస్తారేమోనన్న అనుమానంతో అలా చేశానని ఆయన అధికారులకు తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో ఆయన ఆరోగ్య కారణాలతో గృహ నిర్బంధాన్ని కోరుతూ చేసిన విజ్ఞప్తిని కూడా కోర్టు తోసిపుచ్చింది. సెప్టెంబర్‌లో వెలువడిన తీర్పులో బోల్సొనారోతో పాటు ఆయన ఏడుగురు మిత్రులను సుప్రీంకోర్టు దోషులుగా నిర్ధారించింది.

ఎన్నికల ఫలితాలను తారుమారు చేయడం, అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డ సిల్వా ప్రమాణ స్వీకారానికి ముందే ఆయనను హత్య చేయడం, సుప్రీంకోర్టును రద్దు చేసి సైన్యానికి అధికారాలు కట్టబెట్టడం వంటి భారీ కుట్రకు పాల్పడినట్లు ప్రాసిక్యూటర్లు కోర్టుకు ఆధారాలు సమర్పించారు. ఈ అరెస్టుపై బోల్సొనారో మిత్రుడైన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ, ఇది చాలా విచారకరమని వ్యాఖ్యానించారు. మొదట్లో ఈ కేసును ఉపసంహరించుకోవాలని బ్రెజిల్‌పై ఒత్తిడి తెచ్చిన ట్రంప్ ప్రభుత్వం, ఆ దేశ దిగుమతులపై 50 శాతం వరకు సుంకాలను సైతం విధించింది. అయితే, ఇటీవలి కాలంలో అమెరికా ఈ ఒత్తిడిని తగ్గించి బ్రెజిల్‌తో చర్చలను పునరుద్ధరించింది.

# సంక్షిప్తంగా..

## వందేళ్లు పూర్తిచేసుకున్న యుపిఎస్‌సి




**న్యూఢిల్లీ, నవంబరు 26:** దేశంలో ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు అత్యున్నత ప్రామాణికంగా నిలిచే యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్‌సి) వందేళ్లు పూర్తి చేసుకుంది. ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని పురస్కరించుకుని దేశ రాజధాని ఢిల్లీలో శతవార్షికోత్సవం ఘనంగా ప్రారంభమైంది. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రెండు రోజుల పాటు ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. న్యూఢిల్లీలోని భారత మండపంలో జరిగిన ప్రారంభోత్సవంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సదస్సులో యూపీఎస్సీ ప్రస్తుత ఛైర్మన్, సభ్యులతో పాటు అన్ని రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఛైర్మన్లు, సభ్యులు, మాజీ ఉన్నతాధికారులు, నిపుణులు పాల్గొంటున్నారు. ఈ వేడుకలను కేవలం ఉత్సవాలకే పరిమితం చేయకుండా, నియామక ప్రక్రియలను బలోపేతం చేయడంపై దృష్టి సారించారు.

## బురఖాను నిషేధించాలంటూ సెనేటర్ నిరసన



**కాన్‌బెర్రా, నవంబరు 26:** ఆస్ట్రేలియా పార్లమెంట్ లో బురఖాపై వివాదం నెలకొంది. దేశంలో బురఖాను నిషేధించాలని డిమాండ్ చేస్తూ ఓ మహిళా సెనేటర్ బురఖా ధరించి పార్లమెంట్ కు హాజరుకావడంపై తోటి సభ్యులు అభ్యంతరం తెలిపారు. బురఖాను నిషేధించాలన్న ఆమె ప్రతిపాదనను తిరస్కరించారు. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన స్పీకర్.. సదరు సెనేటర్ ను మూడు నెలల పాటు సస్పెండ్ చేశారు. ఆస్ట్రేలియాలో బురఖాను, ముఖాన్ని పూర్తిగా కప్పి ఉంచే వస్త్రాలను నిషేధించాలని డిమాండ్ చేస్తూ సెనేటర్ పాలిన్ హాన్ సన్ (71) పార్లమెంట్ లో ఓ బిల్లును ప్రవేశ పెట్టారు. ఈ బిల్లుపై చర్చకు కూడా తోటి సెనేటర్లు అంగీకరించకపోవడంపై మండిపడ్డ హాన్ సన్ దీనికి నిరసనగా తల నుంచి పాదం వరకు కప్పి ఉంచే బురఖా ధరించి పార్లమెంట్ కు వచ్చారు.

## ఎవరు ఎన్నికైనా కలిసి పనిచేయాల్సిందే : శశిథరూర్



**న్యూఢిల్లీ, నవంబరు 26:** ప్రజాస్వామ్యంలో ఎవరు ఎన్నికైనా వారితో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ ఎంపీ శశిథరూర్ అభిప్రాయపడ్డారు. ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని, కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశంసిస్తున్నారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. కొందరు కాంగ్రెస్ నేతలు ఆయనపై విమర్శలు కూడా చేశారు. ఈ నేపథ్యంలో దుబాయ్‌లో ఉన్న శశిథరూర్ కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలపై స్పందించారు. ప్రతి ఒక్కరూ ఒకే సిద్ధాంతాలను అనుసరిస్తూ కేంద్రానికి సహకరించకపోతే కొన్ని పనులు ముందుకు సాగవని ఆయన అన్నారు. కేవలం సైద్ధాంతిక స్వచ్ఛతతోనే దేశం అభివృద్ధి చెందదని, పరస్పర సహకారంతోనే ఇది సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఎవరైనా ఎన్నికైనప్పుడు వారితో కలిసి పనిచేయాలని ఆయన సూచించారు.

## అధికారిక బంగ్లాలను ఖాళీచేయాలని లాలూకు నోటీసులు!



**పాట్నా, నవంబరు 26:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, అంతర్గత కలహాలతో సతమతమవుతున్న ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబానికి నితీశ్ కుమార్ ప్రభుత్వం మరో షాక్ ఇచ్చింది. ఆయన భార్య, మాజీ సీఎం రబ్రీ దేవి, కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్‌లను తమ అధికారిక బంగ్లాలను ఖాళీ చేయాలని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసింది. పాట్నాలోని 10 సర్క్యులర్ రోడ్‌లో ఉన్న బంగ్లాలో రబ్రీ దేవి గత 20 ఏళ్లుగా నివాసం ఉంటున్నారు. ఆర్జేడీ పార్టీ కీలక సమావేశాలు, కార్యకలాపాలకు ఇదే కేంద్రంగా ఉండేది. ఇప్పుడు ఈ బంగ్లాను ఖాళీ చేయాలని ప్రభుత్వం ఆదేశించడం రాజకీయంగా హాట్ టాపిక్ అయింది. అదేవిధంగా, లాలూ పెద్ద కుమారుడు, మాజీ మంత్రి తేజ్ ప్రతాప్ యాదవ్‌ను కూడా ఆయన నివాసముంటున్న బంగ్లాను ఖాళీ చేయాలని ఆదేశించారు.

27-11P g6exHMNWJQE 10_27-11P g6exHMNWJQE.qxd 26/Nov/25 11:18 PM Page 1





రాజ్యాంగ స్ఫూర్తి కొనసాగిస్తామని ఎపి జెన్‌కో ఎండి నాగలక్ష్మి తదితరులు ప్రమాణం చేస్తున్న దృశ్యం

## భారత రాజ్యాంగం స్ఫూర్తితో ఉద్యోగులు ప్రజా సేవకు అంకితం కావాలి

విజయవాడ, నవంబరు 26 ప్రభాతవార్తప్రతినిధి: భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యుత్ ఉద్యోగులు ప్రజాసేవకు అంకితం కావాలని ఏపీ జెన్కో ఎండీ ఎస్.నాగలక్ష్మి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక విద్యుత్ సౌధలో సంవిధాన్ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఏపీజెన్కో ఎండీతో పాటు ఏపీట్రాన్స్‌కో జెఎండీ జి సూర్యసాయి ప్రవీణ్ చంద్, ఏపీ ట్రాన్స్‌కో, ఏపీ జెన్కో డైరెక్టర్లు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఏపీ ట్రాన్స్‌కో జెఎండీ భారత రాజ్యాంగా పీఠికను చదివి సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎండీ నాగలక్ష్మి మాట్లాడుతూ, భారత రాజ్యాంగ రూపకల్పనలో, భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసిన డా. బిఆర్ అంబేద్కర్ మహోన్నత సేవలను గుర్తుచేశారు. ఏపీ ట్రాన్స్‌కో డైరెక్టర్లు ఏకెవీ భాస్కర్, జెవీ రావు, ట్రాన్స్‌కో అదనపు కార్యదర్శి పెద్ది రోజా, ఏపీ జెన్కో డైరెక్టర్లు ఎం.సుజయ్‌కుమార్, అశోక్‌కుమార్ రెడ్డి, ఉష, సిఈలు, ఎస్ఈలు, సిబ్బంది పెద్ద సంఖ్యలో




కంచికచర్లలో సభలో ప్రసంగిస్తున్న నాగార్జున విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చల్లపల్లి స్వరూప రాణి

## భారత రాజ్యాంగం ప్రపంచానికి తలమానికం

విజయవాడ, నవంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి: భారత రాజ్యాంగం ఇంత బలంగా ఉందంటే దానికి ముఖ్య కారణం బాబాసాహెబ్ అంబేద్కర్ అని నాగార్జున విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చల్లపల్లి స్వరూప రాణి అన్నారు. భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభ బుధవారం కంచికచర్ల మండల ప్రజా పరిషత్ మీటింగ్ హాల్లో కవి, రచయిత తంగిరాలసోని అధ్యక్షతన జరిగింది. ముందుగా భారత రాజ్యాంగం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ రచన సమయంలో ప్రపంచ రాజ్యాంగాలను అధ్యయనం చేసి, ఏది మంచి ఉందో, అది సేకరించి మన రాజ్యాంగంలో పొందుపరిచారని, అందుకే మన రాజ్యాంగం ఇప్పటికీ పటిష్టంగా ఉందన్నారు. ప్రపంచానికి తలమానికంగా నిలిచిందన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చేప్తూ రాజ్యాంగ ప్రియాంబుల్ సభలో అందరి చేత చదివించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధికారి దేవరపల్లి వెంకటేశ్వరరావు, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జి. విజయ్‌కుమార్, కె.వి మెడికల్ కాలేజీ కరస్పాండెంట్ కెవి కృష్ణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బుద్ధిస్ట్ మహామంత్ర కర్ల రవికుమార్, దొడ్డ ఇమ్మానియేలు, పళ్ళెం సుబ్బారావు, గాయకులు బురుగు వర్మ, పిల్లి స్వామి దాసు, పుల్లారావు, సత్యనారాయణ, శేషం స్వామి, బెజ్జం భూషణం, మాదాసు రాజేష్, మండల ప్రజా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## గోవా అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా ఎపి శకటం

సచివాలయం, నవంబరు 26 ప్రభాతవార్త: గోవాలో అంతర్జాతీయ చలన చిత్రోత్సవం 2025ను నవంబర్ 20నుంచి 28 వరకు నిర్వహిస్తున్నారని, ఇందులో ఎపి నుంచి ప్రత్యేక శకటం 20వ తేదిన నిర్వహించిన ప్రారంభోత్సవ పెరేడ్‌లో ప్రదర్శించామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలన చిత్ర, టివి, నాటకరంగ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ తెలిపారు. భారత ప్రభుత్వ ప్రసార మంత్రిత్వ శాఖ సెక్రటరీ సంజయ్ జాజు ఆహ్వానం మేరకు 20 నవంబర్ 2025 నుండి గోవాలో ప్రారంభమైన అంతర్జాతీయ చలనచిత్ర వేడుకల ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్రం నుండి 50వసంతాలు పూర్తి చేసుకున్న ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర టివి మరియు నాటకరంగ అభివృద్ధి సంస్థ నుండి మొట్టమొదటి సారిగా "ది హీయర్ బీట్ ఆఫ్ ఇండియన్ సినిమా అండ్ టూరిజమ్" థీమ్‌తో ప్రత్యేక శకటం 20మంది దూప్ లైవ్ నటీనటులతో ప్రత్యేక ఆకర్షణతో చిత్రోత్సవాల పెరేడ్‌లో కనువిందు చేశాయన్నారు. రాష్ట్రంలోని సినిమా షూటింగ్ లోకేషన్లక సంబంధించిన ఛాయా చిత్రాలను గండికోట, అరకు, బొర్రా గుహలు, పాపికొండలు, లేపాక్షి నంది, క్యాపిటల్ సిటీ ఆఫ్ అమరావతి, ఎర్రమట్టి దిబ్బలు తదితర అందమైన అటవీ పర్యాటక ప్రాంతాలను శకటంలో ప్రదర్శించారన్నారు. ఈ చలన చిత్రోత్సవ వేడుకలకు తెలుగు సినిమా కథానాయకుడు, శాసనసభ్యులు, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ, నటి శ్రీలేఖ పాల్గొన్నారు. గోవా రాష్ట్ర గవర్నర్ అశోక్ గజపతిరాజు, ఆ రాష్ట్రముఖ్యమంత్రి, నేషనల్ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు జాతీయస్థాయి నటీ నటులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర టివి మరియు నాటక రంగ అభివృద్ధి సంస్థ తరపున మేనేజర్ ఎం.శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు. ఈ ప్రారంబోత్సవ వేడుకల్లో రాష్ట్ర శకటంతోపాటు కర్నాటక, గోవా, నేషనల్ ఫిలిమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు చెందిన శకటాలు ప్రదర్శనలో పాల్గొన్నాయి.

## లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలి

### కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు ఆందోళన

విజయవాడ, నవంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్స్ అమలకు ఇచ్చిన నోటిఫై ఫైల్స్ తక్షణమే రద్దు చేయాలని కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి కార్మిక, రైతు, వ్యవసాయ కూలీ సంఘాలు నాయకులు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నాడే కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 చట్టాల్లో 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్పు చేసి మోడీ ప్రభుత్వం అమలకు నోటిఫై చేసిందన్నారు. ఉత్పత్తిలో కీలకమైన కార్మిక వర్గం, రైతాంగం, వ్యవసాయ కూలీల ప్రయోజనాల కంటే పెట్టుబడుదారులు, వ్యవసాయ కూలీల ప్రయోజనాల కంటే పెట్టుబడుదారులు, కార్పొరేట్లు ప్రయోజనాలే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం పనిచేస్తుందనడానికి లేబర్ కోడ్స్ అమలే నిదర్శనం అన్నారు. లేబర్ కోడ్స్‌తో యజమానులకు తప్ప, కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. కార్మిక, రైతులకు నష్టం చేసే లేబర్ కోడ్‌లను, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని లేకుంటే మోడీకి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

# ప్రజల అభీష్టాన్ని మన్నించండి!

### ● కైకలూరును కృష్ణా జిల్లాలో విలీనం చేయాలి ● సిఎంకు పెదపాలపర్రు, కోడూరు గ్రామస్తులు వినతి

విజయవాడ, నవంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి: వైసీపీ ప్రభుత్వ కాలం నాటి జిల్లాల పునర్ విభజన పరంగా ఏర్పడిన సమస్యలు తాజా పునర్ విభజన ప్రక్రియలోనూ పరిష్కారం కాకపోవటంతో, ముదినేపల్లి మండలం పెదపాల పర్రు, కోడూరు గ్రామాల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకువెళ్లి పరిష్కరించేందుకు ప్రముఖులు కృషి చేయాలని, సీఎం స్వయంగా వాస్తవ పరిస్థితులను సమీక్షించాలని స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు. ఈ క్రమంలో ఆయా గ్రామాల ప్రజలు సీఎం చంద్రబాబుకు వినతి పత్రాన్ని పంపించారు. వైసీపీ చేపట్టిన అస్తవ్యస్థ పునర్ వ్యవస్థీకరణ ఫలితంగా అప్పటి వరకు కృష్ణ జిల్లాలో ఉన్న కైకలూరు నియోజకవర్గం ఏలూరు జిల్లాలో చేరింది. అది సరైన నిర్ణయం కాదని నియోజక వర్గం ప్రజలు నెత్తి నోరు బాదుకున్న ఫలితం లేకపోయింది. ఎన్నికల సమయంలో చంద్ర బాబు నాయుడు తిరిగి కైకలూరును కృష్ణా జిల్లాలో విలీనం చేస్తామని గట్టి హామీ ఇవ్వడంతో సమస్యకు పరిష్కారం లభిస్తుందని అంతా భావించారు. తరువాత ప్రభుత్వం మారింది. మంచి ప్రభుత్వ పాలనలో తప్పక మంచి రోజులు వస్తాయని భావించారు. కైకలూరు శాసన సభ్యుడు కామినేని శ్రీనివాస్ సైతం ఈ విషయంపై మంత్రివర్గ ఉపసంఘానికి లేఖ రాశారు. మంత్రి వర్గం సైతం ఈ ప్రతిపాదనను ఆమోదించింది. కానీ ప్రజల ఆకాంక్షకు విరుద్ధంగా మంగళ వారం సీఎం దగ్గర జరిగిన చర్చలలో ఈ అంశాన్ని పక్కన పెట్టేసారు. గన్నవరం, పెనమలూరు నియోజకవర్గాల మార్పు విషయంలో భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ కైకలూరు విషయంలో పార్టీలకు అతీతంగా అందరూ తమ నియోజక వర్గాన్ని కృష్ణాలో విలీనం చేయాలని కోరినా పాలకుల చెవికెక్క లేదు. ఇక్కడ కైకలూరు నియోజకవర్గ స్థాయి వ్యవహారం ఒక ఎత్తు కాగా, ఈ నియోజక వర్గంలోని ముదినేపల్లి మండలం పెదపాలపర్రు, కోడూరు గ్రామాల ఇబ్బందులు వర్ణాతీతమనే చెప్పాలి. కైకలూరు నియోజకవర్గంను కృష్ణా జిల్లాలో కలిపేందుకు అడుగు పడని తాజా పరిస్థితులలో, కనీసం ఈ రెండు గ్రామాలను ప్రజా సౌలభ్యం దృష్ట్యా గుడివాడ రూరల్ మండలంలో కలిపి, కృష్ణా జిల్లాలో కొనసాగించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

వైసీపీ ప్రభుత్వం చేపట్టిన నాటి పునర్ వ్యవస్థీకరణ ఫలితంగా ఈ గ్రామాలు పరిపాలనా సౌలభ్య రహితంగా మారిపోయాయి. పెదపాలపర్రు, కోడూరు గ్రామాలకు నాటి రెవిన్యూ డివిజన్ కేంద్రం గుడివాడ ఐదు నుండి ఏడు కిలోమీటర్ల దూరంలో, జిల్లా కేంద్రం మచిలీపట్నం 30 కిలోమీటర్ల దూరంలో ఉండేది. కైకలూరు నియోజకవర్గ పరిధిలో ఉన్న ఈ గ్రామాలను ఏలూరు జిల్లాకు మార్చటం వల్ల రెవిన్యూ డివిజన్ కేంద్రం, జిల్లా కేంద్రం దాదాపు 70కిలోమీటర్ల దూరంలో ఉన్న ఏలూరుకు మారిపోయ్యాయి. నిజానికి రెండు దశాబ్దాల క్రితం జరిగిన మండలాల పునర్ విభజన అనాలోచితంగా, అసమగ్రంగా సాగింది. గుడివాడకు అతి సమీపంలో ఉన్న పెదపాలపర్రు, కోడూరు గ్రామాలను గుడివాడ రూరల్ మండలంలో కాక, ముదినేపల్లిలో చేర్చారు. పెదపాలపర్రు సరిహద్దులు పంచుకున్న మోటూరు, కల్వపూడి అగ్రహారం, పర్నాస గ్రామాలు గుడివాడ రూరల్ మండలంలో ఉన్నాయు. గుడివాడ నుండి ముదినేపల్లి మార్గంలో జాతీయ రహదారి వెంబడి ప్రయాణం ప్రారంభిస్తే పెదపాలపర్రు గ్రామం ముందుగా వస్తుంది. తరువాత గుడివాడ పట్టణానికి దూరంగా ఉన్న కల్వపూడి అగ్రహారం, పర్నాస గ్రామాలు వస్తాయి. కానీ ఆశ్చర్య పోవాల్సిన విషయం ఏమిటంటే గుడివాడకు అతి సమీపంలో ఉన్న పెదపాలపర్రు గ్రామం ముదినేపల్లి మండలంలోనూ, దూరంగా ఉన్న గ్రామాలు గుడివాడ రూరల్ మండలంలో ఉన్నాయి. ఇటువంటి పరిస్థితి రాష్ట్రంలో మరెక్కడా ఉండక పోవచ్చు. ఈ ప్రత్యేక సమస్యను ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం పరిష్కరించ వలసిన అవసరం ఉంది. ఈ గ్రామాలను దత్తత తీసుకున్న ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు శాఖలు గుడివాడ పట్టణంలోనూ, గుడివాడ రూరల్ మండలం మోటూరులో ఉన్నాయి. ఈ గ్రామాలకు చెందిన రైతుల బ్యాంకు ఖాతాలు పూర్తిగా గుడివాడ పట్టణంలోని కెడిసిసిబి బ్యాంకులో ఉండగా, సబ్ రిజిస్టార్ కార్యాలయం సైతం గుడివాడే కేటాయించబడి ఉంది. ఉద్యోగ అవకాశాల పరంగా కృష్ణా, ఏలూరు జిల్లాలు రెండు జోన్ల పరిధిలో ఉంటే వీరి పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. లోకల్ స్టేటస్ విషయంలోనూ సమస్యలు తలెత్తుతాయి. ఈ నేపథ్యంలో నియోజక వర్గంలోని ప్రతి ఒక్కరూ కోరుతున్న విధంగా కైకలూరును కృష్ణా జిల్లాలో కలపాలని డిమాండ్ చేస్తున్నారు. ఇది సాధ్యం కాకపోతే కనీసం ముదినేపల్లి మండలం పెదపాలపర్రు, కోడూరు గ్రామాలనైనా పూర్వం మాదిరి కృష్ణా జిల్లాలో కొనసాగించాలని కోరుతున్నారు. పెనమలూరు, గన్నవరం తరహాలో చూడవద్దని కోరుతున్నారు. ఇది నియోజక వర్గ ప్రజల ఉమ్మడి ఆకాంక్ష మాత్రమే కాదని, తమది కృష్ణా జిల్లా అని చెప్పుకోవటం ఆత్మ గౌరవం వంటిదన్నది ఇక్కడి భావనగా ఉంది. ఈ సమస్య స్పష్టంగా సీఎం దృష్టికి చేరితే ఆయన తప్పక స్పందిస్తారన్న ఆశాభావం ఇక్కడి ప్రజల్లో ఉంది.

## దుర్గమ్మ ఆలయంలో వైభవంగా శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారి కల్యాణం



ఇంద్రకీలాద్రి, నవంబరు 26 ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో బుధవారం మార్గశిరమాసం శుద్ధషష్ఠి సందర్భంగా శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్ల కల్యాణోత్సవం నిర్వహించారు. స్కందషష్టి సందర్భంగా నిర్వహించిన కల్యాణోత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇఓ వికె శీనానాయక్, ఛైర్మన్ రాధాకృష్ణ, పాలకమండలి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**వేదపరిరక్షణకు విరాళం:**

దుర్గమ్మవారి ఆలయం నేతృత్వంలోని వేదపరిరక్షణ ట్రస్ట్‌కు రు.1,11,116ల విరాళం బుధవారం విజయవాడకు చెందిన బి రాజేంద్రప్రసాద్, శివపార్వతి కుటుంబసభ్యులు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి, దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు అందించారు.

## క్రీడల అభివృద్ధికి సహకరించండి

### కేంద్ర క్రీడాశాఖ మంత్రిని కోరిన రాష్ట్ర మంత్రి టిజి భరత్



సచివాలయం, నవంబరు 26 ప్రభాతవార్త: క్రీడల్లో కర్నూలు జిల్లాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర శాఖమంత్రి మనుసుఖ్ మాండవీయను కోరినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి భరత్ తెలిపారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి కర్నూలు జిల్లాకు సంబంధించి క్రీడల అభివృద్ధికోసం తీసుకోవాల్సిన చర్యలపై ఆయన చర్చించారు. రాయలసీమకు ప్రధాన ప్రాంతీయ కేంద్రంగా,ఏపిలో అభివృద్ధి చెందుతున్న ఆర్థిక, విద్యా కేంద్రంగా ఉన్న కర్నూలు, క్రీడా నైపుణ్య సమూహంగా మారడానికి బలమైన సామర్థ్యాన్ని కలిగి ఉందని వివరించారు. ఖేలో ఇండియా కింద కర్నూలు జిల్లాలో స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం రూ.45.16 కోట్ల విలువైన ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని ఆయనకు వివరాలు ఇచ్చారు. ఇండోర్ స్పోర్ట్స్ హాల్స్, సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, ఫుట్‌బాల్ టర్ఫ్, స్క్వాష్ కోర్టు అవసరమని కేంద్ర మంత్రిని కోరారు. ఈ సౌకర్యాలు యువ ప్రతిభను పెంపొందించడమే కాకుండా స్థానిక ఉద్యోగాలను సృష్టిస్తాయని, యువతకు బలమైన క్రీడా పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తాయన్నారు.వీటన్నింటిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి టిజి భరత్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లాను క్రీడల పరంగా అన్ని విధాల అభివృద్ధి చెసేందుకు తాను కృషి చేసినట్లు చెప్పారు. జిల్లా నుండి క్రీడాకారులు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు అన్ని విధాల సహకారం అందిస్తానని చెప్పారు.

## నెల్లూరు జిల్లాలో టిడిపి నేత గొట్టిపాటి ప్రసాద్ దారుణ హత్య



జలదంకి (నెల్లూరు), నవంబరు 26, ప్రభాతవార్త: జలదంకి మండలం గట్టుపల్లి చింతలపాలెంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గొట్టిపాటి ప్రసాద్ నాయుడు దారుణహత్యకు గురయ్యాడు. గ్రామంలోని తన కోళ్ల ఫారంలో పనులు చేస్తుండగా గుర్తు తెలియని దుండగులు కోళ్ల కావాలంటూ వచ్చి ఈ హత్యకు పాల్పడినట్లు చెప్పుకుంటున్నారు. ఈ దారుణ హత్య మండలంలో కలకలం రేపింది. ఎవరు ఎందుకు హత్య చేసి ఉంటారన్న అనుమానంతో చర్చ సాగుతుంది. ఇది రాజకీయ హత్య వ్యక్తిగతంగా జరిగిన మర్డరా అంటూ మండలవాసులు చర్చించుకుంటున్నారు. పట్టపగలు కోళ్ల ఫారం సమీపంలో దాదాపు 200 మంది పైగా ఓ కర్మ కతువుల్లో నిమగ్నమైన సమయంలో కూతవేటు దూరంలో ఈ హత్య జరగడం సంచలనం రేపింది. గుర్తుతెలియని ఇద్దరు యువకులు కోళ్ల కావాలంటూ ప్రసాద్ నాయుడుతో మాట్లాడటం అక్కడ ఉన్న మరో వ్యక్తి గమనించారని చెప్పుకుంటున్నారు. ఆవ్యక్తి వేరే పని కోసం గ్రామంలోనికి వెళ్ళగా ఈ స్వల్ప సమయంలోనే హత్య జరిగిందని అంటున్నారు. ఈ విషయం మండలంలో దావనముల వ్యాపించింది. ఎస్సై లతీఫ్ ఒనిసా తన సిబ్బందితో హుటాహుటిన చింతలపాలెం వెళ్లారు. దేహాన్ని పరిశీలించారు. కావలి డిఎస్పి శ్రీధర్ సిఐలు వెంకటనారాయణ, గిరిబాబు, ఫిరోజ్ ఖాన్, రాజేశ్వరరావులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. క్లూస్ టీం, డాగ్స్ టీం వచ్చి వివరాలు సేకరించారు. డాగ్ స్వార్డ్ ఆ ప్రాంగణంలో తిరిగి స్థానిక రామాలయం వద్దకు వెళ్ళింది. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



## బిల్లులు లేని సిగరెట్లు పట్టివేత

### - రూ.20 లక్షల సరుకు స్వాధీనం

నెల్లూరు క్రైమ్, నవంబరు 26 ప్రభాతవార్త: బిల్లులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్న సిగరెట్ ప్యాకెట్లు, గుట్కా ప్యాకెట్లను నెల్లూరు విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. నెల్లూరు సిటీలోని జేమ్స్ గార్డెన్, వెంకట్రామాపురం రెండవ వీధిలోని ఓ పార్సెల్ సర్వీస్ నందు అక్రమంగా బిల్లులు లేకుండా సిగరెట్లు, పాన్ మసాలాలు రవాణా అవుతున్నాయని నమ్మదగ్గ సమాచారం మేరకు బుధవారం జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, రాష్ట్ర బిళీగి అధికారులు కలిసి సంయుక్తంగా ఆకస్మిక దాడులు నిర్వహించి సోదాలు జరిపారు. అనుమానాస్పదంగా వున్న 27 కార్టన్ బాక్సులను గుర్తించి తనిఖీ చేయగా అందులో 24 బాక్సుల సిగరెట్స్ 3 బాక్సుల పాన్ మసాలా ప్యాకెట్లు ఉన్నాయి. ట్రాన్స్‌పోర్ట్ సర్వీస్ వారిని బిల్లులు చూపించమని కోరగా వారు ఎటువంటి బిల్లులు లేవని తెలిపారు. వెంటనే అధికారులు వాటిని స్వాధీనం చేసుకుని తదుపరి చర్యలు నిమిత్తం జీఎస్టీ కార్యాలయానికి తరలించారు. సరుకు మొత్తం విలువ సుమారు రూ.20 లక్షలుగా ఉంటుందని ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ దాడుల్లో విజిలెన్స్ సీఐ నరసింహారావు, డిసిటిఓలు విష్ణు, సుబ్బారావులు పాల్గొన్నారు.



## శ్రీశైల మల్లన్న హుండీ ఆదాయం రూ.7.27 కోట్లు

శ్రీశైలంప్రాజెక్టు, నవంబరు 26 ప్రభాతవార్త: శ్రీశైలం మల్లన్న హుండి ఆదాయం గత ఏడాది కార్తికమాసం కంటే ఈ ఏడాది కార్తికమాసం హుండి ఆదాయం రికార్డు బ్రెక్ చేసిందని శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఏడాది కార్తికమాసం హుండి ఆదాయం రాబడి పెరిగిందన్నారు. శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జునస్వామివార్ల దర్శన బాగ్యం కోరకు రెండు తెలుగు రాష్ట్రాలే కాకుండా దేశ విదేశాల నుండి ఇతర రాష్ట్రాల నుండి వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందన్నారు. భక్తుల సంఖ్య రెట్టింపు ఉండడంతో క్షేత్ర ప్రాశ్యస్తం నలుదిశలు వ్యాపిస్తుందన్నారు.ఈ క్రమంలోనే మంగళవారం నిర్వహించిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.7,27,26,400/-ల నగదు రాబడిగా లబించిందన్నారు. కాగా ఈ హుండిల రాబాడిని భక్తులు గత 33 రోజుల్లో సమర్పించడం జరిగింది. గత ఏడాది కార్తికమాసంలో రూ.5,96,92,376/-లు రాబడిగా లబించడం జరిగిందన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది రూ.1,30,34,024/-ల అధిక రాబడిగా లబించడం విశేషం అన్నారు. ఈ నగదుతో పాటు 117గ్రాముల 800 మిల్లిగ్రాముల బంగారం,7కేజిల 230 గ్రాముల వెండి లబించాయన్నారు. అదేవిధంగా 646-యుఎస్ఏ డాలర్లు, 120-యుఏఈ దిర్హామ్, 85-సౌదిరియాల్స్, 136-కత్తార్ రియాల్స్, 30-సింగపూర్ డాలర్లు, 25-ఆస్ట్రేలియా డాలర్లు, 85-ఇంగ్లాడు పౌండ్స్, 200-ఓమన్ బైసా, మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండిల లెక్కింపులో లభించాయన్నారు. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేప్పట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈవో ఎం.శ్రీనివాసరావు, డిఈఓ ఆర్.రమణమ్మ, పలువురు శాఖాధిపతులు, ఆయా విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు, దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ హరిచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆగ్నేయ గణపతి ఆలయ కుంబాభిషేకంలో పాల్గొన్న నాయకులు అధికారులు

## శ్రీకాళహస్తిలో ఆగ్నేయ గణపతి ఆలయ కుంభాభిషేకం పూజలు ప్రారంభం

శ్రీకాళహస్తి, నవంబరు 26 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న నవసంది వినాయకులలో ఒకటైన బేరివారి మండపం కూడలిలో వెలసిన ఆగ్నేయ గణపతి ఆలయ జీర్ణోద్ధారణ గావించారు. ఈ ఆలయ కుంబాభిషేకం కార్యక్రమాలను మంగళవారం రాత్రి నుంచి బేరివారి మండపం వద్ద భక్తి శ్రద్దలతో ప్రారంభించారు.రాబోవు మహాశివరాత్రి సందర్భంగా తొమ్మిది మంది గణపతి ఆలయాలు ఉండాలి కాబట్టి ఆగ్నేయ గణపతి ఆలయాన్ని పునర్నిర్మించారు.నూతన ఆలయంలో వినాయక విగ్రహ ప్రతిష్ట దేవాలయ కుంబాభిషేకంకు శ్రీకారం చుట్టారు. వేదపండితుల వేద మంత్రాలతో సంప్రదాయ బద్దంగా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. హోమాలు ఏర్పాటు చేసి పూజలను ప్రారంభించారు. రెండవ రోజు బుధవారం కార్యక్రమాల్లో విశేష పూజలు, హోమాలు వైదిక క్రతువులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్ సారధ్యంలో వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఆలయ ఉప ప్రధానార్చకులు దక్షిణామూర్తి, ఆలయపౌరోహితులు అర్ధగిరి, వేదపండితులు గోవింద శర్మ, ఈసందర్బంగా ఆగ్నేయ గణపతి విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యురాలు కోలా విశాలాక్షి, ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి, డిప్యూటి ఇఓ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ కుమార్, తెలుగుదేశం నాయకులు దుర్గాప్రసాద్, వజ్రం కిషోర్, దేవస్థానం సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ రఘురామ టార్చర్ కేసులో ఐపిఎస్ సునీల్‌కు నోటీసులు

### డిసెంబర్ 4న గుంటూరు సిసిఎస్‌కు రండి ఎస్పీ దామోదర్ తాఖీదులు




విజయవాడ, నవంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి: అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజును గత వైసీపీ ప్రభుత్వంలో టార్చర్ చేసిన కేసులో ఇవాళ మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. తనపై కస్టడీలో దాడి చేసిన వారిపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని ఇప్పటికే ఆయన అసంతృప్తిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇవాళ ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ ఐపీఎస్ అధికారికి సమన్లు పంపింది. గత వైసీపీ ప్రభుత్వంలో ఐపీఎస్ పీవీ సునీల్ కుమార్ సీఐడీ చీఫ్‌గా పనిచేశారు. అప్పట్లో రఘురామకృష్ణంరాజు వైసీపీ ఎంపీగా ఉన్నారు. వైసీపీ నుంచి గెలిచి సొంత ప్రభుత్వంపై నిత్యం విమర్శలకు దిగేవారు. ఈ క్రమంలోనే రఘురామరాజుపై రాజద్రోహం ఆరోపణలతో కేసు నమోదు చేసి అరెస్టు చేసింది. అనంతరం గుంటూరు సీఐడీ కస్టడీలోకి తీసుకున్న రఘురామపై అక్కడ పోలీసులు దాడి చేసారు. అనంతరం గుంటూరు ఆస్పత్రికి తీసుకెళ్లగా.. అక్కడి డాక్టర్లు కూడా ఆయనకు గాయాలేవీ కాలేదని తప్పుడు రిపోర్టులు ఇచ్చారు. ఈ వ్యవహారంపై రఘురామ సుప్రీంకోర్టు వరకూ వెళ్లి సికింద్రాబాద్ ఆర్మీ ఆస్పత్రిలో మరోసారి పరీక్షలు చేయించుకునేందుకు అనుమతి తెచ్చుకున్నారు. అలాగే బెయిల్ కూడా తెచ్చుకున్నారు. ఆ తర్వాత టీడీపీలో చేరిన రఘురామరాజు.. అప్పట్లో తనపై దాడి చేసిన పోలీసులపై కూటమి సర్కార్ వచ్చాక చర్యలు తీసుకుంటారని ఆశించినా పోలీసులు నామమాత్రంగా కేసు నమోదు చేసి వదిలేశారు. దీనిపై రఘురామ చాలా కాలంగా అసంతృప్తిగా ఉన్నారు. ముఖ్యంగా తనపై దాడి చేయించినట్లు ఆరోపిస్తున్న ఐపీఎస్ పీవీ సునీల్ కుమార్‌ను కనీసం నోటీసులు ఇచ్చి విచారణకు సైతం పిలిపించకపోవడంపై అసంతృప్తితో ఉన్నారు. ఈ నేపథ్యంలో గుంటూరు పోలీసులు ఎట్టకేలకు రఘురామ కేసుపై కదిలారు. ఆయనపై దాడి కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్‌ను వచ్చే నెల 4న విచారణకు హాజరుకావాలని నోటీసులు పంపారు. ఈ మేరకు గుంటూరు సీసీఎస్ స్టేషన్‌కు విచారణకు రావాలని ఎస్పీ దామోదర్ నోటీసుల్లో పేర్కొన్నారు.

## రైతులకు ఎలాంటి ఆందోళన వద్దు... పంటలకు భరోసా కల్పిస్తాం

# పంటలన్నింటికీ మద్దతు ధర దక్కాల్సిందే


- ధాన్యం కొనుగోళ్లలోనూ... చెల్లింపుల్లోనూ ఇబ్బంది తలెత్తకూడదు
- రైతులకు గోనె సంచుల సరఫరాలో లోపాలు ఉండొద్దు
- పత్తి, అరటి, మొక్క జొన్న రైతుల కష్టాన్ని అధిగమించేందుకు చర్యలు
- రైస్ మిల్లర్లు, ట్రేడర్లు, ఎగుమతిదారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించండి
- వ్యవసాయ, పౌర సరఫరాల శాఖల సమీక్షలో సిఎం చంద్రబాబు
- పత్తి కొనుగోళ్లల్లో ఇబ్బందులపై కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ కార్యదర్శికి సిఎం ఫోన్




విజయవాడ, నవంబరు 26 ప్రభాతవార్త: రాష్ట్రంలో పండుతున్న అన్ని పంటలకు ధరలు తగ్గకుండా... ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా... రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లల్లోనూ... చెల్లింపుల్లోనూ ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని ఆదేశించారు. బుధవారం సచివాలయంలో వ్యవసాయ, పౌరసరఫరాల శాఖపై ముఖ్యమంత్రి సమీక్షి ంచారు. అలాగే పత్తి, అరటి, జొన్న వంటి పంటలు సాగు చేసే రైతులకు ఉన్న ఇబ్బందులను అధిగమించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రబీ సీజన్‌లో 50.75 లక్షల టన్నుల మేర ధాన్యాన్ని సేకరించాలనే అంచనాలు పెట్టుకున్నట్టు అధికారులు వివరించారు. ధాన్యం కొనుగోళ్ల నిమిత్తం రూ.13,451 కోట్లు చెల్లింపులు జరపాల్సి ఉంటుందని అధికారులు చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "చెల్లింపుల్లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలి. రెండు రోజుల్లో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన చెల్లింపుల ప్రక్రియను పూర్తి చేయాలి. దీనికి సంబంధించిన నిధుల విషయంలో ఆర్థిక శాఖతో సమన్వయం చేసుకోవాలి. భారీ వర్షాలు ఉంటాయనే వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా గోనె సంచులను రైతులకు అందించాలి." అని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### సమీక్ష నుంచే కేంద్ర కార్యదర్శికి ఫోన్

పత్తి కొనుగోళ్లల్లో సీసీఐ తెచ్చిన కొత్త విధానాల వల్ల ఇబ్బందులు వస్తున్నాయని మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. దీంతో సమీక్ష నుంచే కేంద్ర టెక్స్‌టైల్స్ కార్యదర్శి నీలం రావుతో ముఖ్యమంత్రి మాట్లాడారు. పత్తి కొనుగోళ్ల విషయంలో ఎదురవుతున్న సమస్యను వివరించారు. కొత్తగా తెచ్చిన విధానాల వల్ల రాష్ట్రంలోని పత్తి రైతులు ఇబ్బందులు పడుతున్నారని నీలంరావుకు ముఖ్యమంత్రి వివరించారు. అలాగే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్ష సూచన ఉండడంతో సమస్యను త్వరితగతిన పరిష్కారించాలని కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ కార్యదర్శిని సీఎం కోరారు. అనంతరం సమీక్షలో సీఎం మాట్లాడుతూ..."పత్తి కొనుగోళ్ల అంశంలో ఎదురవుతున్న ఇబ్బందుల విషయంలో కేంద్రంతో నిత్యం సంప్రదింపులు జరపాలి. ఈ మేరకు కేంద్ర మంత్రి రామ్మోహన్నాయుడు, ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలుకు బాధ్యతలు అప్పజెప్పాలి. అరటి, జొన్న ధరలపై ఉన్న సమస్యలను అధిగమించాలి. వీటికి సంబంధించి స్థానిక ట్రేడర్లు, ఎగమతి దారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించాలి. అలాగే ధాన్యం కొనుగోళ్ల విషయంలోనూ రైస్ మిల్లర్లతో సంప్రదింపులు జరపాలి. వాతావరణాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేయాలి. భారీ వర్షాలు, వచ్చే అవకాశం ఉంటే.. రైతులను అలెర్ట్ చేయడంతోపాటు పంటలను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి." అని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సమీక్షలో వ్యవసాయ, పౌర సరఫరాల శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




## రాజధానిలో వేంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణకు

# నేడు భూమిపూజ

- రెండు దశల్లో రూ.260 కోట్లతో అభివృద్ధి పనులు
- ఆలయ ప్రాకారం, మహా రాజగోపురం, మండపాలు, ఆంజనేయస్వామి ఆలయాల నిర్మాణం
- మాడ వీధులు, అన్నదాన కాంప్లెక్స్ తదితర నిర్మాణాలకు

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన

విజయవాడ, నవంబరు 26 ప్రభాతవార్తప్రతినిధి: అమరావతి రాజధాని వెంకటపాలెంలోని వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రేపు ఉదయం 10.30 గంటలకు శంకుస్థాపన చేయనున్నారు. రూ.260 కోట్లతో రెండు దశల్లో చేపట్టనున్న పనులకు సీఎం చేతుల మీదుగా భూమిపూజ జరుగనుంది. మొదటి దశలో రూ.140 కోట్లు వ్యయంతో వివిధ పనుల్ని చేపట్టనున్నారు. రూ.92 కోట్లతో ఆలయం చుట్టూ ప్రాకారం నిర్మించనున్నారు. ఏడంతస్తుల మహా రాజగోపురం, ఆర్జిత సేవా మండపం, అద్దాల మండపం, వాహన మండపం, రథ మండపం, ఆంజనేయ స్వామి ఆలయం, పుష్కరిణి, కట్ స్టోన్ ఫ్లోరింగ్ నిర్మిస్తారు. వీటి నిర్మాణాలకు రూ. 48 కోట్లు ఖర్చు కానుంది. ఇక రెండోదశ పనులను రూ.120 కోట్లతో చేపట్టనున్నారు. శ్రీవారి ఆలయ మాడ వీధులు, అప్రోచ్ రోడ్లు, అన్నదాన కాంప్లెక్స్, యాత్రికులకు విశ్రాంతి భవనం, అర్చకులు, సిబ్బందికి క్వార్టర్స్, రెస్ట్ హౌస్, పరిపాలనా భవనం, ధ్యాన మందిరం, వాహనాల పార్కింగ్ వంటి పనులను చేపట్టనున్నారు. ఇప్పటికే ఆలయ నిర్మాణం మొదటి విడత పూర్తైన నేపథ్యంలో రేపు శంకుస్థాపన అనంతరం రెండు, మూడవ విడత పనులు చేపట్టనున్నారు. 4వ విడత పనుల్ని త్వరలోనే చేపట్టి టెండర్లు పిలుస్తారు.

### ఆలయ విస్తరణకు గత ప్రభుత్వంలో గ్రహణం

తిరుమల తరహాలో రాజధాని అమరావతిలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మించాలని 2019కి ముందు టీడీపీ ప్రభుత్వం నిర్ణయించింది. కృష్ణా నది తీరాన అత్యద్భుతంగా వేంకటేశ్వర దేవాలయ నిర్మాణానికి 25.417 ఎకరాలు కేటాయించి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక గత పాలకులు ఆలయ విస్తీర్ణాన్ని కుదించారు. కేటాయించిన భూమిలోనూ కోత పెట్టడంతో పాటు విస్తరణ పనులు రద్దు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్లీ అమరావతిలోని శ్రీ వేంకటేశ్వరస్వామికి దేవాలయం విస్తరణ పనులకు శ్రీకారం చుట్టింది.

## వన్యకుల క్షత్రియ డైరెక్టర్ భూపతి మృతిపట్ల సిఎం విచారం

విజయవాడ, నవంబరు 26 ప్రభాతవార్తప్రతినిధి: కుప్పం నియోజకవర్గం, వీర్నమల గ్రామానికి చెందిన రాష్ట్ర వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ వి.భూపతి మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీకి వీరాభిమాని అయిన భూపతి విద్యుత్ షాక్‌తో మృతి చెందడం బాధాకరమని అన్నారు. వార్డు మెంబర్‌గా, గ్రామపార్టీ అధ్యక్షుడిగా భూపతి సేవలందించారని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. భూపతి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ అండగా ఉంటుందని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు.

# సోషలిజంతోనే సమానత్వం

### చైనా క్యూబాలు పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా నిలుస్తున్నాయి

### సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు



అనంతపురం, నవంబరు 26 ప్రభాతవార్త బ్యూరో: తారతమ్యాల్లేని సమసమాజ నిర్మాణం సోషలిజంతోనే సాధ్యమని, చైనా, క్యూబా తదితర దేశాలు పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా నిలుస్తున్నాయని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో సోషలిజం ఔన్నత్యం... సామ్రాజ్య వాద ప్రమాదం అన్న అంశంపై నగరంలోని లలిత కళాపరిషత్ హాలులో బుధవారం సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముందు నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానం నుంచి టవర్‌క్లాక్ మీదుగా సప్తగిరి సర్కిల్ వరకు రెడ్‌షర్టు వాలంటీర్ల ప్రదర్శన జరిగింది. సిపిఎం నాయకులు, కార్యకర్తలతోపాటు, అభిమానులు రెడ్‌కలర్ డ్రస్సులు ధరించి వందలాది మందితో మార్చ్‌ఫాస్టు జరిగింది. ఈ సందర్భంగా జిందాబాద్ సిపిఎం అంటూ సాగిన ఈ ప్రదర్శన అందరినీ ఆకర్శించింది. అనంతరం సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సుల్లో సిపిఎం అగ్రనేత బివి.రాఘవులు మాట్లాడుతూ సోషలిజం అంటే ఏమిటన్నది 1917లో రష్యాలో జార్ చక్రవర్తిని పదవీచ్యుతిని చేసి కార్మికులు, కర్షకులు రాజ్యాధికారం చేపట్టారని తెలిపారు. అప్పటి నుంచి 50 ఏళ్లపాటు రష్యాలో సోషలిస్టు ప్రభుత్వం ప్రజలకు ఏమి చేసిందన్నది పరిశీలిస్తే సోషలిజం గొప్పతనం అర్థమవుతుందని చెప్పారు. విద్య, వైద్యం, ఉపాధి, ఇలా అన్ని రంగాల్లో సమానత్వం సాధించిందని గుర్తు చేశారు. ప్రపంచం మొత్తం సోషలిజం వైపు చూస్తున్న తరుణంలో పెట్టుబడీదారి వ్యవస్థ కుట్రలు పన్ని ఆ ప్రభుత్వాన్ని కూల్చివేసిందని పేర్కొన్నారు. ఇప్పుడు కూడా ప్రపంచంలో చైనా, క్యూబా తదితర దేశాలు పెట్టుబడీదారి వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా నిలుస్తున్నాయన్నారు. సోషలిస్టు పాలనలో దేశాభివృద్ధి ఏ రకంగా ఉంటుందన్నది కూడా గతంలో రష్యా, ఇప్పుడు చైనా చాటి చూపుతున్నాయని పేర్కొన్నారు. ఈ సదస్సులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఓబుళకొండారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి నల్లప్ప, సిపిఎం సీనియర్ నేత రాంభూపాల్‌రెడ్డి, ఇతర సిపిఎం నాయకులు నాయుడు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గన్ మిస్సింగ్.. తాకట్టులో రికవరీ బంగారం

### అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వ్యవహారం



**హైదరాబాద్,నవంబరు 26,ప్రభాతవార్త:** అం బర్‌పేట్ పోలీసు స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఓఎస్ఐ వ్యవహారశైలి పోలీసు విభాగానికి మచ్చ తెచ్చింది. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ భానుప్రకాశ్ రెడ్డి తన సర్వీసు రివాల్వ ర్‌ను పోగొట్టుకున్నాడు. అంతే కాకుండా చోరి సొస్తుగా రికవరి చేసిన నాలుగున్నర తులాల బంగారాన్ని తాకట్టు పెట్టుకున్నాడు. గత 5 నెలల క్రితం నుంచి రివాల్వార్, బంగారు తకట్టు విషయం జరిగినప్పటికి బయటకు పొక్క కుండా జాగ్రత్త పడ్డాడు. అయితే బంగారు పోగొట్టుకున్న వ్యక్తి సైతం ఒత్తిడి తేవడంతో ఉన్నాతాధి కారులు ప్రత్యేక దృష్టి సారించారు. దీంతో సుమారు 2 నెలల దీర్ఘకాలిక సెవుపై వెళ్లాడు. ఇతని రివాల్వర్, బంగారంపై ఉన్నతా ధికారులు రోజు రోజుకు ఒత్తిడి తేవడంతో విషయం బయటపడింది. దీంతో అతన్ని ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఇతను మధ్య వ్యక్తితో బంగారాన్ని కుదువబెట్టిన వ్యక్తిని సైతం విచారంచడంతో మరిన్ని విషయాలు బయటకు వచ్చినట్లు తెలుస్తుంది. అయితే ఈ విషయం పోలీసు శాఖకు సంబంధించింది కావడంతో పోలీసులు సైతం గోప్యత ప్రదర్శిస్తున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ కిరణ్‌కుమార్ బుధవారం తెలిపారు.

**బెట్టింగే కారణం?:** భాను ప్రకాశ్ రెడ్డి ఆన్లైన్ బెట్టింగ్ అలవాటు ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. బెట్టింగ్ వ్యసనంతో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయినట్లు తెలుస్తుంది. ఆర్థికంగా ఉన్న కష్టాల నుంచి గట్టేందుకు అడ్డదా రులు తొక్కినట్లు తెలుస్తుంది. ఇతనికి ఆంధ్రప్రదేశ్లో మరో ప్రభుత్వ ఉద్యోగం వచ్చినట్లు సమాచారం. అయితే ఈవిషయంపై పలువురు పోలీస్ ఉన్నతా ధికారులను ప్రశ్నించగా భానుప్రకాశ్‌ను నాలుగురోజుల క్రితమే సస్పెండ్ చేశామని చెప్పడం కొస మెరుపు.




## సుక్మాలో నక్సల్స్ డంప్ లభ్యం

**చర్ల,నవంబరు26, ప్రభాతవార్త:** చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా పాలగూడ క్యాంపు సమీపంలోని అటవి ప్రాంతంలో మావోయిస్టులు భద్ర పరిచిన భారీ మొత్తంలో ఉన్న ఆయుధాలను ఇతర మందుగుండి సామగ్రిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. సెర్చ్ ఆపరేషన్ కు వచ్చే భద్రతా బలగాలను లక్షంగా చేసుకొని అటవి ప్రాంతంలోని కొండపై వీటిని భద్రపరిచారని విశ్వ సనీయ సమాచారం మేరకు సిఆర్పీఎఫ్ 150 బెటాలియన్ అసిస్టెంట్ కమాం డర్ అజయ్ కుమార్ నేతృత్వంలో క్యాట్ కోయ్ 150బిఎన్ బెటాలియన్ సభ్యులు సంయుక్తంగా ఆపరేషన్‌లో పాల్గొన్నారు. భద్రతా బలగాలు స్వాధీ నం చేసుకున్న వాటిలో సింగిల్ షాట్ రైఫిల్ ( ఓవర్ ముజిల్ లోడింగ్)35 జెలిటన్ స్టిక్స్ 7బిజిఎల్ హెడ్స్ ఎలక్ట్రికల్ డిటోనేటర్లు నాన్ ఎలక్ట్రికల్ డిటో నేటర్లు నక్సల్స్ సామాగ్రి సాహిత్యం పుస్తకం నలభై మీటర్ల ఫ్లెక్సి బుల్ వైర్ ఇతర సామాగ్రి ఉంది.

## బీజాపూర్‌లో 41 మంది

# మావోయిస్టుల లొంగుబాటు

### వీరిపై 1.19కోట్ల రివార్డు



**చర్ల,నవంబరు 26, ప్రభాతవార్త:** చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మావోయిస్టు ఉద్యమాని ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. మావోయిస్టు అగ్రనేతలు నంబాల కేశవరావు హిడ్మా మరి కొందరు కేంద్ర కమిటి సభ్యుల మరణం అదే క్రమంలో మరి కొందరి అగ్రనేతల లొంగుబాట్లతో నిస్తేజంలో ఉన్న దళ సభ్యులు ఏరియా కమిటి సభ్యులు లొంగుబాటుకు సిద్దం అయ్యారు. ఈ క్రమంలో బీజాపూర్ జిల్లా ఎస్పి ఎదుట 41 మంది మావోయిస్టులు లొంహిపొయారు. లొంగిపోయిన వారిపై 1.19కోట్ల రివార్డ్ ఉన్నట్లు వెల్లడించారు. చత్తీస్‌గఢ్ ప్రభుత్వం నక్సల్ నిర్మూలన మరియు పునరావాస విధానం పథకంపై సానుకూల ఫలితాలు వస్తున్నాయని మరోసారి స్పష్టంగా కనిపించాయని ఎస్పి అన్నారు. లొంగిపోయిన వారిలో 12 మంది మహిళలు ఉన్నారని బెటాలియన్ నంబర్ 1 వివిధ ఏరియా కమిటీల సభ్యులు ప్లాటూన్ కంపెనీ మిలీషియా కమిటి సభ్యులు ఉన్నారు. పోలీసుల వివరాల ప్రకారం సౌత్ సబ్ జోనల్ బ్యూరో నుండి 39 మందిమావోయిస్టులు ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర కమిటి ధమ్తారి గరియాబంద్ నౌవాపాద డివిజన్ సభ్యులు ఉన్నారు. పునరావాసం భద్రత మరియు సంభాషణ ఆధారిత విధానం నియ్యద్ నెల్లా నార్ పథకం కార్యకర్తలను లొంగిపోవడానికి మూలకా రణం అని జనవరి 2025 నుండి రాష్ట్రంలో నక్సలైట్ సంఘటనలలో పాల్గొన్న 528 మంది మావోయిస్టులను అరెస్టు చేయగా 560 మంది లొంగిపోయారు. ఇదే సమయంలో వివిధ ఎన్‌కౌంటర్లలో 144 మంది మావోయిస్టులు మరణించారు. జనవరి 2024 నుండి ఇప్పటి వరకు 790 మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసారని 1,031 మందిని అరెస్టు చేసామని 202 మంది ఎన్‌కౌంటర్లలో మరణించినట్లు వెల్లడించారు. లొంగిపోయిన ఒక్కొక్కరికి 50 వేల రూపాయల తక్షణ సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సిఆర్ పిఎఫ్ ఉన్న తాధికారులు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాలయ కల్యాణంలో విషాదం

# కరెంట్ షాక్‌తో బాలిక మృతి

**కొడిమ్యాల, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ ృ వేంకటేశ్వర స్వామి దేవాలయ వేడుకలో జరిగిన విషాద ఘటన గ్రామాన్ని కలచివేసింది. స్థానిక తిప్పర వేణి నాగరాజు (38), ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన వారు, నవంబర్ 26న కొడిమ్యాల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి వివరించిన ప్రకారం తన పెద్ద కూతురు తిప్పర వేణి మధుశ్రీ (11) నవంబర్ 25వ తేదీ రాత్రి జరిగిన వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సమయంలో కరెంట్ షాక్‌కు గురై మృతిచెందింది. ఫిర్యాదు వివరాల ప్రకారం రాత్రి 10గంటల 45ని. సమయంలో దేవాలయంలో గల మెట్ల వద్ద ఇతర చిన్నారులతో కలిసి ఆడుకుంటున్న మధుశ్రీకి, కళ్యాణోత్సవం కోసం అమర్చిన అలంకరణ ఎలక్ట్రిక్ లైటింగ్ వైర్లు మెడకు తగిలి తీవ్ర ఎలక్ట్రిక్ షాక్ తగిలింది. వెంటనే కుటుంబ సభ్యులు, భక్తులు ఆమెను కాపాడేందుకు ప్రయత్నించినప్పటికీ, స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే ప్రాణం కోల్పోయినట్లు తెలిపారు. తన కూతురు మృతికి కారణం దేవాలయం మేనేజ్ మెంట్ పర్యవేక్షణ లోపం, భద్రతా నియమాలు పాటించకపోవడం, లైటింగ్ అమరిక చేసిన వ్యక్తి నిరక్ష ్యం అని ఫిర్యాదులో తండ్రి పేర్కొన్నారు.

# 'సర్'పై స్టే ఇవ్వలేం




### విచారణ కొనసాగిస్తాం: సుప్రీంకోర్టు స్పష్టీకరణ

### కేరళ, తమిళనాడు, బెంగాల్ పిటిషన్లు

### వేర్వేరుగా విచారణ తేదీలు ఖరారు

### కేంద్ర ఎన్నికల సంఘానికి నోటీసులు

### అఫిడవిట్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశం

**న్యూఢిల్లీ, నవంబరు 26:** దేశవ్యాప్తంగా కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్– ఎస్ఐఆర్)ను తక్షణమే నిలిపేయడం సాధ్యం కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ అంశంపై స్టే విధించడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఇప్పటికే ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతున్నందున, ఈ దశలో దానిపై స్టే ఇవ్వడం సాధ్యం కాదని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. అయితే, ఈ పిటిషన్లపై విచారణ కొన సాగిస్తామని తెలిపింది. మరోవైపు ఎస్ఐఆర్ నిలిపేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై వివరణ ఇవ్వాలని, దీనికి సంబంధించిన పూర్తి వివరాలతో అఫి డవిట్ దాఖలు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు ఆదే శిం చింది. దీంతో ఈ అంశంపై తుది నిర్ణయం కోసం కోర్టు తదుపరి విచారణ చేపట్టనుంది. అలాగే ఎస్ఐఆర్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు విచారణ తేదీలను ఖరారు చేసింది. కేరళ రాష్ట్రానికి సంబంధించిన పిటిషన్లను డిసెంబరు 2న, తమిళనాడు పిటిషన్లను డిసెంబరు 4న, పశ్చిమ బెంగాల్‌కు సంబంధించిన పిటిషన్లను డిసెంబరు 9న విచారణ చేపట్టనున్నట్లు తెలియజేసింది. ఈ విధంగా పలు రాష్ట్రాల్లోని ఓటర్ల జాబితా సవరణపై దాఖ లైన సవాళ్లను సుప్రీంకోర్టు ఒకేసారి విచారణకు స్వీకరించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

# రాజ్యాంగ విధులే ప్రజాస్వామ్యానికి పునాదులు

### కొత్త ఓటర్లను గౌరవించండి

### దేశ ప్రజలకు ప్రధాని మోడీ లేఖ

### రాజ్యాంగం వల్లే ప్రధానినయ్యా

### సోషల్ మీడియాలో మోడీ ట్వీట్



**న్యూఢిల్లీ, నవంబరు 26:** దేశంలోని ప్రతి పౌరుడు రాజ్యాంగ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపునిచ్చారు. పౌరుల రాజ్యాంగ విధులే బలమైన ప్రజాస్వామ్యానికి పునాదులని అభిప్రాయపడ్డారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశ ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. దేశంలో నూతన ఓటర్లను గౌరవించాలని అందులో కోరారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్యం బలోపేతమవుతుందని పేర్కొన్నారు. 18 ఏళ్లు నిండిన కొత్త ఓటర్లను గౌరవిస్తూ పాఠశాలలు, కళాశాలలు రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా ప్రధాని మోడీ సూచించారు. విధుల నిర్వహణ నుంచే హక్కులు పుట్టుకొస్తాయని, జాతిపిత మహాత్మా గాంధీ దీన్నే విశ్వసించారని ఈ సందర్భంగా ప్రధాని గుర్తుచేశారు. విధులను నిర్వర్తించడం అనేది సామాజిక, ఆర్థిక పురోగతికి పునాది వంటిదని స్పష్టం చేశారు.

నేడు మనం తీసుకునే నిర్ణయాలు, నిర్వర్తించే బాధ్యతలే.. భావి జీవితాన్ని నిర్మిస్తాయని ప్రధాని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా చెప్పారు. దేశం వికసిత్ భారత్ దిశగా ముందడుగు వేస్తున్నప్పుడు పౌరులు కూడా తమ విధులను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. దేశం మనకు చాలా ఇచ్చిందనే ఆలోచన వస్తే, ప్రతీ ఒక్కరు బాధ్యతాయుతంగా, స్వచ్ఛందంగా విధులను నిర్వర్తించేందుకు సిద్ధమైపోతారని మోడీ పేర్కొన్నారు. మన ప్రతి చర్య, ప్రతీ నిర్ణయం దేశ లక్ష్యాలు, ప్రయోజనాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని, తద్వారా భారత రాజ్యాంగ నిర్మాతల ఆశయాలను నెరవేర్చాలని కోరారు. "మన రాజ్యాంగం.. గౌరవం, సమానత్వం, స్వేచ్ఛ వంటి వాటికి అత్యంత ప్రాముఖ్యతను ఇస్తుంది. మనకు హక్కులను కల్పిస్తూనే.. పౌరులుగా మన విధులనూ గుర్తుచేస్తుంది. వీటిని నెరవేర్చడానికి మనం ఎల్లప్పుడూ ప్రయత్నించాలి. అవే బలమైన ప్రజాస్వామ్యానికి పునాది" అని మోడీ పేర్కొన్నారు.

### రాజ్యాంగం వల్లే ప్రధానమంత్రి అయ్యా

"నేనొక సామాన్య కుటుంబం నుంచి వచ్చాను. ఆర్థికంగా మా కుటుంబం పరిస్థితి అంతంతే. అయినా గత 24 ఏళ్లుగా దేశ ప్రజలకు సేవ చేయగలుగుతున్నా. 2014లో తొలిసారి పార్లమెంటు భవనంలోకి అడుగుపెట్టేటప్పుడు వినమ్రంగా వంగి మెట్లకు మొక్కాను. ఎందుకంటే అది ప్రజాస్వామ్య దేవాలయం. 2019లో పార్లమెంటు సెంట్రల్ హాల్ వేదికగా నేను వినమ్రంగా వంగి నుదుటితో భారత రాజ్యాంగ గ్రంథాన్ని తాకి నమస్కారాలు సమర్పించాను. నాలాంటి ఎంతోమందికి ఎన్నో అవకాశాలను భారత రాజ్యాంగం ఇచ్చింది. నా లాంటి వాళ్లకు కలలు కనే శక్తిని, ఆ దిశగా పనిచేసేలా బలాన్ని రాజ్యాంగమే ప్రసాదించింది' అని ప్రధాని మోడి తెలిపారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజ్యాంగ నిర్మాతలకు ప్రధాని మోడీ నివాళి అర్పించారు. రాజ్యాంగ దినోత్సవం వేళ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

### వరల్డ్ యూత్ ఛాంపియన్‌షిప్‌లో
# భారత్‌కు రజతం

**న్యూఢిల్లీ:** టేబుల్ టెన్నిస్ ప్రపంచ యూత్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ రికార్డు సృష్టించింది. ఈ ఛాంపియన్‌షిప్‌లో భారత్ జట్టు తొలిసారిగా రజత పతకాన్ని గెలుచుకుంది. కూడిన బాలుర అండర్ 19 ఈవెంట్‌లో పోటీ పడుతున్న అంకుర్, అభినంద్, ప్రియనుజ్‌తో కూడిన ముగ్గురూ, పునీత్ బిశ్వాస్‌తో కలిసి, స్వర్ణ పతక పోరులోకి ప్రవేశించి చరిత్ర పుస్తకాల్లోకి లిఖించుకున్నారు. ఈ క్రీడలో ప్రపంచ



ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్‌కు చేరుకున్న తొలి భారత జట్టుగా నిలిచింది. జపాన్‌తో జరిగిన ఫైనల్ 0-3 తేడాతో ఓడిపోయిన తర్వాత భారత్ రజత పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. సెమీఫైనల్లో చైనీస్ తైపీ 2-2తో స్కోరు సమం చేయడంతో నిరాశపడ్డా, ఆ తర్వాత టైలోని చివరి మ్యాచ్‌లో అభినందన్ 3-0 తేడాతో విజయం సాధించి భారత్‌ను విజయపథంలో నడిపించాడు. 2025 యుటిటి ఫైనల్‌లో కూడా యు ముంబాను టైటిల్‌కు నడిపించాడు. మరోవైపు, అండర్ 19 ర్యాంకింగ్స్‌లో ప్రపంచ నంబర్ 5 స్థానంలో ఉన్న అంకుర్ సీనియర్ సర్క్యూట్‌లో కూడా అగ్రశ్రేణి ఆటగాళ్లపై విజయాలు సాధించాడు. ఇక తన సహచరులంత ఫలవంతమైన ఆటగాడిగా లేకపోయినా, దేశీయ సర్క్యూట్‌లో తన అద్భుతమైన ఫలితాలను సాధిస్తూగత రెండు సంవత్సరాలుగా భారతదేశంలోని ప్రకాశవంతమైన ప్రతిభావంతులలో ఒకరిగా ప్రియానుజ్ తనకంటూ ఒక పేరు తెచ్చుకున్నాడు.

## ముస్తాక్ అలీ ట్రోఫీలో గుజరాత్ శుభారంభం

**న్యూఢిల్లీ:** దేశవాళీ టీ20 సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ-2025లో గుజరాత్ శుభారంభం చేసింది. ఎలైట్ సి గ్రూపులో భాగంగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో సర్వీసెస్‌పై 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. ప్రస్తుతం ఆ జట్టు ఖాతాలో 36 పాయింట్లు ఉండగా విజయశాతం 75గా ఉంది. హైదరాబాద్‌లోని జింఖాన స్టేడియం వేదికగా టాస్ గెలిచిన గుజరాత్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన సర్వీసెస్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. ఓపెనర్ గౌరవ్ కొచ్చర్ (60) మెరుపు అర్ధ శతకం బాదగా, అరుణ్‌కుమార్ (29), జయంత్ గోయత్ (29) రాణించారు. గుజరాత్ బౌలర్లలో హేమాంగ్ పటేల్, అర్జాన్ నాగ్వాస్వల్లా చెరో రెండు వికెట్లు తీయగా హర్షల్ పటేల్, రవి బిష్ణోయి, విశాల్ జేస్వాల్ తలా ఒక వికెట్ దక్కించుకున్నారు. ఇక లక్ష్య ఛేదనలో గుజరాత్ తొలి నుండీ దూసుకుపోయింది. ఓపెనర్లలో అర్య దేశాయ్ ధనాధన్ ఇన్నింగ్స్‌తో ( 30 బంతుల్లో 60)తో హాఫ్ సెంచరీ చేయగా, కెప్టెన్ ఉర్విల్ పటేల్ అకాశమే హద్దుగా చెలరేగాడు. 31 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్న ఈ వికెట్ కీపర్ బ్యాటర్ మొత్తంగా 37 బంతుల్లో 119 పరుగులతో అజేయంగా నిలిచాడు. మిగిలిన వారిలో రిపాల్ పటేల్ డకౌట్ అయినా పెద్దగా ప్రభావం పడలేదు. 12.3 ఓవర్లలోనే కేవలం 2 వికెట్లు కోల్పోయి గుజరాత్ 183 పరుగులు చేసి జయభేరి మోగించింది.

**న్యూఢిల్లీ:** ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ 2025లో భరత్ అథ్లెట్లు చరిత్ర సృష్టించారు. శ్రీహరి నటరాజ్ ప్రారంభ రోజు ట్రిపుల్ స్వర్ణం గెలుచుకోగా, మీనాక్షి రోహిల్లా మొదటి బంగారు పతకాన్ని, పూజా బిష్ణోయ్ రజత పతకాన్ని సాధించారు. ఒలింపియన్ శ్రీహరి రెండు వ్యక్తిగత బంగారు పతకాలను గెలుచుకున్నాడు. అలాగూ పురుషుల 4+200 మీటర్ల ఫ్రీస్టైల్ రిలే స్వర్ణానికి కైవసం చేసుకున్నాడు. తొలుత పురుషుల 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో 58.25 సెకన్ల సమయంతో బంగారు పతకంతో తన ప్రచారాన్ని ప్రారంభించాడు. తదుపరి కొన్ని నిమిషాల్లోనే పూల్‌కు తిరిగి వచ్చి 50 మీటర్ల ఫ్రీస్టైల్ రేసులో ఆధిపత్యం చెలాయించాడు, 23.79 సెకన్లలో మొదట ప్యాడ్‌ను తాకాడు. ఇక సైక్లింగ్‌లో తొలిసారి పాల్గొన్న మీనాక్షి తొలి బంగారు పతకాన్ని సాధించింది. 2022 ఆసియా ఛాంపియన్‌షిప్‌లో టీమ్ పర్స్యూట్‌లో కాంస్య పతక విజేత అయిన మీనాక్షి రేసు వ్యూహంతో ఇక్కడ బంగారు పతకాన్ని సాధించడం ద్వారా రోడ్ రేసింగ్‌లో కూడా తన సత్తా నిరూపించుకుంది. 23 ఏళ్ల ఆమె పూజా బిష్ణోయ్ కంటే మొదటి ల్యాప్‌లో 10 కిలోమీటర్లు వెనుకబడి ఉంది, కానీ ఆ తర్వాత వేగం పుంజుకుని 30 కిలోమీటర్ల వ్యక్తిగత టైమ్ ట్రయల్‌ను గంటకు సగటున 39.5 కి.మీ వేగంతో 00:45:31.907 సమయంతో పూర్తి చేసింది. ఇక 22 ఏళ్ల పూజా బిష్ణోయ్ మహిళల ఎలైట్ 30 కి.మీ వ్యక్తిగత టైమ్ ట్రయల్‌లో విజయం సాధించింది రజతాన్ని దక్కించుకుంది. మొదటి ల్యాప్‌ను 10 కి.మీ. ఆధిక్యంలో 46:52.003 సమయంతో రజతంతో ముగించింది.



### ఖేలో ఇండియా గేమ్స్..
# శ్రీహరికి ట్రిపుల్ స్వర్ణం, మీనాక్షికి స్వర్ణం
### పూజకి రజతం



### వన్డే ర్యాంకింగ్స్‌లో..
# రోహిత్ నం.1
### ఆల్‌రౌండర్లలో సికిందర్ టాప్

**న్యూఢిల్లీ:** వన్డే బ్యాట్స్‌మెన్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో రోహిత్ తిరిగి నెంబర్ 1 స్థానాన్ని పొందాడు. 10వ స్థానంలో ఉన్న జింబాబ్వేకు చెందిన సికందర్ రజా తన కెరీర్‌లో తొలిసారిగా టీ20 ఆల్ రౌండర్ల ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని సాధించాడు. రోహిత్ శర్మ న్యూజిలాండ్‌కు చెందిన డారిల్ మిచెల్ నుండి తిరిగి అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో చివరి రెండు మ్యాచ్‌లకు మిచెల్ దూరంగా ఉండాల్సి వచ్చింది. ఫలితంగా ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్న రోహిత్ కంటే దిగువకు పడిపోయాడు. ఇక 39 ఏళ్ల సికిందర్ ఇటీవలి ప్రదర్శనలు స్థిరమైన ఫామ్‌ను హైలైట్ చేయడంతో తన 13 సంవత్సరాల అంతర్జాతీయ కెరీర్‌లో మొదటిసారిగా అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఆల్ రౌండర్లలో ఇప్పటి వరకూ నెంబర్ 1లో ఉన్న పాకిస్థాన్‌కు చెందిన సైమ్ అయూబ్ రజా దెబ్బకు రెండవ స్థానానికి పడిపోయాడు. కివీస్ జట్టు రచిన్ రవీంద్ర ఒక స్థానం ఎగబాకి 12వ స్థానానికి, డెవాన్ కాన్వే 11 స్థానాలు ఎగబాకి 31వ స్థానానికి చేరుకున్నారు. న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లోని రెండవ మ్యాచ్‌లో అజేయ సెంచరీ సాధించిన తర్వాత వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హోప్ రెండు స్థానాలు మెరుగుపరుచుకుని ఎనిమిదో స్థానానికి చేరుకున్నాడు. బౌలర్ల జాబితాలో బ్లాక్ క్యాప్స్ తమ ర్యాంకింగ్స్‌ను మెరుగుపరుచుకుంటోంది, మిచెల్ సాంట్నర్ 6 వ, మాట్ హెన్రీ 10వ స్థానానికి చేరారు.

# చేజారిన రెండో టెస్టు
### టీమిండియా దారుణ ఓటమి
### క్లీన్‌స్వీప్ 2-0తో దక్షిణాఫ్రికా సిరీస్ కైవసం



**న్యూఢిల్లీ:** భారత్, సౌతాఫ్రికా మధ్య జరిగిన టెస్ట్ సిరీస్‌లో ఆతిథ్య టీమిండియాకు ఘోర పరాభవం ఎదురైంది. గౌహతిలో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్ ఐదో రోజు బుధవారం భారత్‌పై సౌతాఫ్రికా 408 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. దీనితో రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను 2-0 తేడాతో గెలిచి సఫారీలు టీమిండియాను క్లీన్ స్వీప్ చేశారు. భారత టెస్టు క్రికెట్ చరిత్రలో ఇన్ని పరుగుల తేడాతో ఓడడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ప్రస్తుతం సౌతాఫ్రికా 36 పాయింట్లతో 2వ స్థానంలోకి వచ్చి విజయశాతం 75గా ఉంది. ఇక ఈ ఓటమితో భారత్ డబ్ల్యూటీసీలో ఐదో స్థానానికి పడిపోయింది. ఇక ఈ మ్యాచ్‌లో భారత బ్యాట్స్‌మెన్‌లకు సౌతాఫ్రికా స్పిన్నర్లు చుక్కలు చూపించారు. భారీ లక్ష్య ఛేదనలో టీమిండియా బ్యాటింగ్ లైనప్ దారుణంగా కుప్పకూలింది. సౌతాఫ్రికా మొదటి ఇన్నింగ్స్‌లో 489 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్లకు 260 రన్స్ చేసి డిక్లేర్ చేసింది. టీమిండియా మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం 201 పరుగులకే ఆలౌట్ అయింది. ఇక 550 రన్స్ భారీ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్, కేవలం 140 పరుగులకే ఆలౌట్ అయ్యి చిత్తు చిత్తు అయింది. మొదటి ఇన్నింగ్స్‌లో మార్కో జాన్సెన్ 6 వికెట్లు, రెండో ఇన్నింగ్స్‌లో స్పిన్నర్ సైమన్ హార్మర్ 6 వికెట్లు తీసి భారత ఓటమికి ప్రధాన కారణమయ్యారు. కెప్టెన్ రిషబ్ పంత్ రెండు ఇన్నింగ్స్‌లలోనూ విఫలమయ్యాడు. ఐదో రోజు తొలుతే టీమిండియా ధ్రువ్ జురెల్, పంత్ వికెట్లు కోల్పోయింది. సాయి సుదర్శన్ (14)కే అవుటయ్యాడు. ఓటమి ఖాయమైన సమయంలో ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా 54 రన్స్‌తో హాఫ్ సెంచరీ చేసి ఒంటరి పోరాటం చేశాడు. అయినప్పటికీ రెండో ఇన్నింగ్స్ 140 రన్స్‌తో ముగియడంతో 408 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. సౌతాఫ్రికా బౌలర్ల నిలకడైన ప్రదర్శన, ముఖ్యంగా స్పిన్ బౌలింగ్‌లో వాళ్ళు చూపిన పట్టుదల, భారత్‌ను సిరీస్‌లో దారుణంగా దెబ్బతీసింది. ఈ మ్యాచ్‌లో భారత్ డ్రా చేసుకునే అవకాశం ఉన్నా, క్రీజులో నిలబడాల్సిన బ్యాట్స్‌మెన్స్ త్వరగా అవుట్ కావడంతో ఆ అవకాశం కూడా దక్కలేదు.


# భారీ లాభాల్లో ర్యాలీతీసిన సెన్సెక్స్, నిఫ్టీ




### ఫెడ్‌రిజర్వు సంకేతాలు, గ్లోబల్ సెంటిమెంట్‌ల బలం
### రూ.6 లక్షలకోట్ల టర్నోవర్ పెరిగిన బిఎస్‌ఇ

**ముంబయి, నవంబరు 26:** అంతర్జాతీయ సెంటిమెంట్ బలపడటం, ఫెడ్ రిజర్వు వడ్డీరేట్లుతగ్గిస్తుం దన్న సంకేతాలు రావడంతో రెండు రోజులపాటు నష్టాల్లో ఊగిసలాడిన స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ లాభాలతో ముగిసాయి. గతవారంలోనే ఫెడ్‌రిజర్వుఛైర్మన్‌జెరోమ్‌పావెల్ ఫండ్‌రేట్లు తగ్గించేందుకు అనుకూల మైన పరిస్థితులు అలుముకుంటున్నా యని సంకేతాలిచ్చారు. అదే అంతర్జా తీయంగా మార్కెట్లకు బలంగా సంకేతాలు పంపించింది. ద్రవ్యోల్బణం అదుపు లోకి రావడం, ఆర్బీఐ విధాననిర్ణయాలు కూడా మార్కెట్లకు దోహదం చేయడంతో ఒక్కసారిగా సెన్సెక్స్ 1000 పాయింట్లు దాటేసింది. సెన్సెక్స్ నమోదిత కంపెనీల విలువలు ఒక్కరోజే ఆరులక్షలకోట్లు పెరిగి 475 లక్షలకోట్ల రూపాయలకు చేరాయి. ముడిచమురుధరలు తగ్గడం, విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు పెరగడంతో నిఫ్టీకూడా 26,200 ఎగువన స్థిరపడింది. బిఎస్‌ఇ సెన్సెక్స్ 1022.50 పాయింట్లు క్షీణించి 85,609.51 పాయింట్లకు ట్రేడింగ్ నిలిపి వేసింది. నిఫ్టీ కూడా 20,205.30 పాయింట్లవద్దస్థిరపడి 320.50 పాయింట్లు లాభపడింది. మూడు ట్రేడింగ్ సెషన్‌లలో సెన్సెక్స్ 1.22శాతం, నిఫ్టీ 1.17 శాతం క్షీణించాయి.మిడ్‌క్యాప్‌సూచీ 1.32శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 1.23శాతం ర్యాలీతీసాయి. విభాగసూచీల్లో నిఫ్టీ మెటల్ 2.06శాతం, నిఫ్టీ వినియోగరంగ ఉత్పత్తులసూచీ 1.75శాతం, నిఫ్టీ ఆయిల్ అండ్ గ్యాస్ సూచీ 1.72శాతం ర్యాలీతీసాయి. నిఫ్టీ ఎంఫ్‌ఎంసిజి సూచీ 0.71శాతం, పిఎస్‌యుబ్యాంకు సూచీ 0.77శాతం, నిఫ్టీ రియాల్టీసూచీ 1.12శాతం చొప్పున పెరిగాయి.

పదేళ్ల బెంచ్‌మార్క్ అమెరికా బాండ్లు 0.02శాతంపెరిగి 6.49శాంగా ఉన్నాయి. విదేశీ కరెన్సీ మార్కెట్‌లో డాలరుతో రూపాయి మారకం విలువలు కూడా 89.23వద్ద స్థిరపడ్డాయి. గతముగింపు 89.22కాగా బుధవారం 89.23వద్ద ముగిసింది. ఎంసిఎక్స్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ డిసెంబరుఐదునాటి ట్రేడింగ్ 0.59 శాతం పెరిగి రూ.1,25,960వద్ద ముగిసింది. ఇక కమోడిటీ మార్కెట్‌లోబ్రెంట్ ముడిచమురు 23సెంట్లుక్షీణించి బ్యారెల్‌కు 61.57డాలర్లుగా ఉంది. యూరోపియన్‌షేర్లు బుధవారం ఫెడ్‌రేట్‌కట్ అంచనాలతో పటిష్టపడ్డాయి. ఆసియా మార్కెట్లుకూడా ఎగువన ముగిసాయి. ఆస్ట్రేలియాలో వినియోగదారుని ధరల సూచీ 3.8శాతం పెరిగింది. హౌసింగ్ రంగంలోనే ధరలు 5.9శాతానికిపైగా పెరిగినట్లు తేలింది. దీనితో స్టాక్‌మార్కెట్లుప్రభావితం అయ్యాయి. రాత్రికిరాత్రే అమెరికా డౌజోన్స్ పారిశ్రామిక సగటుసూచీ 664.18 పాయింట్లు పెరిగింది. ఎస్‌అండ్‌పి 500 సూచీ 0.91శాతం పెరిగితే నాస్‌డాక్ కాంపోజిట్ 0.67శాతం పెరిగి 23,025.59వద్ద స్థిరపడింది. ఇదిలాఉంటే విదేశీ ఇన్వెస్టర్లు ముందురోజు 785 కోట్ల విలువైన షేర్లు కొనుగోళ్లుచేయడం కూడా సూచీలకు కలిసొచ్చింది.




# రూ.25వేల కోట్లకు అదానీ ఎంటర్‌ప్రైజెస్ రైట్స్ ఇష్యూ

**న్యూఢిల్లీ, నవంబరు 26:** ఆదాని గ్రూప్‌లోని ఆదాని ఎంటర్‌ప్రైజెస్ రూ.1800 చొప్పున మొత్తం 24,930.30కోట్లకు రైట్స్ ఇష్యూజారీచేసింది. భారత్‌లోనే అతిపెద్ద రైట్స్ ఇష్యూగా పేర్కొంటున్న ఈ ఇష్యూ ఆమోదించే తేదీనాటికి 24శాతం డిస్కౌంట్ ఆఫర్ కూడా ఉంటుందని తెలుస్తోంది. 13.85 కోట్ల కొత్తషేర్లుజారీచేయడంద్వారా కూడా ఈ ఇష్యూ భారీ సైజుకు చేరింది. వచ్చేనెల 10వ తేదీ ఇష్యూ ముగుస్తుంది. ప్రస్తుతం ఉన్న 25 పూర్తి అధీకృత ఈక్విటీ షేర్లకు మూడు రిఐట్స్ ఈక్విటీ షేర్లు వర్తింపచేస్తారు. అర్హతపొందిన వాటాదారులకు ఈ ఆఫర్ ప్రారంభించారు. ప్రమోటర్లు కంపెనీలో సుమారు 74శాతం వాటాతోఉన్నారు. వారిఅర్హతకు అనుగుణంగా వారుసైతం కొనుగోళ్లు చేస్తారు. సంస్థ మార్కెట్‌విలువలు రూ.2 లక్షలకోట్లుగా ఉన్నట్లు ప్రకటిం చింది. ఆదాని ఎంటర్‌ప్రైజెస్ ఎయిర్‌పోర్టు బిజినెస్ భారత్‌లోనే అతిపెద్ద ఎయిర్‌పోర్టు నెట్‌వర్క్‌తో నడుస్తోంది. సుమారు 2.5 లక్షలకోట్లు టర్నోవర్‌తోఉంది. రానురాను మూడులక్షల కోట్లకు పెరుగుతుందన్న అంచనాలున్నాయి. భావితరం ఇన్‌ఫ్రా ప్రాజెక్టులపైనా ఎయిర్ పోర్టులు, డేటాసెంటర్లు, గ్రీన్‌హైడ్రోజెన్,రోడ్లు, పివిసి,రాగిశుద్ధి ఇతర మెటల్స్ మైనింగ్, డిజిటల్‌మీడియా వెంచర్స్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఈనిధులు వినియో గిస్తామని ప్రకటించింది. ఇన్వెస్టర్లు ఒక్కోఇష్యూకు 900 అంటే 50శాంముందు చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన మొత్తం రెండు వాయిదాల్లో చెల్లించుకునే సౌలభ్యంకూడా ఇచ్చింది.

# ఐదువేలమందికిపైగా ఎబిఎన్ ఆమ్రో ఉద్వాసన

**ఆమ్‌స్టర్‌డామ్,నవంబరు 26:** లేఆఫ్‌ల జాబితాలో మరో డచ్‌బ్యాంకు చేరింది. 2028 నాటికి డచ్‌బ్యాంక్‌ల్లో ప్రముఖ దిగ్గజంగా కొనసాగుతున్న ఎబిఎన్ ఆమ్రో 5200 మందిపూర్తికాలపు ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధం అయింది. కొత్తగా సిఇఒగా వచ్చిన మార్గరెట్టీ బెరార్డ్ వచ్చీరావడంతోనే బ్యాంకులో వ్యయప్రణాళికను కుదించాలని, వృధా స్థానాలను భర్తీచేసి ఉద్యోగులను కుదించడమే శ్రేయస్కరమని చెపుతున్నారు. బ్యాంకు పునర్వ్యవస్థీకరణ వ్యూహంలోభాగంగానే ఒకేసారి ఐదు వేలమందికిపైగా ఉద్వాసన తప్పదని ఆయనచెపుతున్నారు. గత యేడాది చివరినాటికి ఎబిఎన్ ఆమ్రో సుమారు 22వేలమంది పూర్తికాలం పనిచేసే సిబ్బంది, 3670మంది ఎక్స్‌టర్నల్ కాంట్రాక్టర్లతో కొనసాగింది. సిఇఒగా బెరార్డ్ వచ్చీరావడంతోనే వెయ్యిమందికిపైగా ఉద్వాసన చెప్పారు. ఇపుడు మూలధనవ్యయం మరింతగా ఆదాచేయాలంటే ఆమెముందుగా ఉద్యోగులను కుదించుకోవాలన్న అభిప్రాయంతో ఉన్నారు. అందువల్లనే 5200 మందికిపైగా ఉద్వాసన చెపుతున్నట్లు అంచనా. ఈక్విటీ రిటర్నులను వచ్చే మూడేళ్లలో 12శాతంపెంచుకోవాలని, ఆదాయ వ్యయాల నిష్పత్తి 55శాతానికి దిగువనఉండే లక్ష్యంతోఉంది. ఎన్‌ఐబిసిబ్యాంకును బ్లాక్ స్టోన్ ఇంక్‌నుంచి 1.1 బిలియన్ డాలర్లకు కొనుగోలుచేసింది. దీనితో ఈ బ్యాంకు రిటర్నులు 2029 నాటికి 18శాతం సాధించగలదన్న ధీమాతో ఉంది. డిజిటైజేషన్, సరళీకరణ, నిర్మాణక్రమాన్ని మరింత కుదించుకుని ఆధునిక టెక్ వ్యూహాలతోముందుకు పోగలమని సిఇఒ చెపుతోంది. బిఎన్‌పి పరిభాస్‌కు హెడ్‌గా పనిచేసిన బెరార్డ్ బ్యాంకింగ్ వ్యవస్థలపై మంచి పట్టుతోఉన్నారు. డచ్ బ్యాంకులో ప్రభుత్వ వాటా కూడా కుదించుకుంటున్నది. 30.5శాతంనుంచి 20శాతానికి కుదించుకుంటున్నది.

### రూ.15 లక్షలకోట్లకు పెరగనున్న
# పసిడి తాకట్టురుణ రంగం!




**న్యూఢిల్లీ, నవంబరు 26:** భారత్‌లో బంగారు రుణాల రంగం రానురాను భారీ విస్తరణదశలోకి పోతోంది. నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు కూడా బంగారంపై రుణాలు విరివిగా ఇస్తున్నాయి. వచ్చే 12నెలల్లోనే మూడువేలకు పైగా కొత్తశాఖలు ప్రారంభిం చేందుకు సిద్ధం అవుతున్నాయి. రుణాలు తీసుకునేందుకు ఇదే సులువైన మార్గం కావడంతో కస్టమర్లు కూడా బంగారు తనఖా రుణాలపై ఎక్కువ ఆసక్తిచూపిస్తున్నారు. గోల్డ్‌లోన్ మార్కెట్ వార్షిక పద్ధతిలో 36శాతం పెరిగి రూ.14.5 లక్షల కోట్లకు ప్రస్తుతం ఉంది. 2026లో మరింత విస్తరించి మరింత వృద్ధిలోకి వస్తుందని భావిస్తున్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు అత్యధికంగా బంగారం రుణాలిస్తున్నాయి.

ప్రభుత్వరంగ బ్యాంకుల్లో 27శాతం రుణాలిస్తు న్నాయి. ప్రైవేటుబ్యాంకులు కేవలం22శాతం వాటాతోనే ఉన్నాయి. ఎన్‌బిఎఫ్‌సిలు కూడా ఇపుడు ప్రత్యేక గోల్డ్‌లోన్‌శాఖలను ప్రారంభిస్తున్నాయి. రైతులు, ట్రేడర్లు,వ్యక్తిగత అవసరాల కోసం కూడా తక్షణ లిక్విడిటీకోసం బంగారంరుణాలనే ఆశ్రయిస్తు న్నారు. మత్తూట్‌ఫైనాన్స్ ఎండి జార్జి అలెగ్జాండర్ మూత్తూట్ మాట్లాడుతూ గోల్డ్‌లోన్ల డిమాండ్ రానురానున పెరుగుతోందని, గతంలో ఎన్నడూ లేని విధంగా వృద్ధిలోకి వచ్చిందని అన్నారు. సూక్ష్మరుణాలను పొందలేని వారు ఇపుడు బంగారం తనఖారుణాల వైపు మళ్లుతున్నట్లు తేలింది. బంగారం రేట్లు పెరగడంతో గ్రాము బంగారం విలువలు కూడా భారీగా పెరిగాయి. దీనితో రుణం ఇచ్చే విలువలు కూడాపెరిగాయి. రేటింగ్ ఏజెన్సీ ఇక్రా బంగారం మార్కెట్ రూ.15 లక్షలకోట్లకు చేరుతుందని అంచనా వేసారు. ముత్తూట్‌ఫైనాన్స్, ఐఐఎఫ్‌ఎల్, బజాజ్‌ఫైనాన్స్ 1800 శాఖలు ప్రారంభించాయి. బజాజ్ ఫైనాన్స్ ఒక్కటే 900 గోల్డ్‌లోన్ శాఖలు తెరిచింది. ఐఐఎఫ్‌ఎల్ వచ్చే ఏడాది 500శాతఖలు, ఎల్‌అండ్‌టి ఫైనాన్స్ 200 శాఖలు తెరుస్తున్నాయి. పూనావాల్లా ఫిన్‌కార్ప్ 2026 మార్చినాటికి 400శాఖలు ప్రారంభించేందుకు సన్నాహాలుచేస్తోంది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14